ప్రజాపక్షం 8th ANNIVERSARY 22nd October, 2026

ప్రతి అక్షరం ప్రజల కోసం

www.prajapaksham.in

# ప్రజాపక్షం

★★★

ప్రజాపక్షం 8th ANNIVERSARY 22nd October, 2026

సంపుటి 09, సంచిక: 318 | ఆదివారం | 18-10-2026 | ఖమ్మం    Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**    పేజీలు: 16+8 | వెల రూ. 5.00













## ఇంద్రుడిపైనే ఫిర్యాదు!



వారూ.. వీరూ కాదు.. ఏకంగా ఇంద్రుడిపైనే అధికారులకు ఫిర్యాదు చేశాడు ఓ వ్యక్తి. సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్న ఈ ఘటన వివరాల్లోకి వెళితే, ఇటీవల కాలంలో, ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. దీనితో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా, ఈ పరిస్థితికి కారణమయ్యాడంటూ, మల్లావాన్ బ్లాక్‌లోని నెవడ్డా పరాస్ గ్రామానికి చెందిన సూరజ్ తివారీ ఏకంగా, 'వర్ష దేవుడు'గా భవించే ఇంద్రదేవుడిపై అధికారికంగా ఫిర్యాదు చేశాడు. వర్షాలు ఆపించాలంటూ రాష్ట్ర ప్రజా ఫిర్యాదుల పోర్టల్ ద్వారా జిల్లా అధికారులకు ఈ ఫిర్యాదు పంపించారు. వర్షం కొన్నిసార్లు భారీగానూ, మరికొన్నిసార్లు మోస్తరుగానూ కురుస్తున్నదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంద్రదేవుడు నిరంతరం వర్షం కురిపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని తివారీ చెప్పుకొచ్చాడు. రోడ్లు, వీధులు, లోతట్టు ప్రాంతాలు నీటమునగడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని, రోజువారీ పనులు స్తంభించిపోయాయని అందులో రావాడు. పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతుల్లోనూ ఆందోళన నెలకొందని వాపోయాడు. 'ఇంద్రదేవుడి మొబైల్ నంబర్ నాకు తెలియదు. కాబట్టి జిల్లా కలెక్టర్ తన 'దైవిక సంబంధాల' ద్వారా ఇంద్రుడికి ఆదేశాలు జారీ చేసి వర్షాన్ని వెంటనే నియంత్రించాలని కోరుతున్నాను' అంటూ ఆయన చేసిన విజ్ఞప్తి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చూడడానికి ఇది సరదానే కనిపించినప్పటికీ, సెప్టెంబర్ 25–27 తేదీల మధ్య హర్దోయ్‌లో వర్షాలు, పాముకాట్లు తదితర ఘటనల్లో ఏడుగురు మరణించగా, మరో ఏడుగురు గాయపడ్డారు. 330 ఇళ్లు దెబ్బతిన్నాయి, 30 పశువులు మృతి చెందాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల వర్షాలకు కనీసం 56 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.

## తెలంగాణలో రెండు కొత్త బల్లి జాతులు



ఇటీవల తెలంగాణలో శాస్త్రవేత్తలు రెండు కొత్త 'గెక్కో' (బల్లి) జాతులను గుర్తించారు. వాటికి 'హెమిడాక్టిలస్ కైర్నికోలా', 'హెమిడాక్టిలస్ కొయోరుమ్' అని పేర్లు పెట్టారు. ఇవి తెలంగాణలోని రాతి ప్రాంతాలు, అడవుల జీవవైవిధ్యానికి ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. 'హెమిడాక్టిలస్ కైర్నికోలా' జాతి సంప్రదాయంగా పేర్చిన రాతి కుప్పలను ఆశ్రయిస్తూ జీవిస్తుంది. అందుకే దాని పేరులో 'కేర్నికోలా' అనే పదాన్ని ఉపయోగించారు. ఇది గరిష్ఠంగా సుమారు 49 మి.మీ. పొడవు పెరుగుతుంది. శరీరంపై వివిధ రకాల ధాన్యాకార పొలుసులు, కొన్ని పెద్ద కీల్ (రేఖలతో ఉన్న) పొలుసులు ఉంటాయి. ముదురు రాళ్లతో కలిసిపోయే రంగు ఉండటం వల్ల శత్రువుల నుంచి రక్షణ పొందుతుంది. ఇది ప్రధానంగా రాత్రివేళ చురుకుగా ఉండి, రాతి పగుళ్లలో దాక్కొని, రాత్రి కీటకాలను వేటాడుతుంది. కాగా, 'హెమిడాక్టిలస్ కొయోరుమ్' జాతికి తెలంగాణ ప్రాంతంలోని అడవులు, కొండలతో సాంస్కృతిక అనుబంధం ఉన్న కోయ గిరిజన సమాజం గౌరవార్థం పేరు పెట్టారు. ఇది సుమారు 55.6 మి.మీ. వరకు పెరుగుతుంది. శరీరం బూడిద రంగులో ఉండి, నాలుగు స్పష్టమైన తెల్లని పుష్పాకార నమూనాలు కనిపిస్తాయి. దట్టమైన నేలమట్ట వృక్షసంపదలో సులభంగా కదలడానికి ప్రత్యేక అనుకూలతలు కలిగి ఉంది. ఈ ఆవిష్కరణలు తెలంగాణలోని జీవవైవిధ్యం, స్థానిక జాతుల పరిరక్షణ, గిరిజన సమాజాల సాంస్కృతిక సంబంధం వంటి అంశాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

## ప్రాణం తీసిన దొంగతనం!



ముంబయి తీరంలో దొంగతనం చేయాలన్న ప్రయత్నం విషాదాంతమైంది. మానోరి బీచ్ సమీపంలోని గోర్రై తీరంలో ఒడ్డుకు చేరిన ఓ విదేశీ నౌకలో విషవాయువు పీల్చి నలుగురు యువకులు మృతి చెందారు. వీరంతా 30 ఏళ్లలోపు వారే. బలమైన గాలులు, భారీ వర్షాల కారణంగా సుమారు నాలుగు నెలల క్రితం ఆ నౌక సముద్రంలోనే నిలిచిపోయింది. గత నెల రోజులుగా ఓ ముఠా ఆ నౌకను లక్ష్యంగా చేసుకుని పలుమార్లు దొంగతనాలకు ప్రయత్నించినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటీవల ఎనిమిది మంది స్పీడ్‌బోట్‌లో నౌక వద్దకు చేరుకున్నారు. ఒకరు బోటులో ఉండగా, ఏడుగురు నౌకపైకి ఎక్కారు. వారిలో నలుగురు నౌకలోని మూసివున్న భాగంలోకి వెళ్లి గ్యాస్ కట్టర్‌తో పైప్‌లైన్‌ను కోసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో అకస్మాత్తుగా విషవాయువు లీక్ కావడంతో ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు సహచరులు కనిపించకపోవడంతో ముఠాలోని ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. నౌక యజమాని విదేశాల్లో ఉన్నాడని, నౌకకు గతంలో అక్రమ చమురు కార్యకలాపాలతో సంబంధం ఉందన్న ఆరోపణలపై కూడా దర్యాప్తు ప్రారంభం కావడం కొసమెరుపు.

## బెడిసికొట్టిన వ్యూహం..




ఒక్కోసారి ఎంతో ఆలోచించి, సిద్ధం చేసుకున్న వ్యూహం ఎందుకూ పనికి రాకుండా పోతుంది. 70 ఏళ్ల లారెన్స్ జాన్ రిపిల్ విషయంలోనూ అదే జరిగింది. చిన్నాచితకా విషయాలకు కూడా భార్య సూటిపోటి మాటలు అనడంతో విసిగిపోయాడు. పాడైన హెయిర్ డ్రయర్‌ను బాగు చేయించడం కూడా రాదా? అంటూ భార్య విసుక్కోవడంతో విరక్తి చెందిన రిపిల్, ఆ యాతన నుంచి బయటపడడానికి గొప్ప ప్లాన్ వేశాడు. ఇంట్లో ఉండడం కంటే జైలే నయమనుకున్నాడు. తన ఇంటి పక్కనే ఉన్న బ్యాంకు కి వెళ్లి అక్కడ తుపాకీ చూపించి క్యాషియర్ కు ఒక స్లిప్ ఇచ్చాడు . అందులో తనకు 3వేల డాలర్లు ఇవ్వమని రాశాడు. భయపడి రిపిల్ మూడు వేల డాలర్ లు ఇచ్చాడు.అయితే ఈ డబ్బు తీసుకున్న రిపిల్ అక్కడే బెంచ్ మీద కూర్చుని 'ధైర్యం ఉంటే పోలీసులను పిలువు' అంటూ రెచ్చగొట్టాడు. బ్యాంకు సిబ్బంది పోలీసులు ఫోన్ చేశారు. పోలీసులు వచ్చి రావడంతోనే వారిని దగ్గరికి పిలిచి 'మీరు వెతుకుతున్న వ్యక్తినేనే' అంటూ తనను తాను పరిచయం చేసుకొని తన మీద కేసు పెట్టి జైల్లో వేయమని కోరాడు. రిపిల్ కోరినట్టే కేసు పెట్టిన పోలీసులు కేసు పెట్టిన పోలీసులు అతనిని కోర్టు ముందు హాజరు పరిచారు. కేసు మొత్తం విన్న న్యాయమూర్తి రిపిల్ కు వేసిన శిక్ష ఏమిటో తెలుసా? ఆరు నెలల పాటు ఇంట్లోనే ఉండాలని బయటికి రాకూడదని ఆంక్షలు విధించడం. అంతేకాదు, బయటకు రానీయకుండా ఒక సెక్యూరిటీ గార్డును కాపలాగా పెట్టాలని ఆదేశించాడు. పాపం రిపిల్ కోర్టులోనే బావురుమన్నాడు. తన వ్యూహం తిరిగి తనకే శిక్షగా మారుతుందని ఊహించలేకపోయాడు.

– బిఎస్ఎస్ మైత్రేయి

# బిడిఎల్ టెండర్‌లో ఆశ్రిత పక్షపాతం?

భారతదేశం గర్వించే క్షిపణి తయారీ సంస్థల్లో రక్షణ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బిడిఎల్) ఒకటి. హైదరాబాద్ నగరంలోని కాంచన్‌బాగ్‌లో దీనిని 1970వ దశకంలో స్థాపించారు. ఈ ప్రభుత్వరంగ సంస్థ దేశానికి యుద్ధరంగంలో అవసరమయ్యే ఎన్నో అత్యాధునిక మిస్సైల్స్‌ను, అలాగే బ్రహ్మోస్‌ను తయారు చేయడంలో అగ్రగామిగా నిలిచింది. బిడిఎల్‌ను 'మినీ రత్న'గా పిలుస్తారు. అలాంటి సంస్థ అవసరమైన పరికరాల సేకరణకు సం బంధించిన టెండర్ల వ్యవహారంపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. బిడిఎల్ సంస్థ తయారు చేసే క్షిపణులకు అవసరమైన ఆప్టికల్ సైట్స్ సరఫరా కోసం టెండర్‌ను అయింద్రీ డిఫెన్స్ అడ్వయిజరీ ప్రైవేటు లిమిటెడ్ అనే ఒక ప్రైవేటు కంపెనీకి కేటాయించటంపై ఈ కథనం కేంద్రీకృతమైంది. యుద్ధ ట్యాంకుల నుంచి వచ్చే క్షిపణులను కనిపెట్టి, గుర్తించి, లక్ష్యం చేసుకునేందుకు వీలుగా యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ వ్యవస్థలో ఆప్టికల్ సైట్ కీలక భాగం.

అవసరమైన విడిభాగాలను ఇతర కంపెనీల నుంచి సేకరించటం మామూలే. అయితే, మూడేళ్ళుగా ప్రభుత్వ రంగం సంస్థల నుంచి వీటిని పోటీ విధానంలో టెండర్‌ల ద్వారా బిడిఎల్ తీసుకుంటున్నది. తొలిసారిగా ఒక ప్రైవేటు కంపెనీ నుంచి, అదీ 'సింగిల్ టెండర్' (ఇతరులెవ్వరూ పాల్గొనకుండా ఒకే కంపెనీకి కట్టబెట్టే) విధానంలో సేకరించాలని నిబంధనలు మార్చడం చర్చనీయాంశమైంది. పైగా ఆప్టికల్ సైట్స్ సరఫరా చేసేందుకు టెండర్ ఇవ్వాలని భావించిన అయింద్రా కంపెనీ బిడిఎల్ సంస్థ మాజీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) సిద్ధార్థ మిశ్రా సతీమణి శాంభవి మిశ్రాకు 95 శాతం వాటా ఉన్నట్లు పత్రికా కథనం వెలుగులోకి తీసుకువచ్చింది. ఆ కంపెనీ నుంచి మాత్రమే వచ్చిన ఏకైక టెండర్ ఆర్థిక పరిశీలన (ఫైనాన్షియల్ ఎవాల్యుయేషన్) దశలో ఉంది. కేవలం ఒకే సరఫరాదారు ఉన్న సందర్భాలలో లేదా అత్యవసరమైతేనే సింగిల్ టెండర్ విధానాన్ని ఆశ్రయిస్తారు. పోటీ లేని ఈ విధానంలో తాజాగా 300 ఆప్టిక్ సైట్ పరికరాల సరఫరా, కనీసం 15 ఏళ్ళు నిర్వహణ, మరమ్మతు షరతులతో అయింద్రీ కంపెనీకి మాత్రమే అనుకూలంగా టెండర్‌లను పిలిచారు. సుమారు రూ.56.8 కోట్ల విలువైన ఈ టెండర్‌ను 'సింగిల్ టెండర్' విధానంలో ఆ కంపెనీకి కేటాయించారు. 2023లో బిడిఎల్ సిఎండిగా పదవీ విరమణ పొందిన తరువాత సిద్ధార్థ మిశ్రా ఆయన సతీమణితో కలిసి చెరి 50 శాతం వాటాతో అయింద్రీ డిఫెన్స్ అడ్వైయిజరీ కంపెనీని స్థాపించనట్లు రికార్డులు చెబుతున్నాయి. 2025లో ఆయన కోల్‌కత్తా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సాంకేతిక సభ్యుడిగా నియమితుడైన తరువాత కంపెనీలో వాటాలను వదులుకొన్నారు. డైరక్టర్‌గా ఉన్న ఆయన సతీమణీ వాటా 95 శాతానికి పెరిగింది. కంపెనీ ఆనుపానులు కూడా సందేహాస్పదంగానే ఉన్నాయి. కార్యాలయ అడ్రస్‌లో కూడా తాళాలు వేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశీలనలో తేలింది. ఇదంతా కూడా టెండర్‌ల విషయంలో అనేక అనుమానాలకు, ఆశ్రిత పక్షపాతానికి తావిస్తోంది. నిజానికి భారతదేశ రక్షణ రంగంలోని ప్రభుత్వ రంగ సంస్థలు తక్కువ ఖర్చుతో ప్రపంచంలోనే అద్భుత ఫలితాలను సాధించాయి. ఆది నుంచి బిజెపిది ప్రైవేటీకరణ మంత్రమే. నాటి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు ఏకంగా డిజిన్వెస్ట్‌మెంట్ పేరుతో ఒక శాఖనే ఏర్పాటు చేసింది. నేటి మోదీ ప్రభుత్వం తలుపులు బార్లా తెరిచింది. 'గవర్నమెంట్ హాజ్ నో బిజినెస్ టు బి ఇన్ బిజినెస్' (ప్రభుత్వానికి వ్యాపారం చేయడంలో ఎలాంటి పని లేదు) అని మోదీ పదే పదే పిఎస్‌యు ప్రైవేటీకరణ జపం చేస్తుంటారు ఇప్పుడు మానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ రంగం సంస్థలను అగ్గువకే ఆశ్రితులకు కట్టబెడుతున్నారు. లాభాల్లో ఉన్న పిఎస్‌యులను ప్రైవేటు రంగంతో అనుసంధిస్తున్నారు. చివరకు ఇది అంతరిక్ష పరిశోధనా రంగానికి కూడా చేరడంతో ఇస్రో నుంచి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు రాజీనామా చేస్తున్నారనే వార్తలు దిగ్భ్రాంతికి కలిగించాయి. నిజానికి ప్రభుత్వ రంగ సంస్థలంటే వ్యాపార సంస్థలు కావు. ప్రభుత్వ రంగంలో ప్రభుత్వానికి, దేశానికి, ప్రజలకు అవసరమయ్యే ఉత్పత్తులను అభివృద్ధి చేస్తుంటాయి. వీటిలో ప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది. వాటిని ప్రభుత్వం నియమించే డైరెక్టర్లు నిర్వహిస్తుంటారు. పిఎస్‌యుల ద్వారా లాభాలు ప్రభుత్వానికే రావడమే కాకుండా, వేలాది మందికి గౌరవప్రదమైన ఉపాధి కల్పిస్తుంది కూడా. పిఎస్‌యుల ద్వారానే రక్షణ రంగంలో, అంతరిక్షరంగంలో, పారిశ్రామిక రంగంలో భారతదేశం ఉన్నతి సాధించిన విషయాన్ని మరిచిపోలేము. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ఇసిఐఎల్, ఐడిపిఎల్, బిడిఎల్, ఐడిఎల్, హెచ్‌ఎఎల్ వంటి అనేక సంస్థల విజయగాథలను విన్నాం. కానీ, తమ వంధిమాగధులైన పారిశ్రామికవేత్తలు, గుప్పెడు కార్పొరేట్‌ల కోసం మోదీ ప్రభుత్వం బంగారుబాతులను కోసేస్తోంది. అందుకే, రక్షణ, అంతరిక్ష రంగాలలో కూడా ప్రైవేటీకరణను జొప్పిస్తోంది. లాభాలను వాళ్ళ జేబుల్లోకి నింపుతోంది. ఒకసారి ప్రైవేటు కంపెనీలు ప్రవేశించిన తరువాత, అవినీతి, ఆశ్రితపక్షపాతానికి అడ్డూ అదపూ ఉండదని అనేక ఉదంతాలు నిరూపిస్తున్నాయి. తాజాగా ఆంగ్ల దినపత్రిలో ప్రచురితమైన బిడిఎల్‌కు సంబంధించిన సింగల్ టెండర్ ఉదంతం అదే విషయాన్ని రూఢీ చేస్తోంది. ●

# నరేంద్రమోదీకి జ్ఞానేశ్ కుమార్ అవసరమేమిటి?



నిత్యా చక్రవర్తి

ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం యావత్ ప్రతిపక్షం చేస్తున్న డిమాండ్‌తో వ్యవహరించటం ఎలా? ప్రధాని నరేంద్రమోదీ పెద్ద సందిగ్ధంలో ఉన్నారు. ప్రస్తుత పరిస్థితి చాలా సున్నితంగా ఉంది. అది జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను మించి ముందుకు వెళ్లే సామర్థ్యం కలిగి ఉంది. ఢిల్లీలో లాక్‌డౌన్ విధింపు, జాతీయ రాజధాని జోన్‌లో శాంతియుత ప్రదర్శనలు అణచివేత నిర్ణయాల వెనుకనున్న అసలు వ్యక్తి హోం మంత్రి అమిత్‌షా అయినందున ఆయన రాజీనామానూ ఆందోళనకారులు డిమాండ్ చేయవచ్చు.

ముందుగా ఎన్నికల కమిషన్‌తో మొదలెడదాం. సిఇసి జ్ఞానేశ్‌కుమార్ 2029 ఏప్రిల్/మే నెలల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల నిర్వహణ క్రమం ప్రారంభం కావటానికి కేవలం రెండు నెలల ముందు 2029 జనవరి 26న రిటైర్ అవుతారు. మిగతా ఇద్దరు కమిషనర్‌లలో సీనియర్ అయిన డాక్టర్ సుఖ్‌వీర్ సింగ్ సాంధు 2028 జులై 5న రిటైర్ కానున్నారు. మిగిలిన కమిషనర్ డాక్టర్ వివేక్ జోషీ పదవీకాలం 2031 ఫిబ్రవరి 18 వరకు ఉంది. అంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల సమయానికి ప్రస్తుత కమిషనర్‌లు ముగ్గురిలో జోషీ ఒక్కరే పదవిలో ఉంటారు. ప్రభుత్వం 2028 జులై తర్వాత ఒక కొత్త కమిషనర్‌ను నియమించాల్సి ఉంటుంది.

ప్రస్తుత రూల్స్ ప్రకారం, ప్రస్తుత సిఇసికి తన పదవీకాలంలో తీసుకున్న చర్యలకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్‌కు అవకాశం లేకుండా చట్టం ద్వారా రక్షణ ఉంది. ప్రభుత్వం ఆయనను బర్తరఫ్ చేయలేదు. పార్లమెంట్ ద్వారా మాత్రమే ఆయన్ను అభిశంసించవచ్చు. అయితే బిజెపి, దాని పొత్తు పక్షాలకు పెద్ద మెజారిటీ ఉన్నందున అది ఇప్పుడు సాధ్యంకాదు. ప్రతిపక్షం రెండవసారి అభిశంసన ప్రయత్నం చేయకపోవచ్చు. పదవీకాలం ముగియక మునుపే ఆయన్ను వదిలించుకోదలిస్తే మోదీ ప్రభుత్వానికున్న ఏకైక మార్గం ఆయనచేత స్వచ్ఛందంగా రాజీనామా చేయించటం. జ్ఞానేశ్‌కుమార్ మోదీ భక్తుడిగా తెలిసిన వ్యక్తి. ఆయన కేరళ ప్రభుత్వంలో కార్యదర్శిగా పనిచేసినపుడు మోదీ కోసం, బిజెపి కోసం పనిచేసిన రికార్డు ఉంది. పరిస్థితులు తప్పనిసరిగావిస్తే, మోదీ కోరితే ఆయన ప్రధాని అభ్యర్థన అంగీకరించవచ్చు. ఆయన వెనకాముందుగా బిజెపిలో చేరి మంత్రి కూడా కావచ్చు,

అయితే ఆయన రాజీనామా రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఒకటి, ఎన్నికల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవమేనా? సమాధానం కోరుతూ సుప్రీంకోర్టు ఇసి సహా ముగ్గురు కమిషనర్‌లకు నోటీసులు పంపింది. నిర్ణయాలు ఏకగ్రీవం లేదా మెజారిటీతో తీసుకున్నవి కాకపోతే వాటిని రద్దు చేసే అధికారం అత్యున్నత న్యాయస్థానానికి ఉంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనంలోని సాధికారతను కనుగొనేందుకు ఇద్దరు ఎన్నికల కమిషన్‌లను ఒక్కొక్కరిగా ప్రశ్నించే విషయంలో సుప్రీంకోర్టు ఎంతదూరం వెళుతుందన్నది ప్రశ్న. సుప్రీంకోర్టు గనుక ఇసి ఇచ్చిన అధికారిక సమాచారాన్ని ఆమోదించినట్లయితే దానికి అర్థం ఉండదు. ఎందుకంటే, నిర్ణయాలన్నీ ఏకగ్రీవమని చెబుతూ సంయుక్త ప్రకటన జారీ చేయాలని సిఇసి మిగతా ఇద్దరు కమిషనర్‌లను వేధించవచ్చు.

రెండు, ఫారం 6. దీనిపై సుప్రీంకోర్టు కఠినంగా వ్యవహరించాలి. అందులో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు చెబుతుండగా, వాటికి కోర్టు ఆమోదం ఉందని సిఇసి వాదిస్తున్నారు. అబద్ధాలు చెబుతున్నందుకు, కోర్టు అభిప్రాయాలను తప్పుగా వక్రీకరించినందుకు సుప్రీంకోర్టు సిఇసిపై తప్పక కేసు దాఖ లు చేయవచ్చు. చట్టాలను శిరసావహించటంలో జ్ఞానేశ్‌కుమార్ నైతిక వైఫల్యంపై తన తీవ్రమైన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు ఎంతదూరం తీసుకెళుతుందన్నది ప్రశ్న. సిఇసి బర్తరఫ్ కోసం ఉత్తర్వు జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదు. అయితే తన రాజ్యాంగ విధులకు కట్టుబడి ఉండటంలో ఘోరంగా విఫలం చెందినట్లు కోర్టు సిఇసిని నిందించవచ్చు. దీని అర్థం సిఇసిగా కొనసాగే తన హక్కును జ్ఞానేశ్‌కుమార్ నైతికంగా కోల్పోతారు.



ప్రస్తుత సిఇసిపై మరో అంశం కూడా ఉంది. జ్ఞానేశ్ కుమార్‌ను సిఇసి పదవినుంచి తొలగించాలని కోరుతూ కేరళ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. దేశంలో ఒక శాసనసభ ఇటువంటి తీర్మానం ఆమోదించటం ఇదే ప్రథమం. జ్ఞానేశ్‌కుమార్ కేరళ ప్రభుత్వంలో కార్యదర్శిగా పనిచేసిన కాలంలో ప్రభుత్వాధికారి ఒకరి ఆత్మహత్యను ఆయన ప్రోత్సహించాడన్న ఒక పాత కేసును కూడా కేరళ ప్రభుత్వం తిరిగి తెరచింది. ఆకేసును ముందుకు తీసుకెళితే, కోర్టు జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా తీర్పుచెబితే, అది సిఇసికి ప్రస్తుత పదవీకాలంలో ఉన్న రక్షణకు వెలుపలి అంశం గనుక దాన్ని అమలు చేయవచ్చు.

ఇప్పుడు ప్రశ్న ఏమంటే, ఇంత జరుగుతున్నా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిఇసిని కాపాడే రిస్క్ ఎందుకు తీసుకుంటున్నారు? లీగల్ స్థాయిలో జరుగుతున్నది ఆయనకు తెలుసు. సిఇసిని తొలగించాలన్న డిమాండ్‌కు, జ్ఞానేశ్‌కుమార్ నేతృత్వం కింద ఎన్నికల కమిషన్ ఓటు చోరీకి పాల్పడుతోందన్న ఆరోపణలకు విద్యార్థులు, మేధావులు, పౌరసమాజం జనాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న తోడ్పాటు వల్ల ప్రతిపక్షం లబ్ధి పొందుతున్నదనీ ప్రధానికి తెలుసు.

కారణం బహు సరళం. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో ఎన్నికల కమిషన్‌లో తమ తరపున పనిచేసేందుకు, బిజెపి గెలుపునకు సహాయపడేందుకూ నరేంద్రమోదీ, అమిత్‌షాలకు జ్ఞానేశ్‌కుమార్ అవసరం. ఆ విజయాలు 2029లో ఎన్నికల విజయానికి దారి తీయాలి. జ్ఞానేశ్ కుమార్ 2029 జనవరి 26 న పదవీ విరమణ చేస్తున్నప్పటికీ, కొత్తగా వచ్చే సిఇసి మార్పులు– చేర్పులు చేయలేనంతగా ఎన్నికల కమిషన్ పని విధానాన్ని జ్ఞానేశ్ కుమార్ పకడ్బందీ చేయాలి. జికె రిటైర్‌మెంట్ తర్వాత డాక్టర్ వివేక్ జోషీని ప్రధాన మంత్రి సిఇసిగా ప్రమోట్ చేయవచ్చు లేదా నమ్మకస్తుడైన మరో బ్యూరోకాట్‌ను నియమించవచ్చు.

2027 మార్చిలో జరిగే ఉత్తరప్రదేశ్ అసెం బ్లీ ఎన్నికలు బిజెపి అగ్రనాయకత్వానికి అధిక ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో యుపి నుంచి ఇండియా కూటమి 43 సీట్లు బిజెపికి 33సీట్లు మాత్రమే దక్కిన దృష్ట్యా అసెంబ్లీ ఎన్నికలు కోల్పోవటాన్ని బిజెపి భరించలేదు. సిఇసి ఆదేశంపై ఎన్నికల కమిషన్ అధికారులు బిజెపి ఎంచుకున్న నియోజకవర్గాల్లో కొద్దిపాటి సహాయం చేసినా అది ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లో బిజెపికి ఎంతో అవసరమైన పెద్ద సహాయం కాగలదు.

అందువల్ల, ఇటీవలి కాలంలో ఇసి తీసుకున్న నిర్ణయాల వివరాల్లోకి సుప్రీంకోర్టు దర్యాప్తును జాప్యం చేయటం ప్రస్తుతం ప్రభుత్వం, బిజెపి అగ్రనాయకత్వ ప్రధాన దృష్టిగా ఉండవచ్చు. ఎన్నికల కమిషన్ సమాధానాలు పంపేందుకు కొత్త తేదీలతో సమయం కోరేందుకు సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సర్వ ప్రయత్నాలూ చేయవచ్చు. రాజ్యాంగం సారాన్ని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు సుప్రీంకోర్టు సింహంలా వ్యవహరిస్తుందా లేక అస్పష్ట వ్యాఖ్యానాలతో అభిశంసన నుంచి సిఇసి తప్పుకునేందుకు అనుమతిస్తుందా అనేది ఇప్పుడు ప్రశ్న. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాపై ప్రధానమంత్రి నిర్ణయం తీరు సుప్రీంకోర్టు తుది ఉత్తర్వు కూడా ఆధారపడి ఉంటుంది.

(ఐపిఎ సర్వీస్)

# ఆర్థిక స్థిరత్వానికి కొత్త పునాది

2026 సంవత్సరానికి ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి అమెరికాకు చెందిన ఆర్థికవేత్తలు రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ ఉడ్ఫోర్డ్‌లకు లభించింది. కుటుంబాలు, వ్యాపార సంస్థల వ్యక్తిగత ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతాయో, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం వంటి సమస్యలను ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు ఎలా ఎదుర్కోవచ్చో వివరించే పరిశోధనలకు ఈ పురస్కారం గుర్తింపు. వీరి కృషి ఆధునిక స్థూల ఆర్థిక స్థిరీకరణ విధానాలకు సైద్ధాంతిక పునాదిని అందించింది.



రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ ఉడ్ఫోర్డ్

ఆర్థిక శాస్త్రంలో స్థూల ఆర్థికశాస్త్రం అంటే ఒక వ్యక్తి ఆదాయం లేదా ఒక సంస్థ లాభం గురించి మాత్రమే కాదు. దేశ మొత్తం ఉత్పత్తి, ఉపాధి, వినియోగం, పెట్టుబడులు, ధరలు, వడ్డీ రేట్లు, ఆర్థిక వృద్ధి వంటి అంశాల పరస్పర సంబంధాలను అధ్యయనం చేయడం. ఒకప్పుడు వీటిని వివరించడానికి ద్రవ్యోల్బణం, ఉత్పత్తి, వినియోగం మధ్య కనిపించే గణాంక సంబంధాలపై ఎక్కువగా ఆధారపడేవారు. అయితే ఒకే విధమైన ప్రభుత్వ విధానం వేర్వేరు పరిస్థితుల్లో వేర్వేరు ఫలితాలను ఎందుకు ఇస్తుంది? వడ్డీ రేట్లు మార్చినప్పుడు ప్రజలు, సంస్థలు ఎలా స్పందిస్తాయి? ఆర్థిక సంక్షోభ సమయంలో వినియోగం, పెట్టుబడులను ఎలా నిలబెట్టాలి? వంటి ప్రశ్నలకు సమాధానాల కోసం వ్యక్తుల నిర్ణయాల వెనుక ఉన్న కారణాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించడంలో రాబర్ట్ హాల్ పరిశోధనలు కీలకపాత్ర పోషించాయి. ఒక కుటుంబం తన ప్రస్తుత ఆదాయాన్ని బట్టి మాత్రమే ఖర్చు చేయదు. భవిష్యత్తులో ఉద్యోగం ఉంటుందా, ఆదాయం పెరుగుతుందా, పన్నులు మారుతాయా, రుణాలు అందుబాటులో ఉంటాయా అనే అంచనాల ఆధారంగా కూడా వినియోగం, పొదుపు నిర్ణయాలు తీసుకుంటుంది. హాల్ వినియోగంపై చేసిన పరిశోధనలు ఈ భవిష్యత్ అంచనాల ప్రాధాన్యాన్ని స్పష్టం చేశాయి. ప్రజలు భవిష్యత్తు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటే, ప్రభుత్వ విధాన మార్పులు వినియోగంపై ఎలా ప్రభావం చూపుతాయో అర్థం చేసుకోవడానికి మెరుగైన నమూనాలు అవసరమవుతాయి. అదే సమయంలో ప్రతి కుటుంబం ఒకే విధంగా ఆలోచించదనే వాస్తవాన్ని కూడా ఆర్థిక నమూనాలు పరిగణనలోకి తీసుకోవాలి.

మైఖేల్ ఉడ్ఫోర్డ్ ఈ ఆలోచనలను మరింత విస్తరించి, ఆధునిక నూతన కీన్సియన్ స్థూల ఆర్థిక సిద్ధాంతానికి బలమైన పునాది వేశారు. ఆయన పరిశోధనల్లో వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణంపై ప్రజల అంచనాలు, కేంద్ర బ్యాంకుల విశ్వసనీయతకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. కేంద్ర బ్యాంకు ఈరోజు వడ్డీ రేటును ఎంతగా మార్చిందన్నదే ముఖ్యం కాదు; భవిష్యత్తులో ఏ విధానాన్ని అనుసరిస్తుందనే దానిపై ప్రజలకు ఉన్న నమ్మ కం కూడా వినియోగం, పెట్టుబడులు, ధరల నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. అందువల్ల స్పష్టమైన, విశ్వసనీయమైన సమాచారాన్ని ప్రజలకు అందించడం ద్రవ్య విధానంలో ఒక ముఖ్యమైన సాధనం. ఉడ్ఫోర్డ్ 2003లో ప్రచురించిన ఇంటరెస్ట్ అండ్ ప్రైసెస్ గ్రంథం ఈ సిద్ధాంతానికి ముఖ్యమైన రూపాన్ని ఇచ్చింది.

ఈ ఇద్దరి పరిశోధనల సమన్వయం వల్ల ఆర్థిక వ్యవస్థలోని ఒడిదుడుకులను అర్థం చేసుకోవడానికి మరింత సమగ్ర నమూనాలు అభివృద్ధి చెందాయి. ఆర్థిక వృద్ధి మందగించినప్పుడు వడ్డీ రేట్లను తగ్గించడం, డిమాండ్‌ను పెంచే చర్యలు తీసుకోవడం, ఉపాధిని ప్రోత్సహించడం వంటి విధానాలు ఎప్పుడు అవసరమో అంచనా వేయడానికి ఇవి ఉపయోగపడతాయి. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు దాన్ని నియంత్రించేందుకు వడ్డీ రేట్లను పెంచడం వల్ల వినియోగం, పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంటుం ది. కాబట్టి ధరల స్థిరత్వాన్ని కాపాడటం, ఉపాధికి మద్దతు ఇవ్వడం మధ్య సరైన సమతుల్యత సాధించడం విధాన నిర్ణేతలకు కీలకమైన సవాలు.

ఈ పరిశోధనల వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. మొదటిది, కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని అంచనా వేయడంలో, వడ్డీ రేట్లపై నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజల అంచనాలను పరిగణనలోకి తీసుకోవచ్చు. రెండవది, ప్రభుత్వాలు మాంద్యం సమయంలో ఉపాధి, వినియోగం, పెట్టుబడులను పెంచే విధానాలను మరింత సమర్థంగా రూపొందించవచ్చు. మూడవది, ఇంధన ధరల ఆకస్మిక పెరుగుదల, సరఫరా అంతరాయాలు, వినియోగంలో మార్పులు వంటి ఆర్థిక దెబ్బలకు ఎలా స్పందించాలో అంచనా వేయవచ్చు. నాలుగవది, ప్రభుత్వాలు తమ విధానాల ఉద్దేశాలను స్పష్టంగా వివరించడం ద్వారా ప్రజల్లో అనిశ్చితిని తగ్గించేందుకు ప్రయత్నించవచ్చు. అయితే ఈ నమూనాలు సంక్షోభాలను పూర్తిగా నివారిస్తాయని గానీ లేదా ప్రతి సందర్భంలోనూ ఒకే విధమైన ఫలితాలను ఇస్తాయని గానీ భావించకూడదు.

హాల్, ఉడ్ఫోర్డ్‌లకు లభించిన నోబెల్ బహుమతి ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడంలో వ్యక్తుల నిర్ణయాలు, భవిష్యత్ అంచనాలు, ప్రభుత్వ విధానాల పరస్పర సంబంధం ఎంత ముఖ్యమో గుర్తు చేస్తోంది. ఆర్థిక స్థిరత్వం అంటే కేవలం ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం కాదు; స్థిరమైన వృద్ధి, గౌరవప్రదమైన ఉపాధి, ప్రజల కొనుగోలు శక్తి, ఆర్థిక భద్రతను కాపాడటం కూడా. పరిశోధనల అసలు ప్రయోజనం ఆర్థిక నమూనాలకే పరిమితం కాకుండా, వాటి ఆధారంగా రూపొందించే విధానాలు సామాన్య ప్రజల జీవితాల్లో ఎంత మెరుగుదల తీసుకొస్తాయనే దానిలోనే ఉంటుంది.

– డాక్టర్.కోలాహలం రామ్‌కిశోర్
ramkishore.1504@gmail.Com




## శిశువుల ఆహార ఉత్పత్తుల్లో ఆ రెండు కలపొద్దు

### ఎఫ్ఎస్ఎస్ఎఐ

**న్యూఢిల్లీ:** ఆరు నెలల వయసు గల శిశువులకు సంబంధించిన ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్, సుక్రోజ్ కలపడాన్ని నిషేధించాలని 'భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ' (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్స్ ఫర్ ఇన్‌ఫాంట్ న్యూట్రిషన్) రెగ్యులేషన్స్, 2020'కు సవరణ ముసాయిదాను ప్రచురించింది. పసితనంలోనే అదనపు చక్కెరలు తీసుకోవడాన్ని తగ్గించడం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పోషకాహార భద్రతను బలోపేతం చేయడమే ఈ ప్రతిపాదనల లక్ష్యమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ తెలిపింది. 'బిడ్డ ఎదుగుదలకు మొదటి ఆరు నెలలు ఎంతో కీలకం. ఈ వయసు వారికి అవసరమైన పోషకాలు అందించేలా... సంబంధిత ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్, సుక్రోజ్‌ను కలపకుండా చూసేలా ఈ ప్రతిపాదనలు రూపొందించారు. మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే ప్రభుత్వ సిఫార్సులను ప్రోత్సహించేందుకూ ఈ చర్యలు తోడ్పడతాయి. బాల్యంలోనే ఊబకాయం, సంబంధిత ఆరోగ్య సవాళ్లను అరికట్టడం ఈ ప్రతిపాదనల ఉద్దేశం' అని సంబంధిత శాఖ తెలిపింది. ముసాయిదా ప్రతిపాదనలపై 60 రోజుల్లోపు అభ్యంతరాలను, సూచనలను సమర్పించవచ్చని పేర్కొంది.

22nd October, 2026
ప్రతి అక్షరం ప్రజల కోసం
www.prajapaksham.in
# ప్రజాపక్షం
22nd October, 2026
సంపుటి 09, సంచిక: 318 | ఆదివారం | 18-10-2026 | ఖమ్మం
Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**
పేజీలు: 16+8 | వెల రూ. 5.00


















ప్రతి అక్షరం ప్రజల కోసం

www.prajapaksham.in

# ప్రజాపక్షం

PRAJAPAKSHAM ★★★


**ఉద్యోగుల కేటాయింపుల పూర్తికి ఇంకెన్నేళ్లు?**

ఎపికి రిలీవ్ ఉత్తర్వులపై ఇద్దరు ప్రొఫెసర్ల పిటిషన్లు

మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపునకు హైకోర్టు నిరాకరణ

విచారణ 29కి వాయిదా

05

సంపుటి 09, సంచిక: 318 | ఆదివారం | 18-10-2026 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 16+8 | వెల రూ. 5.00



ఆడబిడ్డలకు సిఎం రేవంత్‌రెడ్డి

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్

సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక, ప్రకృతి, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ పండగ నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు మన తెలంగాణ అని చెప్పారు. తీరొక్క పూలతో చేసిన, ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని, తెలంగాణ సంస్కృతి వైభవం తరతరాల పాటు నిలవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర మంతా బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు.

నీరు, విద్యుత్ పొదుపుపై

# ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- యువ ఫిలిం మేకర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు
- యువ దర్శకుల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకే 'యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్'
- భారతీయ సినిమాకు హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ



ప్రజాపక్షం / రంగారెడ్డి

యువ ఫిలిం మేకర్లు తమ సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం వంటి సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్‌ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయకుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవారడ్స్–2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులకు తగిన అవకాశాలు లేవనే అభిప్రాయం గతంలో ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణకు చెందిన పలువురు దర్శకులు, హీరోలు, నిర్మాతలు చిత్ర పరిశ్రమలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం ఈ దిశగా ఆలోచనలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సినీ రంగ ప్రముఖులను హైదరాబాద్‌కు ఆహ్వానించడం, ఇక్కడ సినిమా రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా తరువాయి 8లో

రష్యా ఆయిల్ కొనుగోలుపై

# భారత్‌కు స్వేచ్ఛ

100 శాతం సుంకాల విధింపు చట్టం అమలును నిలుపువేసిన డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్:** తమ దేశ ప్రయోజనాల దృష్ట్యా రష్యాపై గ్రాహమ్ చట్టం కింద విధించిన ఆంక్షలు, సుంకాలు ఎత్తివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సంబందించిన ఉత్తర్వులపై శుక్రవారం రాత్రి ఆయన సంతకాలు చేశారు. అమెరికా, ప్రపంచ మార్కెట్లకు ఇంధనం సరఫరా చేసేందుకుగాను రష్యాతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ట్రంప్ తాజా నిర్ణయానికి ప్రాధాన్యత ఏర్పడింది.నవంబరు 3న మధ్యంతర ఎన్నికలు జరగనుండటంతో దేశంలో ఇంధన ధరలు తారస్థాయికి చేరిన క్రమంలో ట్రంప్ ఈ మేరకు వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నారన్న చర్చ కూడా జరుగుతోంది. రష్యాతో చర్చలు ఫలించాయని, తక్షణమే మూడు లక్షల టన్నుల డీజిల్ అమెరికా కొనుగోలు చేయబోతోందని ట్రంప్ ముందే చెప్పారు. రైతులు, ట్రక్ డ్రైవర్లకు ఇంధన భారాన్ని తగ్గించడమే తొలి ప్రాధాన్యమని, ఈ ఒప్పందంతో ప్రపంచవ్యాప్తంగా డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో తగ్గుతాయని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ వెల్లడించారు. ఇదిలావుంటే ట్రంప్ తాజా నిర్ణయం భారత్‌కు ఊరటనిచ్చింది. ఆంక్షల ముప్పు తప్పినట్లయ్యింది. దీంతో అమెరికా ఆంక్షలు లేకుండా తరువాయి 8లో



# 315 మండలాల్లో కరువు పరిస్థితులు

కేంద్రం తక్షణ సాయం అందించాలి

రాష్ట్రంలో 22 నుంచి నవంబర్ 30 వరకు 'ఖేత్ బచావో అభియాన్'

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో వర్షాభావం, ఎల్‌నినో ప్రభావంతో 315 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శనివారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవన్ అధ్యక్షతన నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఈ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈనెల 22 నుంచి నవంబర్ 30 వరకు ఖేత్ బచావో అభియాన్ తరువాయి 8లో



వరంగల్, హనుమకొండలో

# ఐటి టవర్స్!

- అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి ముందుకు తీసుకెళ్తాం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- 'ట్రై సిటీస్ హాఫ్ మారథాన్'ను ప్రారంభించిన మంత్రి

ప్రజాపక్షం/హనుమకొండ

వరంగల్, హనుమకొండ నగరాలకు ఐటి టవర్ల ఏర్పాటు కోసం అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి, రానున్న రోజుల్లో ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరంలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ (ఎడిషన్2)ను ప్రారంభించిన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి నగరంలోని ప్రముఖ ఆలయాలను సందర్శించారు. తొలుత శ్రీ పద్మాక్షి అమ్మవారిని దర్శించుకుని హోమపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సతీమణి నాయిని నీలిమా రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.వరంగల్ నగరానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే శ్రీ భద్రకాళి అమ్మవారి రథ నిర్మాణ పనులు పూర్తికావడంతో ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు తరువాయి 8లో

# అభిజీత్ దీప్కేకు షరతులతో బెయిలు

- 'ఐసా' అధ్యక్షురాలు నేహాబోరా విడుదల
- శాంతి ఒప్పందంపై సంతకం చేయాలని కోరిన పోలీసులు
- సిజెపి నేతలకు తీహార్ జైలులో ప్రత్యేక గదులు





**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతాపార్టీ నాయకుడు అభిజిత్ దీప్కేకు షరతులతో బెయిలు మంజూరైంది. ఈ సందర్భంగా శాంతి ఒప్పందంపై సంతకాలు చేయాల్సిందిగా పోలీసులు ఆయనను కోరారు. శుక్రవారంనాడు కన్నాట్ ప్లేస్ వద్ద ''లెహ్రా దో తిరంగా'' ప్రదర్శనలో పాల్గొనేందుకు ఢిల్లీలోని ఝూండువాలన్ ప్రాంతంలోని తన నివాసం నుండి బయటకు రాగానే పోలీసులు దీప్కేను నిర్బంధంలోకి తీసుకున్నారు. అక్టోబరు 10వ తేదీన సంతకం చేసిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఆయనను పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేశారు. శాంతి ఒప్పందంలో ఇచ్చిన భరోసా ఆధారంగా ఆ తర్వాత ఆయనను విడుదల చేశారు. మేం తదుపరి వివరాలు తెలుసుకోవడానికి లిఖితపూర్వక ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నామని ఒక సీనియర్ పోలీసు అధికారి పిటిఐ వార్తాసంస్థకు తెలియజేశారు. మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌వద్ద ప్రత్యేక కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ ఎదుట దీప్కేను పోలీసులు హాజరుపరిచారు. ఆయనకు కొన్ని షరతులపై బెయిలు మంజూరు చేశారు. ఐనప్పటికీ పోలీసులు ఈ పరిణామంపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. శాంతి భద్రతలను తరువాయి 8లో

# సిఇసి జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించే వరకు పోరు!

- 'సర్'ను రద్దు చేయాలి.. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ డిమాండ్
- లోక్‌భవన్ ముట్టడిలో ఉద్రిక్తత.. పోలీసులతో తోపులాట, నేతల అరెస్టు




ప్రజాపక్షం/హైదరాబాద్

ఎస్ఐఆర్‌ను రద్దు చేయడంతో పాటు సిఇసి జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించే వరకు తమ పోరు ఆగబోదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) నేతలు స్పష్టం చేశారు.ఓటు చోరీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను రద్దు చేసి, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఛలో లోక్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్, ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులు లోక్‌భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అడ్డుకోవడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నారు. దీంతోవిద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఒక్కసారిగా బారికేడ్లను చేధించుకుని ముందుకు వెళ్లేందుకు యత్నించడంతో అప్పటికీ అక్కడ భారీ మోహరించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

**ఓటు చోరీపై సమరం ఆగబోదు**

ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఓటు చోరీపై సమరం తరువాయి 8లో

కార్మిక శాఖ తీరుపై

## ఆర్‌టిసి జెఎసి కూటమి ఆగ్రహం

గుర్తింపు సంఘం గెలుపు ధ్రువీకరణ పత్రం వెంటనే జారీ చేయాలని డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

టిజిఎస్‌ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు), టిఎంయు, ఎన్ఎంయు జెఎసి కూటమి ఘన విజయం సాధించినప్పటికీ, అధికారిక గెలుపు ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో కార్మిక శాఖ జాప్యం చేయడాన్ని జెఎసి కూటమి తీవ్రంగా ఖండించింది. తక్షణమే ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కార్మిక శాఖ అడుగడుగునా జెఎసి కూటమికి అడ్డంకులు సృష్టిస్తోందని కూటమి నాయకులు ఆరోపించారు. గతంలో టిఎంయుకు ఉన్న బాణం గుర్తును తొలగించి నిచ్చెన గుర్తును కేటాయించడం సహా పలు నిర్ణయాలు వివాదాలకు దారితీశాయని పేర్కొన్నారు. కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జోక్యం చేసుకుని, తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని టిజిఎస్‌ఆర్‌టిసి ఇయు, టిఎంయు, ఎన్ఎంయు, జెఎసి కూటమి కోరింది.

నిరసన తెలిపే హక్కు

# నేరంగా మారిందా?

మోదీ ప్రభుత్వంపై రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ విమర్శలు

**న్యూఢిల్లీ :** జంతర్‌మంతర్‌ను నిరసన ప్రదేశంగా ప్రకటించడాన్ని రద్దు చేయడంపై రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ శనివారం మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దేశంలో నిరసన తెలపడం ఒక 'నేరం'గా మారే స్థాయికి పరిస్థితి చేరిందని ఆయన ఆరోపించారు. ప్రజల నిరసన హక్కును సుప్రీంకోర్టు కాపాడుతుందని కపిల్ సిబల్ విశ్వాసం వ్యక్తంచేశారు. 'భారీ నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, తగిన పెట్టుబడులు' కారణంగా ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని ఇండిపెండెంట్ ఎంపి అయిన కపిల్ సిబల్ విమర్శించారు. ప్రభుత్వం ఎంత త్వరగా పదవి నుంచి వైదొలగితే అంత మంచిది అని ఆయన అన్నారు. 'నిరసన ఒక నేరంగా మారిన పరిస్థితిలో మనం ఉన్నాం. మరొక మాటలో చెప్పాలంటే, నిరసన తెలిపే హక్కు మనదేశంలో ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేరంగా తరువాయి 8లో

పిల్లల ఇంటర్నెట్ వినియోగంపై

## ఆంక్షలు విధించలేం

పెద్దలతో పాటు వారికీ హక్కు ఉంది : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ఇంటర్నెట్‌ను వినియోగించుకునే హక్కు పెద్దలతో పాటు పిల్లలకూ ఉందని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. పిల్లల ప్రాథమిక హక్కును కాదని, వయసు ఆధారంగా ఇంటర్నెట్ వినియోగంపై ఆంక్షలు విధించలేమని చెప్పింది. ఆ విధమైన పరిమితుల వల్ల పిల్లలు ఇంటర్నెట్‌ను యాక్సెస్ చేయడానికి చట్ట విరుద్ధమైన మార్గాలు అనుసరించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. దానివల్ల ఆన్‌లైన్‌లో ప్రలోభాలు, బెదిరింపులు ఎదురైనా... భయంతో వారు ఆ విషయాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావడానికి సంకోచించే అవకాశం ఉందని జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల భద్రత, ఇంటర్నెట్ వినియోగ స్వేచ్ఛ ఒకదానికొకటి విరుద్ధం కాదని, వారికి ఈ రెండింటినీ పొందే తరువాయి 8లో

గోదావరి–కావేరీ అనుసంధానం

# తెలంగాణపై కుట్ర

- రాష్ట్ర నీటి హక్కులకు మరణశాసనం
- మాజీమంత్రి హరీశ్‌రావు మండిపాటు
- రేవంత్‌రెడ్డి నీళ్లు వదిలితే చంద్రబాబు ఒడిసిపట్టారని వ్యాఖ్య




ప్రజాపక్షం/హైదరాబాద్

గోదావరి కావేరీ లింకు పేరుతో తెలంగాణపై పెద్ద కుట్ర జరగుతున్నదని, తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాస్తున్నారని, దీనిని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రకు మద్దతు పలుకుతూ చారిత్రక ద్రోహానికి పాల్పడుతున్నారని బిఆర్ఎస్‌ఎల్‌పి ఉప నాయకడు తన్నీరు హరీశ్‌రావు దుయ్యబట్టారు. సిఎం రేవంత్ రెడ్డి నీళ్లను వదిలి పెడితే, ఎపి సిఎం చంద్రబాబు ఒడిసి పట్టారని, అందుకే ఏపీలో కరువు లేదన్నారు. గోదావరి జలాలను తరలించుకుపోయే విషయంలో ఎపి సిఎం తరువాయి 8లో

## ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నా తాగునీటికి ఇబ్బంది లేదు :మంత్రి సీతక్క



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు వచ్చినా రాష్ట్రంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనిసరి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని గ్రామీణ తాగునీటి సరఫరా కార్యాలయంలో శనివారం ఆమె ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్‌లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరినా సరఫరాకు ఆటంకం కలగకుండా అత్యవసర పంపులను సిద్ధంగా ఉంచాలని, కనీసం 100 పంపులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్‌లతో కలిసి సమీక్షలు నిర్వహించి, వేసవి కార్యాచరణను వేగవంతం చేయాలని, రెండో వారంలో మండల స్థాయిలో సర్పంచులు, కార్యదర్శులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పైప్‌లైన్‌ల లీకేజీలను తక్షణమే అరికట్టాలని, రోడ్డు మరమ్మతులు, ఇతర నిర్మాణ పనుల సమయంలో పైప్‌లైన్‌లు దెబ్బతింటే సంబంధిత శాఖలే బాధ్యత వహించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సింగూరు రిజర్వాయ్పు ఆధారపడిన జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ నెల 23న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, ఈఎన్‌సి కృపాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- రహదారి భద్రతా నిధుల నిర్వహణకు కొత్త మార్గదర్శకాలు
- జిల్లా భద్రతా కమిటీలను వెంటనే క్రియాశీలం చేయాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రహదారి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తోంది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రహదారి భద్రతా నిధుల నిర్వహణ, వినియోగం, పర్యవేక్షణకు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసినట్లు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ మేరకు ప్రభుత్వం జిఒ నంబర్ 48ను విడుదల చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ మోటారు వాహనాల పన్నుల (సవరణ) చట్టం2026 ప్రకారం వసూలు చేసే రహదారి భద్రతా సెస్‌ను తెలంగాణ రహదారి భద్రతా నిధికి కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చైర్మన్‌గా, రవాణా శాఖ మంత్రి వైస్ చైర్మన్‌గా ఉండే రాష్ట్ర రహదారి భద్రతా మండలి ఈ నిధుల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను చేపడుతుందని వివరించారు. నిధుల వినియోగంలో పారదర్శకతను పెంచేందుకు అన్ని జిల్లాల్లో ఆన్‌లైన్ అకౌంటింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిధులకు సంబంధించిన ఖాతాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ద్వారా తప్పనిసరిగా ఆడిట్ చేయిస్తారు. నిధుల వినియోగ వివరాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు.



### జిల్లా కమిటీలకు కీలక ఆదేశాలు..

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా రహదారి భద్రతా కమిటీలను వెంటనే క్రియాశీలం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి నెలా కమిటీ సమావేశాలు నిర్వహించడంతోపాటు జిల్లా రహదారి భద్రతా సమన్వయకర్తలను నియమించి, భద్రతా ప్రణాళికలను రూపొందించాలి. పోలీస్, వైద్యారోగ్య, రోడ్లు భవనాలు, విద్యా శాఖలతోపాటు జిహెచ్‌ఎంసి కూడా నోడల్ అధికారులను నియమించాలి. రోడ్డు భద్రతకు సంబంధించి వివిధ శాఖలు చేపట్టిన చర్యలపై ప్రతి మూడు నెలలకోసారి నివేదికలు సమర్పించాలి. టిజిటిఎంఎఆర్‌ఎస్, ఆర్‌అండ్‌బి, ప్రజారోగ్య, పంచాయతీరాజ్, ఎన్‌హెచ్‌ఎఐ, 108 సేవలు, విద్యా, ఎక్సైజ్, మున్సిపల్ శాఖలు తమ చర్యల నివేదికలను రహదారి భద్రతకు సంబంధించిన ప్రధాన సమన్వయ సంస్థకు అందించాలి. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరిచేందుకు పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ (రహదారి భద్రత) కార్యాలయాన్ని రాష్ట్ర రహదారి భద్రతా మండలి పరిధిలోకి తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. ఈ సమగ్ర విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, ప్రయాణికులకు సురక్షితమైన రహదారులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీ, ప్రత్యేక బస్సుల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి, ఇడిలు, రీజినల్ మేనేజర్లతో మంత్రి సమీక్షించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే మార్గాలను గుర్తించి, అవసరమైన చోట అదనపు బస్సులను నడపాలని సూచించారు. రద్దీ అధికంగా ఉండే బస్‌స్టేషన్లలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, బస్సుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రయాణికులకు తాగునీరు, విశ్రాంతి, పారిశుద్ధ్యం, భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. దసరా అనంతరం తిరుగు ప్రయాణాల్లోనూ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా అవసరమైన మార్గాల్లో అదనపు బస్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సేవలు అందించాలని పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# సింగరేణి విస్తరణకు కొత్త గనులు

- కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం
- సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేసేందుకు కొత్త గనుల సాధనతో పాటు థర్మల్, సోలార్, ఇతర కీలక ఖనిజాల రంగాల్లో సంస్థ ను విస్తరిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కార్మిక సంక్షేమం, సంస్థ అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యాలని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం శనివారం లేఖ విడుదల చేశారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో పోటీని తట్టుకునేందుకు నాణ్యమైన బొగ్గును సరసమైన ధరకు అందించడం, ఉత్పాదకత పెంచడం, అనవసర ఖర్చులు తగ్గించడం అవసరమన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సూచించారు. తెలంగాణ విద్యుత్ అవసరాలు, రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కార్మికుల శ్రమ కీలకమని పేర్కొన్నారు.137 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థ విస్తరణలో భాగంగా ఒడిశాలోని నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి ప్రారంభించామని, తాడిచెర్ల2 బ్లాక్‌కు మైనింగ్ లీజు పొందామని తెలిపారు. మణుగూరులోని ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్2 డిప్‌సైడ్ బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకున్నామని, సత్తుపల్లి3, కోయగూడెం 3 బ్లాకులను తిరిగి సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.

### కార్మిక సంక్షేమానికి చర్యలు

పెండింగ్‌లో ఉన్న 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగ నియామకాలను వేగవంతం చేయాలని ఆదేశించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. మారు పేర్ల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించడం, అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటు, శిథిలావస్థలో ఉన్న క్వార్టర్ల స్థానంలో కొత్త ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కార్మిక కాలనీల అభివృద్ధి, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, క్యాథ్ ల్యాబ్‌ల ఏర్పాటు, సేఫ్టీ కిట్ల పంపిణీ వంటి అంశాలపైనా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం, అంటే సుమారు రూ.596 కోట్లను కార్మికులకు బోనస్‌గా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి రెగ్యులర్ ఉద్యోగికి సగటున రూ.1,53,912, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లించినట్లు తెలిపారు.సింగరేణిని మరింత అభివృద్ధి చేసి భావితరాలకు బలమైన సంస్థగా అందించడం ప్రభుత్వం, యాజమాన్యం, కార్మికుల ఉమ్మడి బాధ్యతని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోదండరామ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



ప్రజాపక్షం/హైదరాబాద్: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని టిజెఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మదుయాస్కిగౌడ్, ఎంపి చామలకిరణ్ కుమార్ రెడ్డి బృందం హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో కోదండరామ్‌తో శనివారం సమావేశమయ్యారు.ఈ సందర్భం గా తాజా రాజకీయాలపై చర్చించారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కోదండరామ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే అంశంపైన తమ రాష్ట్ర కమిటీల్లో చర్చించి, త్వరలో నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో టిజెఎస్ రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర రావు, సయ్యద్ బద్రుద్దీన్, ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, ఆశప్ప, నిజ్జన రమేష్ ముదిరాజ్, పల్లె వినయ్ కుమార్, సలీమ్ పాషా, మాసంపల్లి అరుణ్ కుమార్, హనుమంత్ రెడ్డి, ఎం.నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేలో పారదర్శకతకు పెద్దపీట

రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సచివాలయంలో శనివారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన భూసర్వే పురోగతిని పరిశీలించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే తొలి దశలో ఎంపిక చేసిన 2,720 గ్రామాల్లో సర్వే కొనసాగుతుండగా, 285 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. వచ్చే నెలాఖరులోగా తొలి దశ పనులను పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. భూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతే సర్వే చేపట్టాలని, ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠాల హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నెంబర్‌కు ప్రత్యేక భూదార్ నెంబర్ కేటాయించి, వివరాలను భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. భూముల కొలతల్లో కచ్చితత్వం కోసం డిజిపిఎస్, రోవర్లు, జిఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలో 665 ఎకరాల్లో రీసర్వే పూర్తి కావడంతో త్వరలో భూదార్ పట్టాల పంపిణి చేపట్టనున్నట్లు తెలిపారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించేందుకు ఈ సమగ్ర రీసర్వే కీలకంగా మారుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

- 'ఖేలో తెలంగాణ బంధన్'కు పెరుగుతున్న ఆదరణ
- ప్రజలు, క్రీడాకారుల నుంచి విశేష స్పందన: ప్రభుత్వ క్రీడల సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి
- ప్రతి ఒక్కరూ క్రీడలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో ప్రజలను ఆరోగ్యం, శారీరక దృఢత్వం దిశగా ప్రోత్సహించేందుకు చేపట్టిన 'ఖేలో తెలంగాణ బంధన్' కార్యక్రమానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి అన్నారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. వయస్సుతో సంబంధం లేకుండా నిత్యం వ్యాయామం, నడక, పరుగు, యోగా వంటి శారీరక శ్రమకు ప్రాధాన్యమిస్తే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'ఖేలో తెలంగాణ ఫిట్‌నెస్ ఛాలెంజ్'లో పాల్గొన్న జితేందర్ రెడ్డి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనిబాలాదేవి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ తదితరులకు ఈ సవాల్ విసిరారు. గత మూడేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమివ్వడంతో ప్రజల్లో క్రీడల పట్ల ఆసక్తి, సానుకూల దృక్పథం పెరుగుతున్నాయని జితేందర్ రెడ్డి అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఫిట్‌నెస్ కార్యక్రమాలను విస్తృతం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించవచ్చని తెలిపారు. యువతతో పాటు చిన్నారులు, పెద్దలు కూడా క్రీడా కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు.

# ఐక్యతతోనే రాజ్యాధికారం

- ఎర్రజెండాలతోనే ప్రజలకు రక్ష
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు యువత : తమ్మినేని



ప్రజాపక్షం/నేలకొండపల్లి :ఐక్య కార్యాచరణతో పాటు ఐక్యంగా ప్రజల ముందు నిలబడినప్పుడే కమ్యూనిస్టులు బలోపేతం కావడంతో పాటు రాజ్యాధికారం దక్కుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విడివిడిగా పనిచేయడం వల్ల ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని ఐక్య కార్యాచరణతో పాటు ఐక్యంగా ప్రజల ముందు నిలబడాలన్నారు. సిపిఐ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసన సభ్యులు కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభ శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద జరిగింది. సభకు ముందు సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు కృష్ణయ్య స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకా న్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం దండి సురేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సాంబశివరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు. దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఇప్పుడిప్పుడే బూర్జువా పార్టీలు చేయలేని పని కమ్యూనిస్టులు చేయగలరన్న విశ్వాసం ప్రజల్లో పెరుగుతుందన్నారు. అందుకు ఇటీవల ఆర్‌టిసి ఎన్నికల్లో కమ్యూనిస్టులు సాధించిన విజయమేనని సాంబశివరావు గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాలంటే ఐక్యత ముఖ్యమని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు వైఫల్యం చెందారని మోడీ పాలన ప్రజల కోసం కా కుండా సంపన్నుల కోసం మాత్రమే సాగుతుందన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగి ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేని సందర్భంలో పోరాటమే మార్గమని ఆయన తెలిపారు.

### కమ్యూనిస్టుల సిద్ధాంతాల వైపు యువత :తమ్మినేని

కమ్యూనిస్టుల సిద్ధాంతాల వైపు యువత ఆలోచిస్తున్నారని కమ్యూనిస్టుల డిమాండ్లు ఇప్పుడు జన్‌జీ డిమాండ్లుగా మారుతున్నాయని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తెలిపారు. భారత దేశంలో ఇప్పుడు యువత డిమాండ్లు ముఖ్యంగా ఎన్నికల కమిషనర్ రాజీనామా, అంతకు ముందు నీట్ లీకేజీపై మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ కూడా క మ్యూనిస్టుల నుంచి వచ్చిందేనన్నారు.

### కీలక భూమిక పోషించిన కర్నాటి : పోటు రంగారావు

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు ఆనాటి ఆంధ్ర మహాసభ ఆందోళనలోనూ కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర పోషించారని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. సాయుధ పోరాటంలో అనేక చిరస్మరణీయ ఘట్టాలు ఉన్నాయని ఎందరో యోధులు ఈ పోరాటంలో పాల్గొని నిజాంను గద్దె దింపేందుకు అనన్య త్యాగా లు చేశారన్నారు. అటువంటి వారిలో కర్నా టి కృష్ణయ్య ఒకరని రంగారావు తెలిపారు. నాటి ప్రజా ఉద్యమాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమి తి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు క ర్నాటి భానుప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కా ర్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి, మాస్‌లైన్ జి ల్లా కార్యదర్శి సివై పుల్లయ్య, సిపిఐ జిల్లా నాయకులు కనక బండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఏడు రోజులు వర్షాలు

పలు జిల్లాలకు ఉరుములు, ఈదురుగాలుల హెచ్చరిక

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా రాగల ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.ఉరుములు, మేరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందన్నారు. రాబోయే ఐదు నుండి ఆరు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.ఆదివారం నుంచి సోమవారం వరకు ఈ వర్షాల ప్రభావం మరింత పెరిగి గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాలై న మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్‌తో పాటు మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, నా రాయణపేట జిల్లాలకు కూడా విస్తరించే అవకాశం ఉందన్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో పెద్దపల్లితో సహా పైన పేర్కొన్న మెజారి టీ జిల్లాల్లో ఇదే విధమైన వాతావరణ పరిస్థితి కొనసాగుతుందని చెప్పారు. బుధ, గురువారా ల్లో సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఈదురుగాలుల ప్రభావం ఉంటుందన్నారు.

# మాదకద్రవ్యాల రహిత భారతే లక్ష్యం

- డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపాలి: డిజిపి సి.వి.ఆనంద్
- ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి జాతీయ బైక్ ర్యాలీలో పాల్గొన్న రైడర్లు



ప్రజాపక్షం/హైదరాబాద్: యువత భవిష్యత్తును మాదక ద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడేందుకు డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన లక్ష్యంగా హైదరాబాద్ నుంచి గుజరాత్‌లోని కేవడియా వరకు చేపట్టిన జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీని శనివారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన ఈ ర్యాలీని కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సిఆర్‌పిఎఫ్) సమన్వయం చేస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన బైక్ రైడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, జాతీయ సమైక్యతను చాటిచెప్పడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై, వాటి అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పోలీసు శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు చెందిన ఈగల్ ఫోర్స్ సమన్వయంతో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ భారతీయులందరినీ జాతీయ ఐక్యత ఒక్కటిగా నిలుపుతోందని ఆనంద్ అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంతో పాటు దేశ సమైక్యతా భావాన్ని ప్రజల్లో బలోపేతం చేయడంలో ఈ ర్యాలీ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యాత్రలో పాల్గొనే బైకర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణమంతా భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ర్యాలీ అక్టోబర్ 30 నాటికి గుజరాత్‌లోని కేవడియా కు చేరుకోనుంది. అక్టోబర్ 31న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో రైడర్లు పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో ఈ గల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి సజ్జనార్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారి విక్రమ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ విశాల్, పోలీసు సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల కేటాయింపుల పూర్తికి ఇంకెన్నేళ్లు?

- ఎపికి రిలీవ్ ఉత్తర్వులపై ఇద్దరు ప్రొఫెసర్ల పిటిషన్లు
- మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపునకు హైకోర్టు నిరాకరణ
- విచారణ 29కి వాయిదా



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజన జరిగి ఇన్నేళ్లయినా ఉద్యోగుల కేటాయింపులు పూర్తి చేయడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందంటూ హైకోర్టు ప్రభుత్వాలను ప్రశ్నించింది. ఉద్యోగుల విభజనకు సంబంధించిన వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ఇక్కడ మధ్యంతర ఉత్తర్వులను పొడిగించలేమని స్పష్టం చేసింది. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ప్రస్తుతం గాంధీ మెడికల్ కాలేజీలో డిప్యుటేషన్‌పై కొనసాగుతున్న ప్రొఫెసర్ రత్నం ఆండాళ్లు, మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాలలో పాథాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ శ్రీలక్ష్మి ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ, గత సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రిలీవ్ ఉత్తర్వులను సవాలు చేస్తూ వారు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉద్యోగుల కేటాయింపులపై పిటిషనర్లతో పాటు పలువురు ఉద్యోగులు 2016లో హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్లు కొట్టివేయడంతో సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఆ వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉండగానే ఇద్దరు ప్రొఫెసర్లను ఎపికి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వారు మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. గత విచారణ సందర్భంగా యథాతథస్థితిని కొనసాగిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, శుక్రవారం విచారణలో వాటిని పొడిగించేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఏవైనా అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచించింది. అదే సమయంలో పిటిషనర్ల ఎపి కేటాయింపుల వివాదంపై విచారణ చేపడతామని పేర్కొంటూ, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

6వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 162 | 941 | పట్టా | మెట్ట | 0.0450 | | బాసబోయి న ఎల్లయ్య తండ్రి కొమురయ్య | 976 | 940 | 942 | 978 |
| 163 | 941 | పట్టా | మెట్ట | 0.0375 | | దేగోల సారయ్య తండ్రి పోషాలు | 976 | 940 | 942 | 978 |
| | ఉపమొత్తం | | | 0.2500 | | | | | | |
| 164 | 942 | పట్టా | మెట్ట | 0.0300 | | నిమ్మల రమ తండ్రి ఓదెలు | 970 | 939 | 943 | 941 |
| | ఉపమొత్తం | | | 0.0300 | | | | | | |
| 165 | 970 | పట్టా | మెట్ట | 0.1250 | | నిమ్మల రమ తండ్రి ఓదెలు | 971 | 942 | 976 | 969 |
| | ఉపమొత్తం | | | 0.1250 | | | | | | |
| 166 | 973 | పట్టా | మెట్ట | 0.3800 | | కంకణాల శంకర్ తండ్రి సమ్మయ్య | 1004 | 995 | 972 | 996 |
| | ఉపమొత్తం | | | 0.3800 | | | | | | |
| 167 | 974 | పట్టా | మెట్ట | 0.1800 | మాదాసు రవి తండ్రి మొగిలి (974/B/2) | మాదాసు రవి తండ్రి మొగిలి | 973 | 975 | 972 | 994 |
| | ఉపమొత్తం | | | 0.1800 | | | | | | |
| 168 | 975 | పట్టా | మెట్ట | 0.0300 | | ఐతం సాంబయ్య తండ్రి కొమురయ్య | 974 | 976 | 971 | 994 |
| 169 | 975 | పట్టా | మెట్ట | 0.0400 | బైరబోయిన రాజయ్య తండ్రి ఐలయ్య (975/A ) | బైరబోయిన రాజయ్య తండ్రి ఐలయ్య | 974 | 976 | 971 | 994 |
| | ఉపమొత్తం | | | 0.0700 | | | | | | |
| 170 | 976 | పట్టా | మెట్ట | 0.1050 | | పోతిరెడ్డి రమేష్ తండ్రి సమ్మయ్య | 975 | 941 | 970 | 977 |
| | ఉపమొత్తం | | | 0.1050 | | | | | | |
| 171 | 997 | పట్టా | మెట్ట | 0.0550 | | పోతిరెడ్డి రమేష్ తండ్రి సమ్మయ్య | 1001 | 996 | 1004 | 998 |
| | ఉపమొత్తం | | | 0.0550 | | | | | | |
| 172 | 1000 | పట్టా | మెట్ట | 0.2000 | మామిడి అశోక్ (1000/D) | మామిడి అశోక్ తండ్రి మల్లయ్య | 1068 | 1001 | 1058 | 999 |
| 173 | 1000 | పట్టా | మెట్ట | 0.1000 | కడసుల రాజేందర్ (1000/A) | కడసుల రాజేందర్ తండ్రి రమేష్ | 1068 | 1001 | 1058 | 999 |
| | ఉపమొత్తం | | | 0.3000 | | | | | | |
| 174 | 1001 | పట్టా | మెట్ట | 0.0550 | గుల్లపెల్లి సాయి కుమార్ (1001/A) | గుండ్లపల్లి పద్మ తండ్రి రవి | 1000 | 997 | 1002 | 999 |
| 175 | 1001 | పట్టా | మెట్ట | 0.0550 | నక్క అశోక్ తండ్రి మల్లయ్య (1001/C/ఆ/1, 1001/C/ఇ) | నక్క అశోక్ తండ్రి మల్లయ్య | 1000 | 997 | 1002 | 999 |
| | ఉపమొత్తం | | | 0.1100 | | | | | | |
| 176 | 1002 | పట్టా | మెట్ట | 0.0700 | | పెండల సాంబయ్య తండ్రి సమ్మయ్య | 1058 | 1004 | 1003 | 1001 |
| | ఉపమొత్తం | | | 0.0700 | | | | | | |
| 177 | 1067 | ప్రభుత్వ/ అసైన్డ్ | మెట్ట | 0.3100 | జక్కుల రవి 1067/ఇ (0.23), 1067/అ/1( 0.17, 1067/అ/2 (0.07) 1067/ఆ/ 2(0.08) | జక్కుల చిన్నరవి తండ్రి చిన్నమల్లయ్య | 1355 | 1068, 1058 | 1066 | 1069 |
| | ఉపమొత్తం | | | 0.3100 | | | | | | |
| 178 | 1068 | పట్టా | మెట్ట | 0.0850 | సోమల్ల మల్లయ్య తండ్రి ఐలయ్య | సోమల్ల మల్లయ్య తండ్రి పెద్ద ఐలయ్య | 1067 | 1000 | 1058 | 1069 |
| 179 | 1068 | పట్టా | మెట్ట | 0.0750 | | సోమల్ల మహేందర్ తండ్రి రాజయ్య | 1067 | 1000 | 1058 | 1069 |
| 180 | 1068 | పట్టా | మెట్ట | 0.0750 | సోమల్ల లింగయ్య తండ్రి ఐలయ్య (1068/A ) | సోమల్ల లింగయ్య తండ్రి పెద్ద ఐలయ్య | 1067 | 1000 | 1058 | 1069 |
| 181 | 1068 | పట్టా | మెట్ట | 0.0750 | | సోమల్ల చిన్నలక్ష్మి తండ్రి చెరాలు | 1067 | 1000 | 1058 | 1069 |
| | ఉపమొత్తం | | | 0.3100 | | | | | | |
| 182 | 1069 | పట్టా | మెట్ట | 0.0400 | ముకునూరి కృష్ణారెడ్డి | గంట విజయ తండ్రి రవి | 1354 | 999 | 1067, 1068 | 1070 |
| | ఉపమొత్తం | | | 0.0400 | | | | | | |
| 183 | 1078 | పట్టా | మెట్ట | 0.1500 | | వేముల గోపాల్‌రెడ్డి తండ్రి రాఘవరెడ్డి | 1348 | 1077 | 1350 | 1079 |
| 184 | 1078 | పట్టా | మెట్ట | 0.0900 | వేముల శ్రీవిద్య భర్త కృష్ణారెడ్డి (1078/ఆ) | వేముల శ్రీవిద్య భర్త కృష్ణారెడ్డి | 1348 | 1077 | 1350 | 1079 |
| 185 | 1078 | పట్టా | మెట్ట | 0.0900 | వేముల లింగారెడ్డి | వేముల లింగారెడ్డి తండ్రి రాఘవరెడ్డి | 1348 | 1077 | 1350 | 1079 |
| 186 | 1078 | పట్టా | మెట్ట | 0.0900 | | వేముల విజయ సేనారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | 1348 | 1077 | 1350 | 1079 |
| 187 | 1078 | పట్టా | మెట్ట | 0.0900 | | వేముల కరుణ సేనారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | 1348 | 1077 | 1350 | 1079 |
| | ఉపమొత్తం | | | 1.1100 | | | | | | |
| 188 | 1079 | ప్రభుత్వ/ అసైన్డ్ | మెట్ట | 0.2600 | బోయ కొమ్రయ్య తండ్రి నర్సయ్య, 1079/1 (2.10) | బోయ కొమ్రయ్య తండ్రి నర్సయ్య | 1341 | 1080 | 1078 | 1080 |
| | ఉపమొత్తం | | | 0.2600 | | | | | | |
| 189 | 1335 | ప్రభుత్వ/ అసైన్డ్ | మెట్ట | 0.0700 | మట్టెవాడ రామస్వామి తండ్రి ఎలయ్య (1335/2/ఈ) | మట్టెవాడ రామస్వామి తండ్రి ఎల్లయ్య | 1336 | వీధి | 1340 | 1331 |
| 190 | 1335 | ప్రభుత్వ/ అసైన్డ్ | మెట్ట | 0.0700 | మట్టెవాడ చిన్నరాజయ్య తండ్రి ఎలయ్య (1335/2/ఇ ) | మట్టెవాడ చిన్నరాజయ్య తండ్రి ఎలయ్య | 1336 | వీధి | 1340 | 1331 |
| | ఉపమొత్తం | | | 0.1400 | | | | | | |
| 191 | 1340 | పట్టా | మెట్ట | 0.2750 | గొల్లపల్లి పద్మ తండ్రి రవి (1340/B/1) | గొల్లపల్లి పద్మ తండ్రి రవి | 1339 | శిఖం | 1341, 1342 | 1335 |
| 192 | 1340 | పట్టా | మెట్ట | 0.1050 | | మోర మల్లక్క తండ్రి ఓదెలు | 1339 | శిఖం | 1341, 1342 | 1335 |
| | ఉపమొత్తం | | | 0.3800 | | | | | | |
| 193 | 1341 | పట్టా | మెట్ట | 0.1100 | గొల్లపల్లి పద్మ తండ్రి రవి (1341B/1) | గొల్లపల్లి పద్మ తండ్రి రవి | 1342 | 1079 | 1348 | 1340 |
| 194 | 1341 | పట్టా | మెట్ట | 0.2200 | | మోర మల్లక్క తండ్రి ఓదెలు | 1342 | 1079 | 1348 | 1340 |
| 195 | 1341 | పట్టా | మెట్ట | 0.0600 | ఉడుత వీరస్వామి తండ్రి గట్టయ్య (1341/A) | ఉడుత వీరస్వామి తండ్రి గట్టయ్య | 1342 | 1079 | 1348 | 1340 |
| | ఉపమొత్తం | | | 0.3900 | | | | | | |
| 196 | 1350 | పట్టా | మెట్ట | 0.2300 | వేముల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి (1350/4/A) | వేముల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి | 1348, 1349 | 1351 | 1358 | 1078 |
| 197 | 1350 | పట్టా | మెట్ట | 0.1500 | కర్క శ్రీలత భర్త సురేందర్ రెడ్డి (1350/B/ఆ) | కర్క శ్రీలత భర్త సురేందర్ రెడ్డి | 1348, 1349 | 1351 | 1358 | 1078 |
| | ఉపమొత్తం | | | 0.3800 | | | | | | |
| 198 | 1351 | పట్టా | మెట్ట | 0.0450 | | గొల్లపల్లి రవి తండ్రి ఐలయ్య | 1350 | 1352 | 1358 | 1350 |
| 199 | 1351 | పట్టా | మెట్ట | 0.0800 | | మీసరగొండ కొమురయ్య తండ్రి నర్సయ్య | 1350 | 1352 | 1358 | 1350 |
| 200 | 1351 | పట్టా | మెట్ట | 0.0450 | వేముల ఆగిరెడ్డి తండ్రి నర్సింహారెడ్డి (1351/అ) | ఇట్టబోయిన దేవక్క భర్త రమేష్ | 1350 | 1352 | 1358 | 1350 |
| 201 | 1351 | పట్టా | మెట్ట | 0.0100 | ఉడుత రమేష్ తండ్రి గట్టయ్య (1351/A/2) | ఉడుత రమేష్ తండ్రి గట్టయ్య | 1350 | 1352 | 1358 | 1350 |
| | ఉపమొత్తం | | | 0.1800 | | | | | | |
| 202 | 1352 | పట్టా | మెట్ట | 0.1800 | | చింతిరెడ్డి గోపాల్‌రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి | 1351 | 1354 | 1356 | 1353 |
| 203 | 1352 | పట్టా | మెట్ట | 0.1000 | | చింతిరెడ్డి విద్యాసాగర్ తండ్రి ప్రతాప్‌రెడ్డి | 1351 | 1354 | 1356 | 1353 |
| 204 | 1352 | పట్టా | మెట్ట | 0.0800 | చింతిరెడ్డి జలజ తండ్రి మధుకర్‌రెడ్డి | చింతిరెడ్డి జలజ తండ్రి మధుకర్‌రెడ్డి | 1351 | 1354 | 1356 | 1353 |
| | ఉపమొత్తం | | | 0.3600 | | | | | | |
| 205 | 1354 | పట్టా | మెట్ట | 0.1700 | చింతిరెడ్డి జలజ తండ్రి మధుకర్‌రెడ్డి | చింతిరెడ్డి జలజ తండ్రి మధుకర్‌రెడ్డి | 1352 | 1069, 1070 | 1355 | 1077 |
| 206 | 1354 | పట్టా | మెట్ట | 0.0300 | | చింతి రెడ్డిగణేష్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 1352 | 1069, 1070 | 1355 | 1077 |
| 207 | 1354 | పట్టా | మెట్ట | 0.0300 | | చింతిరెడ్డి రవీందర్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 1352 | 1069, 1070 | 1355 | 1077 |
| | ఉపమొత్తం | | | 0.2300 | | | | | | |
| 208 | ఆబాది | | | 0.0100 | | | | | | |
| | ఉపమొత్తం | | | 0.0100 | | | | | | |
| 209 | రోడ్డు | | | 0.0500 | | | | | | |
| | ఉపమొత్తం | | | 0.0500 | | | | | | |
| | మొత్తం : | | | 60.3550 | | | | | | |

| వృక్షాలు | కట్టడాలు |
|---|---|
| ఏమి లేవు | శ్మశాన వాటిక (01) |

ఇట్టి నోటిఫికేషన్ భూ సేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం. 30/2013) లోని సెక్షన్ 11 (1) ప్రకారము భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ (తెలంగాణ సవరణ) హక్కు చట్టం, 2016 (చట్టం నం. 21 ఆఫ్ 2017) సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్ట పరిహారము చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్రణాళిక మరియు వివరములు జిల్లా కలెక్టర్, ములుగు మరియు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి (భూసేకరణ), ములుగు, ములుగు జిల్లా వారి కార్యాలయములో అందుబాటులో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, ములుగు గారు రెవెన్యూడివిజనల్ అధికారి (భూసేకరణ), ములుగు, ములుగు జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారంపైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ములుగు గారి అనుమతి లేకుండా ఈ ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఇట్టి ప్రకటనలో పొందు పరిచిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారం జిల్లా కలెక్టర్, ములుగు / భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి (భూసేకరణ), ములుగు, ములుగు జిల్లా గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియ జేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి ములుగు | సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ములుగు | సం/- జిల్లా కలెక్టర్ ములుగు

DIPR RO NO. 1049/LA/PP/Advt/Pub/2026-27

# బ్యాంకు నుంచి రూ.18.45 కోట్ల అక్రమ రుణం

## ఎస్‌బిఐ అధికారులతో పాటు - వస్త్ర వ్యాపార సంస్థల నిర్వాహకులపై కేసు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆస్తిని కొనుగోలు చేస్తామంటూ నమ్మించి, అదే ఆస్తిని తనఖా పెట్టించి రెండు సంస్థల పేర్లతో రూ.18.45 కోట్ల బ్యాంకు రుణాలు పొందినట్లు ఆరోపణలు రావడంతో హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సైఫాబాద్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులతో పాటు ఇద్దరు వ్యాపారులు, మరో ఇద్దరు మహిళలపై పత్రాల కల్పన, మోసం, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు నమోదయ్యాయి. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మాదాపూర్‌లో నివసించే వ్యాపారవేత్త తుమ్మల లక్ష్మీ సుజాత (65)కు నాచారంలోని వీఎస్ ప్లాజాలో మూడు అంతస్తులకు సంబంధించిన 240 చదరపు గజాల అవిభాజ్య ఆస్తి వాటా ఉంది. ఈ ఆస్తిని కొనుగోలు చేస్తానని వ్యాపారి ముప్పాల అనిల్ కుమార్ ముందుకొచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రూ.6.50 కోట్లకు ఆస్తిని కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చి, 2023 జూలై 11న ఫోన్‌పే ద్వారా రూ.50 వేలు, బ్యాంకు బదిలీ ద్వారా రూ.4.50 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని నెల రోజుల్లో చెల్లిస్తానని చెప్పిన అనిల్ కుమార్.. ఆ తర్వాత బ్యాంకు రుణం తీసుకుని ఆస్తి కొనుగోలు చేస్తానని ప్రతిపాదించినట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు. ఇందుకోసం తనను కాంచీపురం మురుగన్ సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరలక్ష్మి టెక్స్‌టైల్స్ ఎల్ఎల్‌పీ సంస్థల్లో డైరెక్టర్‌గా చేర్చి, తన ఆస్తిని బ్యాంకులో తనఖా పెట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. రుణాన్ని 13 నెలల్లో తీర్చి, ఆస్తిని కొనుగోలు చేసి తనను బాధ్యతల నుంచి విముక్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా కాంచీపురం మురుగన్ సిల్క్స్ సంస్థ పేరుతో రూ.9.75 కోట్ల రుణం, వరలక్ష్మి టెక్స్‌టైల్స్ సంస్థ పేరుతో రూ.8.70 కోట్ల రుణం తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆస్తిని ఈ రుణాలకు భద్రతగా తనఖా పెట్టించారని, రుణాల చెల్లింపులో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. రుణాల మంజూరుకు సంబంధించి న్యాయపరమైన అభిప్రాయాలు, ఆస్తి విలువ నిర్ధారణ నివేదికలు ముందుగానే సిద్ధం చేసినట్లు కనిపిస్తోందని, సంబంధిత విలువనిర్ధారకులు తన ఆస్తిని ప్రత్యక్షంగా పరిశీలించకుండానే నివేదికలు ఇచ్చారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అంతేకాకుండా, సంస్థల నిధుల వినియోగంపై బ్యాంకు అధికారులు తగిన పర్యవేక్షణ చేయలేదని, తన ఫిర్యాదులపైనా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఒప్పంద పత్రంపై తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని, నిధులను ఇతర అవసరాలకు మళ్లించారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గతంలో పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని, గతంలో సీసీఎస్ అధికారులు ఈ వివాదాన్ని సివిల్ స్వభావం కలిగినదిగా పరిగణించి మూసివేశారని తెలిపారు. రుణ బకాయిల చెల్లింపులు నిలిచిపోవడంతో 2025 ఫిబ్రవరి 28న రెండు సంస్థల రుణ ఖాతాలు నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఎ) మారినట్లు ఎస్‌బిఐ నుంచి నోటీసు వచ్చినట్లు ఫిర్యాదులో వివరించారు.

# గ్లోబల్ సమ్మిట్' లక్ష్యాల సాధనకు దోహదపడేలా ఆహ్వానాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాల సాధనకు దోహదపడే విధంగా ప్రముఖ పారిశ్రామిక ప్రతినిధులు, ఆయా రంగాల నిపుణులు, ఇతర ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించే అంశంపైన ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు సూచించారు. "డిసెంబర్ 7,8, 9 మూడు రోజుల పాటు జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలు, కీలక భాగస్వాములకు ఆహ్వానాలు పంపించడం, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడటంపై తదితర అంశాలపైన చర్చించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి, ఈ కార్యక్రమానికి ముందస్తు కార్యక్రమాలుగా ఈనెల 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమాలకు ఆహ్వానాల పంపిణీ స్థితిగతుల అంశంపైన కూడా సమీక్షించారు. ఏరోస్పేస్, అంతరిక్షం, రక్షణ రంగాలకు చెందిన సంబంధిత భాగస్వాములందరినీ ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆహ్వానించాలని సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వివిధ దేశాల రాయబారులతో పాటు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వంటి ప్రముఖ పారిశ్రామిక సంఘాల ప్రతి నిధులను, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను కూడా ఆహ్వానించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని అధికారులు తమ బాధ్యతగా భావించి, సంబంధిత భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ, ఆహ్వానితుల భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్, న్యూఢిల్లీలలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాలు నిర్దేశిత లక్ష్యాలను సాధించడంతో పాటు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, అంతర్జాతీయ ప్రతినిధులు, ఇతర కీలక భాగస్వాముల మధ్య ఆశించిన స్థాయిలో పరస్పర భాగస్వామ్యం, చర్చలు జరిగేలా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు, సమర్థవంతమైన సమన్వయం అవసరమని ఆయన సూచించారు.

# సుస్థిర వ్యర్థాల నిర్వహణ కోసం ఎంఎంసి అధికారులకు ఆస్కీ శిక్షణ

## ఎంఎంసి - ఆస్కీ మధ్య అవగాహన ఒప్పందం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, మున్సిపల్ అధికారుల నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) ఆధ్వర్యంలో సుస్థిర, సర్క్యులర్ ఘన వ్యర్థాల నిర్వహణ అంశంపై ఒక రోజు సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎంఎంసి కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఆస్కీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. రమేష్ కుమార్ (రిటైర్డ్, ఆస్కీ మాజీ డైరెక్టర్ జనరల్ రవి కాంత్, పరిశోధన అధ్యయనాల డైరెక్టర్, సిఈయు అండ్ ఐడి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి, మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఆస్కీ శిక్షణ కార్యక్రమాల డీన్ డాక్టర్ వల్లి మాణిక్యం, సిఈయు అండ్ ఐడి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. స్నేహలత, అదనపు కమిషనర్ సి.ఎన్.రఘుప్రసాద్, చీఫ్ సిటీప్లానర్ బి. ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఆస్కీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. రమేష్ కుమార్ పరస్పరం అవగాహన ఒప్పందాలను (ఎంఓయులు) మార్చుకున్నారు. సామర్థ్య నిర్మాణం, శిక్షణ కార్యక్రమాలు, సుస్థిర ఘన వ్యర్థాల నిర్వహణ విధానాల బలోపేతానికి ఇరు సంస్థల మధ్య సహకారాన్ని ఈ ఒప్పందాలు మరింత పెంచనున్నాయని అధికారులు అన్నారు. ఈ శిక్షణలో జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, అర్బన్ బయోడైవర్సిటీ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్, వెటర్నరీ, ఎంటమలాజీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణలో ఆధునిక విధానాలు, శాస్త్రీయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన చర్యలపై అధికారులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలను కేవలం తొలగించాల్సిన పదార్థాలుగా కాకుండా వనరులుగా పరిగణించి వాటి పునర్వినియోగం, రీసైక్లింగ్, శాస్త్రీయ ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడమే సర్క్యులర్ వ్యర్థాల నిర్వహణ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వివరించారు.

# జర్నలిస్ట్ రఘు అకాల మృతి తీరని లోటు

## టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తన ఆప్తమిత్రుడు, సీనియర్ పాత్రికేయుడు, ఆర్ ఎన్ఎ మీడియా సంస్థ చీఫ్ ఎడిటర్ అవ్వారి రఘు అకాల మృతి మీడియా రంగానికి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టియుడబ్ల్యుజె) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. శనివారం కోకాపేటలో రఘు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. రఘుతో తనకు మూడు దశాబ్దాల బంధం ఉందని, సాదాసీదా వ్యక్తిత్వం కలిగి ఉన్న ఆయన ఏ సంస్థలో పనిచేసినా, వృత్తి పట్ల తన నిబద్ధతను, అంకితభావాన్ని ప్రదర్శించేవారని విరాహత్ అలీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రఘు కుటుంబాన్ని ఆయన ఓదార్చారు.

# యెమెన్‌లో వివాదానికి సైనిక పరిష్కారం లేదు

## శాంతియుత పరిష్కారానికి సిద్ధం ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ

**బాగ్దాద్:** యెమెన్‌లో జరుగుతున్న సంఘర్షణ, వివాదానికి సైనిక పరిష్కారం లేదని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ అన్నారు.ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో-ఆపరేషన్(ఓఐసి) మండలి విదేశీమంత్రుల 52వ సమావేశం సందర్భంగా బాగ్దాద్‌లో ఈజిప్టు విదేశాంగమంత్రి బదర్ అబ్దెల్లా టీతో శనివారం జరిగిన ముఖాముఖీ సమావేశంలో అబ్బాస్ అరాఘ్చీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ముఖాముఖీ సమావేశంలో ప్రాంతీయ,అంతర్జాతీయ అంశాలను వారిద్దరూ చర్చించారు.సాదీఅరేబియా-యెమెన్ మధ్య శత్రుత్వ నివారణకు సైనిక పరిష్కారం సాధ్యంకాదని గడచిన 12 సంవత్సరాల అనుభవం తేటతెల్లం చేసిందని అన్నారు.ఈ విషయంలో ఎలాంటి సహాయం చేసేందుకైనా ఇరాన్ సిద్ధంగా ఉందని అన్నారు.శాంతియుత పరిష్కార సాధనకు సహకరిస్తామన్నారు.ఇదిలా ఉండగా, సౌదీ అరేబియా-యెమెన్ మధ్య వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశీమంత్రిత్వశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి చెప్పారు.యెమెన్ విషయంలో ఇరాన్ తన సూత్రప్రాయ వైఖరికి కట్టుబడి ఉందని శనివారం టెహ్రాన్‌లో జరిగిన పత్రికాగోష్టిలో చెప్పారు.ఇరు పక్షాలు తమ వివాదాన్ని దౌత్యపరమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు.ఈ ఘర్షణ ముగించడానికి ఇరాన్ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని,అవసరమైతే తమకున్న అన్ని రకాల శక్తిసామర్థ్యాలను ఉపయోగించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. విదేశీజోక్యం,సైనిక పరిష్కారం,దిగ్బంధనం వంటి చర్యలు యెమెన్‌లో సమస్యల పరిష్కారానికి ఎంత మాత్రం ఉపయోగపడబోవని ఆయన అన్నారు. గడచిన 12 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలను ఆయన ప్రస్తావించారు.దాదాపు పదేళ్ళకుపైగా యెమెన్ దేశ ప్రజలు గగనతల,సముద్రతల దిగ్బంధనాలను అనుభవిస్తున్నారని,వారి రాకపోకలకు మార్గాలు మూసుకుపోయాయని, ముఖ్యంగా అమెరికా,బ్రిటన్ దేశాలు విధించిన ఈ దిగ్బంధనాన్ని అనుభవించడంలో యెమెన్ ప్రజలు పుష్కరకాలంగా ఎతో గొప్ప సహనం చూపిస్తూ వస్తున్నారన్నారు.ఈ పరిస్థితులకు తెరదించేందుకు ప్రాంతీయ దేశాలతోపాటు ముస్లిం ప్రపంచం కూడా కీలకపాత్రపోషించాలని,గంభీరమైన ప్రయత్నాలు చేయాలని కోరారు.

సౌదీ అరేబియాపై యె మెన్ ప్రజలు దాడులు చేసేలా ఇరాన్ ప్రోత్సహిస్తోందని సౌదీ విదేశాంగ శాఖాధికారి ఒకరు చేసిన ఆరోపణలను బఖాయి ఖండించారు.యెమెన్ కా ర్యకలాపాలలో ఇరాన్ పాత్ర ఉందనడాన్ని ఆయ న తోసిపుచ్చారు.యెమెన్ దళాలు తమ సొంత ప్రయోజనాలకు,సొంత అంచనాల ఆధారంగానే స్పందిస్తాయని,ఇరాన్‌తో మైత్రీబంధాన్ని అస్వాదించే ఎవరికైనా తమ గురించి బాగా తెలుస్తుందని అన్నారు.ఉద్రిక్తతలు పెరగడం ఏ ఒక్క పక్షానికీ ఉపయోగపడవన్నదే ఇరాన్ ఉద్దేశమన్నారు.

# జాతీయ రహదారులపై దసరా ట్రాఫిక్

**హైదరాబాద్ :** దసరా పండగను సొంతూళ్లలో జరుపుకునేందుకు నగరం పల్లెబాట పట్టారు. దీంతో జాతీయ రహదారులపై రద్దీ భారీగా పెరిగిపోయింది. చాలామంది కుటుంబంతో సహా సొంత వాహనాల్లో బయలుదేరారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హైదరాబాద్-విజయవాడ హైవేతో పాటు హైదరాబాద్-ముంబై, చెన్నై వైపు వెళ్లే రహదారులపై వెహికల్స్ నెమ్మదిగా సాగాయి. ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం మహన్నవమి, మంగళవారం విజయ దశమి.. పండుగ సెలవులు కావడంతో అంతా ఊళ్లకు బయలుదేరారు. కాగా, రహదారి విస్తరణ పనులు, ఫ్లై ఓవర్ పనులు సాగుతున్న హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ భారీగా పెరిగింది. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ వద్ద వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. చౌటుప్పల్‌లో ఫ్లై ఓవర్ల నిర్మాణం వల్ల వాహనాల వేగం తగ్గించాల్సి వస్తోంది. రద్దీ పెరిగిపోయి 3 కిలోమీటర్ల నుంచి వాహనాలు ఆగిపోయాయి. చౌటుప్పల్ పట్టణాన్ని దాటేందుకు 45 నిమిషాలకు పైగా సమయం పడుతోంది. అర్ధరాత్రికి ఈ సమయం మరింత పెరిగే అవకాశం ఉంది . చౌటుప్పల్ దాటినా చిట్యాల వద్ద అదే సమస్య. ఇక్కడ నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనుల వద్ద సాధారణంగానే ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతుంది. ఇప్పుడు పండుగ సీజన్ కావడంతో రద్దీ నాలుగింతలు పెరిగింది. ఇక్కడ కూడా సుమారు గంట నుంచి ట్రాఫిక్‌లో ఆగిపోయిన వాహనదారులు విజయవాడ హైవేపై పడిగాపులు కాస్తున్నారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరగడంతో 24 టోల్ బూత్‌లలో 16 విజయవాడ వైపు తెరిచి ఉంచారు.

**ట్రాఫిక్ పోలీసులపై వాహనదారులు సీరియస్**

రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి పోలీసులు ట్రాఫిక్ వేగంగా సాగేందుకు చేపట్టిన చర్యలతో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అటు హైదరాబాద్‌వరంగల్, హైదరాబాద్‌కరీంనగర్ రహదారులపైనా ఇదే పరిస్థితి. యాదాద్రి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

# కోల్‌కతాలో దుర్గామాత మంటపం వద్ద తొక్కిసలాట, 17మంది మృతి!

**కోల్‌కతా :** కోల్‌కతాలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దుర్గాదేవి మండపం వద్ద తొక్కిసలాట జరిగి 17 మంది కిపైగా మరణించినట్లు సమాచారం. ఇంకా మరో 25 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగన్ ప్రాంతంలో అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. రాత్రి ఏడున్నర గంటల తర్వాత ఒక్కసారిగా వర్షం మొదలుకావటంతో భక్తులందరూ మండపంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో తోపులాట జరిగి చాలా మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న బంగాల్ సీఎం సువేందు అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి శారద్వత్ ము ఖర్జీతోపాటు పలువురు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.

# డిజిటల్ అరెస్ట్ మోసంలో రూ.1.35 కోట్లు

**కోజికోడ్:** ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమంటూ సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడటంతో, కేరళలోని కోజికోడ్‌కు చెందిన 57 ఏళ్ల మహిళ రూ.1.35 కోట్లు కోల్పోయింది. ఆమెపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బెదిరించి, ధ్రువీకరణ కోసం డబ్బు బదిలీ చేయాలని నిందితులు కోరినట్లు పోలీస్‌లకు వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించి కోజికోడ్ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్‌లు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ ప్రకారం, కోజికోడ్‌లోని కుతిరవట్టం ప్రాంతానికి చెందిన ఆ మహిళకు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 15 మధ్య గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్‌లో వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ వచ్చాయి. ఆమె గుర్తింపు పత్రాలను ఉపయోగించి మోసపూరితంగా పొందిన ఒక సిమ్ కార్డు పలు క్రిమినల్ కేసులతో సంబంధం కలిగి ఉందని కాల్ చేసిన వ్యక్తులు ఆమెకు చెప్పారు. ఆమె పోలీసుల నిఘాలో ఉందని నిందితులు బెదిరించారు.


**హైదరాబాద్ నగరపాలక అభివృద్ధి సంస్థ, పట్టణ అటవీకరణ**
hmda Growing Global
హెచ్‌జిసిఎల్ కార్యాలయ భవనం, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032

Rc.No.10/UF/HMDA/2026 షార్ట్ టెండర్ ప్రకటన తేదీ: 17.10.2026

విషయం: హెచ్‌ఎండిఏ-పట్టణ అటవీకరణ-అభివృద్ధి మరియు హెచ్‌ఎండిఏ పరిధిలో హరితవర్ణ పనుల నిర్వహణ-రిజి.

-000-

హెచ్‌ఎండిఏ పరిధిలో అభివృద్ధి మరియు హరిత పనుల నిర్వహణకోసం ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ శాఖలు / సంస్థలలో నమోదైన లేదా గతంలో ఇటువంటి పనులు నిర్వహించిన అనుభవం ఉన్న కాంట్రాక్టర్ల నుండి హెచ్‌ఎండిఏ టెండర్లను ఆహ్వానిస్తున్నది.ఈ టెండర్లను ఇ-సేకరణ వేదిక ద్వారా సమర్పించాలి.టెండరు దాఖలు చేయడానికి 28.10.2026 ను చివరి తేదీగా నిర్ణయించడమైనది.తదుపరి వివరాలకోసం దయచేసి ఇ-సేకరణ వెబ్‌సైటు http://tender.telangana.gov.in.లో చూడగలరు.

సం/- డైరెక్టర్, పట్టణ అటవీకరణ, హెచ్‌ఎండిఏ

DIPR R.O. No. : 12164-PP/CL/ADVT/2026-27, Date: 17-10-2026

**గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ**
కార్యనిర్వాహక ఇంజనీరు, సర్కిల్-23 మరియు సర్కిల్-24
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

| NIT No. | పని పేరు | అంచనా విలువ | బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 56/EE-23&24 /RJRNZ/ GHMC/ 2026-27 | (01) పనుల సంఖ్య | రూ. 41.00 లక్షలు | డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రారంభ తేదీ:19.10.2026 సా. 5.00 గంటల నుండి, బిడ్లు స్వీకరించే చివరి తేదీ:26.10.2026 సా. 5.00 గంటల వరకు | శ్రీ బి.నరేంద్ర గౌడ్, ఇఇ, సర్కిల్-23 & సర్కిల్-24,ఆర్‌జెఎన్‌ఆర్‌జెడ్,జిహెచ్‌ఎంసి, ఫూల్‌బాగ్,హైదరాబాద్,ఫోన్ నెం. 9989930608, ఇ-మెయిల్ అడ్రస్: eec23.chandrayangutta@gmail.com |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

సం/- కార్యనిర్వహణ ఇంజనీరు, సర్కిల్-23, చాంద్రాయణగుట్ట మరియు సర్కిల్-24, జంగంమ్మెట్/ఆర్‌జెఎన్‌ఆర్‌జెడ్/ జిహెచ్‌ఎంసి

DIPR R.O. No. : 12149-PP/CL/ADVT/2026-27, Date: 17-10-2026

**గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్**

కొటేషన్ నోటీస్ నెం : GWMC / కొటేషన్ నోటీస్-03/2026, తేదీ : 16-10-2026

క్రింది పనుల కోసం ప్రతిష్టాత్మక సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి.

1) GWMC పరిధిలోని అన్ని డిపార్ట్‌మెంటల్ వాహనాలకు టైర్ల సప్లయ్ మరియు డెలివరీ కోసం కొటేషన్ నోటీసు.
2) GWMC పరిధిలో టాబ్లెట్ /ల్యాప్‌టాప్ మరియు ప్రింటర్‌ల సరఫరా మరియు డెలివరీ కోసం కొటేషన్.
3) GWMC పరిధిలోని NGO కాలనీ నుండి వడ్డేపల్లి రోడ్డు వరకు సోలార్ సెంట్రల్ లైటింగ్ సరఫరా మరియు ఇన్‌స్టాలేషన్ కొరకు కొటేషన్.
4) GWMC పరిధిలోని JNS స్టేడియంలో స్టేడియం లైటింగ్ ఏర్పాటు.
5) ట్రాక్టర్‌తో ఎయిర్ కంప్రెషర్ యొక్క సప్లయ్ డెలివరీ మరియు ఫిక్సింగ్.

సీల్ చేసిన కొటేషన్లు 22-10-2026 తేదీన సాయంత్రం 4గంటల లోపు కొరియర్ ద్వారా లేదా స్వయంగా ఈ కార్యాలయానికి చేరాలి. కాంట్రాక్ట్ లాభంతో సహా మరియు GST మినహాయించి షెడ్యూల్-A ప్రకారం రేట్లు కోట్ చేయబడతాయి.

వర్తించే చట్టాల ప్రకారం GST అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

నోట్ : మరిన్ని వివరాల కోసం @ https : // gwmc.gov.in లో చూడవచ్చు.

Sd/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్.

DIPR R.O. No. : 12099-PP/CL/ADVT/2026-27, Date: 17-10-2026

# ఫ్రాన్స్‌లో హింసాత్మకం

## మేక్రాన్ రాజీనామాకు డిమాండ్
## 272 మంది అరెస్టు
## లియాన్‌లో టూరిజం కార్యాలయం దగ్ధం



**పారిస్ :** ఫ్రాన్స్‌లో విద్యాసంస్కరణలతోపాటు విపరీతమైన ధరల పెరుగుదల,జీవన వ్యవయాలు తలకుమించినభారంగా మారాయని ఆందోళన వ్యక్తంచేస్తూ పారిస్‌సహా ఫ్రాన్స్‌లోని అనేక నగరాల్లో వేలాదిమంది ప్రజలు శనివారం వీధుల్లోకి వచ్చారు. లియోన్‌లో 20 వేల మంది ప్రదర్శకులు నిరసనన్రు. ఈ ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ప్రదర్శకులు టూరిజం కార్యాలయాన్ని దగ్ధం చేశారు. నాన్‌టెస్‌లో జరిగిన ర్యాలీలో 20 వేలమంది,రెన్నెస్‌లో జరిగిన ర్యాలీలో 10 మంది పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 272 మందిని అరెస్టు చేశారు. ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తూ ప్రదర్శన నిర్వహిస్తారని ముందస్తు అంచనాలు వేసిన పోలీసులు ఉదయం నుండే ప్రదర్శకులను అడ్డుకున్నారు. ముందస్తు అరెస్టులు చేశారు.ప్రదర్శకులు ర్యాలీ ప్రదేశానికి చేరుకోకముందుగానే వారిపై బాష్పవాయువు ప్రయోగించారు. దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేట్ మేక్రాన్ రాజీనామా చేయాలని పలుచోట్ల డిమాండ్లు వినిపిస్తున్నాయి.2027 ఏప్రిల్‌లో నిర్ణీత ప్రకారం ఫ్రాన్స్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటినుండే ప్రతిపక్షాలు తమ ప్రచారం ప్రారంభించగా,ప్రజల్లో కూడా తీవ్ర అసంతృప్తి సర్వత్రా చెలరేగేతోంది. పాఠశాల విద్యావ్యవస్థ దుర్భరస్థితిలో ఉందని,కనీస సదుపాయాలు లేవని మూడు వారాలుగా విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చేస్తున్న నిరసన ప్రదర్శనలు పదులసంఖ్యలో నగరాలకు వ్యాపించాయి. ఈ నిరసనల్లో ఫ్రాన్స్ కార్మిక సంఘాలు కూడా జత కలిశాయి.ఇప్పుడు ''పసుసు చొక్కాల ఉద్యమం''(గిలెట్స్‌జాన్)లోని కీలక వ్యక్తులు కూడా ఈ విద్యావ్యవస్థల సంస్కరణల ఉద్యమంలో చేరాలని నిర్ణయించారు. 2018లో ఈ పసుపు చొక్కాల ఉద్యమం జీవన వ్యయాలను నియంత్రించాలని కోరుతూ ఏడాదిపైగా నిరసనలు తెలియజేసింది. ఫ్రాన్స్ చరిత్రలో అతి సుదీర్ఘంగా జరిగిన ఉద్యమం ఇదే. ఈ పరిస్థితుల్లో ధరల పెరుగుదల,జీవన వ్యయాల పెనుభారానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు మొదలయ్యాయి.దీంతో దేశంలో శాంతిని కాపాడాలని అధ్యక్షుడు మేక్రాన్ పిలుపు ఇచ్చారు.ప్రజల ఆస్తులు కాపాడాలని,వారిని గౌరవించాలని కోరారు.

## తెలంగాణపై కుట్ర

**(4వ పేజీ తరువాయి)**

చంద్రబాబు లేఖలపై లేఖలు రాస్తుంటే, సిఎం రేవంత్ రెడ్డి రాజీలేమ్మ తరహా మాస్తున్నారన్నారు. పంపుల వద్దకు అఖిలపక్షాన్ని తీసుకుపోదామని, ఎన్ని గంటలు సంపులను నడిపించారు?, ఎన్ని నీళ్లు ఎత్తిపోశారని విషయాలు, ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తామన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ తెలిపారు. గోదావరి నుంచి తరలించిన నీటిని నేరుగా నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లోకి వదలకూడదని బదులుగా, బొల్లపల్లి రిజర్వాయర్‌ను వినియోగించాలని , తద్వారా 150 టిఎంసిలు నిల్వచేసుకుంటామని చంద్రబాబు రాసిన లేఖలో స్పష్టం చేశారని, ఈ లేఖ గోదావరిలో తెలంగాణ హక్కులకు మరణశాసనమని, నదుల అనుసంధానం పేరుతో తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న దుర్మార్గానికి చంద్రబాబు రాసిన లేఖనే అధికారిక దస్తావేజు అన్నారు. సమ్మక్క నుంచి నాగార్జున సాగర్ మీదుగా తీసుకువెళ్తే తెలంగాణకు నీళ్లు వస్తాయని, కరువు వస్తే ఆ నీటిని వాడుకోవచ్చని, తెలంగాణకు నీటి హక్కులు ఉంటాయన్నారు. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా నదుల అనుసంధానం జరగాలని కేంద్రం ఒప్పుకున్నదని, సరిహద్దు రాష్ట్రాలు కూడా ఒప్పుకున్నాయని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇచ్చంపల్లి కావేరీ లింకు అంశంలో తెలంగాణ రాష్ట్రానికి 968టిఎంసీలకు అనుమతి ఇవ్వాలని, తీసుకుపోయే నీళ్లలో 50 శాతం తెలంగాణకు ఇవ్వాలని, తమ నీళ్లు ఒక్క చుక్క ముట్టుకోకుండా ముందుకు వెళ్తే నదుల అనుసంధానానికి ఒప్పుకుంటామని స్పష్టం చేశామన్నారు. కానీ ప్రస్తుతం ఇచ్చంపల్లి వద్ద, పోలవరం మార్గాలని, నాగార్జున సాగర్ మీదుగా కాకుండా బొల్లపల్లి తీసుకుపోతామని చెబుతున్నారని వివరించారు. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా పోతే 2,38,236 ఎకరాలకు నీళ్లు అందుతాయని, తద్వారా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సాగు నీళ్లు వస్తాయని, ఇది అనాటి కేంద్రం ఎంఓయూలోనే స్పష్టంగా ఉన్నదని వివరించారు. ఆ ప్రతిపాదనలను మార్చితే తెలంగాణ పరిశ్రమలకు నీళ్లు, తాగు,సాగు నీటి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు రాసిన లేఖలో గోదావరి కావేరి లింకు 'విన్ విన్ సిట్యుయేషన్' అని చెబుతున్నారని, తెలంగాణకు నష్టం చేసే ఈ ప్రతిపాదన ఎలా విన్ విన్ సిట్యుయేషన్ అవుతుందని ప్రశ్నించారు.

ఇచ్చంపల్లి నుంచి లింకు ప్రాజెక్టు వెళ్తే అన్ని రాష్ట్రాలకు ఉపయోగమని, కానీ కేంద్రం చంద్రబాబు ఏం చెబితే అదే చేస్తుందా?అని మండిపడ్డారు. ఈ ప్రతిపాదన కేంద్రం ఒప్పుకుంటే తెలంగాణ జాతికి ద్రోహం చేసినట్లవుతుందని, సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. దీనిపైన బిజెపి ఎందుకు స్పందించడం లేదని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ హక్కులను కాపాడే బాధ్యత లేదా అని హరీశ్ రావు మండిపడ్డారు. దేవాదులలో 10 మోటార్లు నడిపితే చెరువులు, చెక్ డ్యాములు, రిజర్వాయర్లు నిండేవని, కరువు ఉండేదే కాదని, శ్రీశైలంలో నిల్వ నీళ్లు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం లిఫ్ట్ చేయలేదన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అభిశంసించేవరకు పోరు!

**(4వ పేజీ తరువాయి)**

ఆగబోదన్నారు. ప్రధాని మోదీ, సిఈసి జ్ఞానేశ్ కుమార్ కలిసి ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఓటింగ్ వ్యవస్థలో గందరగోళానికి కారణమైన సిఈసిని అభిశంసించాలని డిమాండ్ చేశారు. మర్రి శ్రీమాన్ మాట్లాడుతూ ఎన్నికల పారదర్శకత, స్వతంత్రతను దెబ్బతీసే చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన ఉద్యమాలను బలోపేతం చేస్తామని తెలిపారు. నిరుద్యోగం, రైతులు, కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని విమర్శించారు. నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, సిఈసిని అభిశంసించే వరకు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివ కుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు వంశీ వర్ధన్ రెడ్డి, లెనిన్, ముదిగొండ మురళి కృష్ణ, నెల్లి సత్య, బలుముల



ప్రేమ్ కుమార్ ,రాష్ట్ర నాయకులు షేక్ మహమూద్, కె. కళ్యాణ్, భగతసింగ్, మహేష్, మధుకర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్, ఎండీ అన్వర్, అనిల్, హరీష్, జోసెఫ్ భాను, అరుణ్, ఆకాష్, కృష్ణ, వెంకటేష్, రఘు, రామ్ చరణ్, చిరంజీవి, ప్రభాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరంగా మారిందా?

**(4వ పేజీ తరువాయి)**

మారింది. కానీ, అది ఇక ప్రాథమిక హక్కు కాదు' అని కపిల్ సిబల్ ఒక ఆన్‌లైన్ విలేకరుల సమావేశంలో మండిపడ్డారు.జంతర్ మంతర్‌ను నిరసన స్థలం జాబితా నుంచి తొలగించాలన్న నిర్ణయాన్ని ఆయన గట్టిగా ప్రశ్నించారు. ప్రజలు ఇప్పుడు రామ్‌లీలా మైదాన్‌లో నిరసనలు చేపట్టవచ్చని, అయితే అక్కడ జరుగుతున్న దసరా ఉత్సవాల కారణంగా ప్రదర్శనలు నిర్వహించడం అసాధ్యమని స్పష్టంచేశారు. 'నాకు నిరసన తెలిపే స్థలం ఉండగా నేను రామ్‌లీలా మైదాన్‌కు ఎందుకు వెళ్ళాలి? మీరు దానిని ఎందుకు రద్దు చేశారు' అని కపిల్ సిబల్ ప్రశ్నించారు. ఎటువంటి వివరణ లేకుండా రాళ్లతో కూడిన ట్రక్కును బయటి వ్యక్తుల చర్యలలోనే అక్కడకు తీసుకువచ్చారని, అందువల్లే అంతకుముందు జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో హింస చెలరేగిందని కపిల్ సిబల్ ఆరోపించారు. గుర్తు తెలియని వ్యక్తులు, సాధారణ దుస్తుల్లో ఉన్న వ్యక్తులు హింసకు పాల్పడ్డారని, నిరసనకారులను ఈడ్చేసి లాఠీ ఛార్జి చేశారని, మహిళలపై దాడి చేశారని కూడా సిబల్ తెలిపారు. నిరసనల సమయంలో మెట్రో సర్వీసులను నిలిపివేయడం, ఢిల్లీలోకి రైళ్లు ప్రవేశించకుండా ఆంక్షలను విధించడం వంటి రవాణా సేవలపై పరిమితులు విధించారని కపిల్ సిబల్ ఆరోపించారు. ఇతర దేశాల ఉదాహరణలను ఎంపి కపిల్ సిబల్ ఈ సందర్భంగా ఉటంకించారు. న్యూయార్క్, లండన్, పారిస్ వంటి నగరాలను తమ కేంద్రాలలో ముఖ్యమైన ప్రభుత్వ సంస్థల సమీపంలో ప్రజలు నిరసన ప్రదర్శనలు చేసేందుకు నిర్దేశిత స్థలాలను కేటాయించాయని ఆయన వివరించారు. 'న్యూయార్క్ నగరంలో, మీరు యూనియన్ స్క్వేర్ లేదా గ్రీన్‌విచ్ విలేజ్‌లో నిరసన తెలియజేయవచ్చు. ఇది నగరం మధ్యలో ఉంటుంది. ఒకవేళ మీరు లండన్‌లో పార్లమెంట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలనుకుంటే, పార్లమెంట్ పక్కనే ఉన్న పార్లమెంట్ స్క్వేర్ , హైడ్ పార్క్‌లోని స్పీకర్ కార్నర్, ట్రాఫల్గర్ స్క్వేర్, లేదా వైట్ హాల్‌లోని డౌనింగ్ స్ట్రీట్ బయట వంటి ప్రదేశాలు ఉన్నాయి. ఫ్రాన్స్‌లో, పారిస్ నగర కేంద్రంలోని అనేక ప్రదేశాలలో, బాస్టిల్, కాంకోర్డ్, ట్రొకాడెరో ఉన్నాయి. ఇవన్నీ పారిస్ నగర కేంద్రంలోనే ఉన్నాయి' అని కపిల్ సిబల్ చెప్పారు. భారతదేశం ఎందుకు మినహాయింపుగా ఉండాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం విదేశాలలో ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహిస్తూ, స్వదేశంలో, భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేస్తోందని కపిల్ సిబల్ ఆరోపించారు. 'మనం విశ్వ గురువులం అని, మన ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని మీరు చెబుతారు. దేశం వెలుపల మీరు వైవిధ్యం, వాక్ స్వాతంత్ర్యం గురించి మాట్లాడతారు. కానీ దేశంలోపల వాటిని అణిచివేస్తారు' అని ఆయన మోదీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'ఈ ప్రెషర్ కుక్కర్ ఏదో ఒక రోజు పేలిపోతుంది. దానికి పూర్తిగా మీరే కారణం అవుతారు' అని కపిల్ సిబల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హోర్ముజ్‌లో మరో సూపర్ ట్యాంకర్ ధ్వంసం



**టెహ్రాన్ :** హోర్ముజ్ జల సంధిలో తమ కళ్ళుగప్పి అడ్డదారిలో వెళుతున్న మరో సూపర్ ట్యాంకర్ సముద్ర మందుపాతరను ఢీకొని ధ్వంసమైందని,మంటల్లో దగ్ధమైపోయిందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ శనివారం ప్రకటించింది. 20లక్షల బ్యారెళ్ళకుపైగా చమురు లోడుతో ఈ సూపర్ ట్యాంకర్ ప్రయాణం చేస్తోందని, ఐఆర్‌జిసి దళాలతో అనుసంధానం పెట్టుకోకుండా,వారి సహాయం, సలహాలు పాటించకుండా అడ్డదారిలో ఈ సూపర్ ట్యాంకర్ జలసంధి దాటి వెళ్ళిపోవాలని ప్రయత్నం చేసిందని,చివరకు మందుపాతరను ఢీకొని మంటల్లో దగ్ధమైపోయిందని ఐఆర్‌జిసి ప్రకటించింది. తమ నిబంధనలను ఉల్లంఘించి నౌకలు వెళ్ళకూడదని మరోసారి వాణిజ్య నౌకలకు హెచ్చరించింది. అమెరికా నౌకాదళం మాటలు విని అడ్డదారిలో ప్రయాణం చేసే తీవ్ర నష్టం కలుగుతుందని,తగిన మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని పేర్కొంది. జలసంధి పూర్తిగా ఐఆర్‌జిసి దళాల అధీనంలో ఉందని,తమను కాదని ఎవ్వరూ ఎలాంటి కార్యకలాపాలు చేయలేరని స్పష్టం చేసింది.

## ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**(4వ పేజీ తరువాయి)**

నగరాన్ని భారతీయ సినిమా రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. యువ దర్శకుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ నిర్వహించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మూడు గంటల సినిమాలో చెప్పగలిగే కథను కేవలం రెండు, మూడు నిమిషాల నిడివి ఉన్న షార్ట్‌ఫిల్మ్‌లో చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎవరు గొప్ప దర్శకులుగా ఎదుగుతారో ఇప్పుడే చెప్పలేమని, అందరూ తమ సృజనాత్మకతను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

యువ దర్శకులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్‌ఫిల్మ్‌లు, పాటలు, జానపద గీతాలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, వ్యాసాలు తదితర విభాగాల్లో మొత్తం 29 అవార్డులతో యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. యువత రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌లను వీక్షించి, ప్రతిభావంతులను మరింతగా ప్రోత్సహించే అవకాశాలను పరిశీలిస్తానని తెలిపారు.

**వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

సినిమా వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించే సాధనంగా మారాలని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షపాతంలో మార్పులు ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంలో యువ దర్శకులు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే కథలతో, ఆకట్టుకునే దృశ్యాలతో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి ప్రకృతి పరిరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ సమతుల్యతపై చైతన్యం కల్పించవచ్చన్నారు. ఒక చిన్న గ్రామంలో జరిగే సంఘటన ఆధారంగా రూపొందించిన లఘు చిత్రం కూడా నేటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలదని చెప్పారు. యువ దర్శకుల చేతుల్లో సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భవిష్యత్తులో నీటి లభ్యత కీలక సమస్యగా మారే ప్రమాదం ఉందని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆహార ధాన్యాల లభ్యతతో పోలిస్తే తాగునీటి నిల్వలు, వాటి సంరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి ఆవిరి పెరుగుదల వంటి అంశాలు భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడిని పెంచవచ్చని పేర్కొన్నారు. మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా ఎలా కాపాడుకోవాలి, వర్షపు నీటిని ఎలా ఒడిసిపట్టాలి, ప్రకృతిని ఎలా పరిరక్షించాలి వంటి అంశాలను కథాంశాలుగా తీసుకొని షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించాలని యువ దర్శకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందించడంలో కళాకారులు, కథానాయకులు, ఫిలిం మేకర్లు కీలక పాత్ర పోషించగలరని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించే కథాంశాలను కూడా యువ దర్శకులు ఎంచుకోవాలని సూచించారు. ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే సందేశాలను సృజనాత్మకంగా అందిస్తే షార్ట్‌ఫిల్మ్‌లు సామాజిక మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు.

**కళలు, సృజనాత్మకతకు ప్రభుత్వ ప్రోత్సాహం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళలు, సృజనాత్మకత పట్ల ఆసక్తి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఫైన్ ఆరట్స్ కళాశాలలో చదువుకున్న నేపథ్యంలో కళారంగంలోని ప్రతిభను ప్రోత్సహించే ప్రయత్నాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే దర్శకులు, కళాకారులు ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డీ సి చైర్మన్ దిల్ రాజు, జూబిలీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద్ రెడ్డి , సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, గాయని విమలక్క, జ్యూరీ చైర్మన్ ,సినీ దర్శకుడు హరీష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## షరతులతో బెయిలు

**(4వ పేజీ తరువాయి)**

నిర్వహించడంకోసం పోలీస్ స్టేషన్ చుట్టూ, ఆ వెలుపల భద్రతను కట్టుదిట్టం చేశారు. శుక్రవారం నాడు కన్నాట్ ప్లేస్‌లో లెహ్రా దో తిరంగా మార్చ్‌కు వెళ్ళేముందుగా, ఇంట్లోంచి బయటకు రాగానే దీప్కేకు పోలీసులు రెండు నోటీసులు జారీ చేశారు. ముందస్తు జాగ్రత్తగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇరవైమందికిపైగా పోలీసులు ఝూండేవాలన్‌లోని ఆయన నివాసం వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ముందుగానే మోహరించి అదుపులోకి తీసుకున్నారు.ప్రదర్శనలో, ఊరేగింపులో, లేదా ర్యాలీలో పాల్గొనకూడదని హెచ్చరిస్తూ మొదటి నోటీసు ఆయనకు జారీ చేశారు. రెండో నోటీసును ప్రత్యేక కార్యనిర్వాహక మెజిస్ట్రేటు జారీ చేశారు. దీప్కేపై విధించిన శాంతి ఒప్పంద నిబంధనలు ఆయనకు తెలియజేస్తూ రెండో నోటీసు ఇచ్చారు. దీప్కేతోపాటు సిజెపి నాయకులు సౌరవ్‌దాస్, అశుతోశ్ రంకాకు కూడా ఈ నోటీసు జారీ చేశారు. ముందు జాగ్రత్తగా ఈ ముగ్గురినీ అదుపులోకి తీసుకున్న తర్వాత కోర్టు ఎదుట హాజరుపరిచారు. శాంతిని కాపాడాలని, ఏడాదిపాటు సత్ప్రవర్తనతో వ్యవహరించాలని ఈ రెండవ నోటీసులో వారికి తెలియజేశారు. అక్టోబరు పదో తేదీన దీప్కే, సౌరవ్‌దాస్, రంకాలను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. రూ.50,000లు వంతున ముగ్గురూ పూచీకత్తు చెల్లించిన తరా3్వత బాండుపై సంతకాలు చేయించుకుని విడుదల చేశారు. శుక్రవారంనాడు మొత్తం 150 మంది కంటే ఎక్కువమందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. నిషేధ ఆజ్ఞలు ఉల్లంఘించారని ఆరోపిస్తూ వారిపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

**సర్ నిలిపేసి,జ్ఞానేశ్ రాజీనామా చేయాలి : నేహాబోరా డిమాండ్**

ఇదిలా ఉండగా అఖిలభారత విద్యార్థి సంఘం(ఎఐఎస్ఎ) అధ్యక్షురాలు నేహాబోరాను శనివారం ఉదయం పోలీసులు విడుదల చేశారు. ఆ సమయంలోనే అభిజిత్ దీప్కేను ప్రత్యేక కార్యనిర్వహణా మెజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు.వారిద్దరినీ ముందస్తగా అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల అదుపులోంచి విడుదలైన తర్వాత నేహాబోరా ఢిల్లీ పోలీసులపై పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అక్రమంగా తమను నిర్బంధిస్తోందన్నారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు.పోలీసులు తనను మండీహౌస్ వద్ద నిర్బంధించారని,రాత్రంతా నిర్బంధంలోనే ఉంచారని,ఉదయం ఐదు గంటలవరకూ నిర్బంధంలోనే ఉన్నానని అన్నారు.ఎందుకు మమ్మల్ని ఈ విధంగా అక్రమంగా నిర్బంధిస్తున్నారు? అని ఆమె ప్రశ్నించారు.చాలా కాలంగా ఈ దేశంలో ఇలాంటి నిర్బంధాలు జరుగుతున్నాయని ఈ ఉద్యమం ద్వారా ఈనాడు చాలా స్పష్టంగా తెలిసిందని,ఈ విషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు.ఓటర్ల తొలగింపులు కొనసాగినంత కాలం ఈ విధంగా ఉద్యమం జరుగుతూనే ఉంటుందని ఉద్ఘాటించారు.అభిజిత్ దీప్కేసహా అదుపులోకి తీసుకున్న ప్రదర్శకులందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బిజెపి నుండి జ్ఞానేశ్ కుమార్ వరకూ అందరూ తమ అహంకారాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు.జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి, ఆయనపై విచారణ జరపాలి,ఆయనను జైలుకు పంపాలి,అప్పుడే ప్రజలు ఊపిరి పీల్చుకుంటారు అన్నారు. నేహాబోరాను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత ఐదు గంటలపాటు అటూ ఇటూ అనేక ప్రాంతాలలో తిప్పారని, ఆ తర్వాత ఆర్.కె.పురం పోలీస్ స్టేషన్‌కు తీకువెళ్ళారని ఐసా వర్గాలు ఆరోపించాయి.ఆమె తరపు న్యాయవాదులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళినప్పటికీ ఆమెను వారిని కలవనివ్వలేదు.కొద్దిరోజులుగా ఆమె ఆరోగ్యం బాగాలేనప్పటికీ మందులుకూడా తీసుకోనివ్వలేదని ఐసా ఆరోపించింది.

**న్యాయ చిక్కుల్లో ధ్రువ్ రాఠీ**

ప్రముఖ యూట్యూబ్ ధ్రువ్ రాఠీ న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. 2018 నాటి పరువు నష్టం కేసులో ఆయనకు ఢిల్లీ కోర్టు బెయిలబుల్ వారంట్లు జారీ చేసింది. గత ఏడేళ్లుగా విదేశాల్లో ఉంటున్న ఆయన తాజాగా నిరసనల్లో పాల్గొనేందుకు ఢిల్లీకి రావడాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు చర్యలు చేపట్టింది. ధ్రువ్ రాఠీ తన యూట్యూబ్ ఛానల్‌లో పెట్టిన వీడియోపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ ఐటీ సెల్ సభ్యుడు వికాస్ పాండే 2018లో పెట్టిన పరువు నష్టం కేసులో జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ రాహుల్ జైన్ వారెంట్లు జారీ చేశారు. కాగా, 2019 జులైలోనే ధ్రువ్‌కు సమన్లు ఇచ్చినట్లు కోర్టు పేర్కొంది.

**ఉల్లంఘన పేరుతో అనేక ఎఫ్ఐఆర్‌లు**

కన్నాట్‌ప్లేస్‌లో శుక్రవారంనాడు లెహ్రాదో త్రివర్ణ ప్రదర్శనకు ముందుగా నిరసనకారులు నిషేధాజ్ఞలను ఉల్లంఘించారన్న పేరుతో ఢిల్లీ పోలీసులు ప్రదర్శకులపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.అనేకసార్లు హెచ్చరికలు చేసినప్పటికీ ప్రదర్శకులు అక్కడినుండి వెళ్ళిపోలేదని,దీంతో తాము చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టులు చేసి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని పోలీసులు శనివారం చెప్పారు. భారతీయ నాగరిక్ సురక్షిత్ సంహిత లోని సెక్షన్ 163 కింద ఈ నిషేధ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ వందలమంది సిజెపి మద్దతుదారులు,విద్యార్థులు వరుసగా కన్నాట్‌ప్లేస్‌లో మెరుపు ప్రదర్శనలకు పాల్పడ్డారని చెప్పారు. శుక్రవారంనాడు ఈ ప్రాంతంలో భారీఎత్తున పోలీసులను మోహరించారు.

**సిజెపి నేతలకు తీహార్ జైలులో ప్రత్యేక గదులు**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎలాంటి అనుమతి లేకుండా ప్రవేశించారనే ఆరోపణలతో అరెస్టయిన కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నేతలు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ను తీహార్ జైలులో ప్రత్యేక హైసెక్యూరిటీ వార్డుల్లో వేర్వేరుగా ఉంచినట్లు అధికారులు వెల్లడించారు.

జైలు రికార్డుల ప్రకారం అశుతోశ్ రాంకా ఖైదీ నంబర్ 1784 కాగా, సౌరవ్ దాస్ ఖైదీ నంబర్ 3752. మొదట వీరిద్దరినీ జైలు నంబర్ 2లోనే ఉంచారు. ఆ తర్వాత అశుతోశ్ రాంకాను జైలు నంబర్ 4కి మార్చారు. ప్రస్తుతం సౌరవ్ దాస్ జైలు నంబర్ 2లోని వార్డ్ నంబర్ 3లో ఉండగా, రాంకా జైలు నంబర్ 4లోని వార్డ్ నంబర్ 15లో ఉన్నారు.

## ఐటి టవర్స్! (4వ పేజీ తరువాయి)

నిర్వహించారు. అనంతరం రథాన్ని ముందుకు లాగి ప్రారంభించారు. మాడ వీధుల్లో ఊరేగింపునకు సిద్ధమైన అమ్మవారి రథం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు.అనంతరం ప్రముఖ శైవక్షేత్రమైన వేయిస్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద కూడా పూజల్లో పాల్గొన్నారు. వరంగల్ నగరం చారిత్రక కట్టడాలు, ప్రాచీన ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయమని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత వారసత్వ సంపదను కాపాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు వరంగల్, హనుమకొండ నగరాల్లో ఐటీ టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అధికారులు, ప్రధాన అర్చకులు, పురోహితులు మంత్రికి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు.

## కరువు పరిస్థితులు

**(4వ పేజీ తరువాయి)**

నిర్వహించనున్నట్లు తెలిపారు. సూక్ష్మ సేద్యం, మధ్యంతర పంటల విత్తనాల కోసం ప్రత్యేక అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు సహా అన్ని ప్రధాన పంటలను కనీస మద్దతు ధరకు 100 శాతం కొనుగోలు చేయాలని, ధరల మద్దతు పథకం కింద 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. యూరియా అధిక వినియోగంతో నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్న మంత్రి.. రైతులపై భారం పడకుండా ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు విబిజిరామ్‌జి పథకం నిధులు పెంచాలని, ఫామ్ పాండ్ల నిర్మాణం, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రైతులకు అవగాహన కార్యక్రమాలతో పాటు ఆర్థిక సహాయం, పంటలకు మార్కెట్‌లో కొనుగోలు భరోసా కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు.

## ఆంక్షలు విధించలేం (4వ పేజీ తరువాయి)

హక్కు ఉంటుందని సుప్రీం కోర్టు తెలిపింది. ఇంటర్నెట్‌ను సజనాత్మక వ్యక్తీకరణ, సమాచార మార్పిడికి మార్కెట్‌గా అభివర్ణించింది. అందువల్ల ఇంటర్నెట్ సదుపాయాన్ని పూర్తిగా నిరాకరించడం సమంజసం కాదని తేల్చిచెప్పింది. అయితే, ఆన్‌లైన్ లైంగిక వేధింపుల నుంచి చిన్నారులను రక్షించడానికి సోషల్ మీడియా వేదికల్లో లైంగిక వేధింపుల కంటెంట్ తొలగింపుపై కఠిన నిబంధనలు అమలు చేయాలని కేంద్రానికి సూచించింది. 'చాలా మంది పిల్లలకు, ముఖ్యంగా మారువల ప్రాంతాల వారికి ఇంటర్నెట్ ముఖ్యమైన సమాచార వనరుగా ఉపయోగపడుతోంది. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి, ఇంటి నుంచే అనేక విషయాలు నేర్చుకోవడానికి ఆన్‌లైన్ వేదికలు సహాయపడతాయి. సోషల్ మీడియా సంస్థలు హానికరమైన కంటెంట్‌ను గుర్తించి దానిని తొలగించకపోవడం వల్ల ప్రస్తుతం ఇంటర్నెట్ పిల్లలకు ప్రమాదకరంగా మారింది.

ఆ కారణాన్ని చూపి చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం పొరపాటే అవుతుంది. చిన్నారుల ఖాతాలు భద్రంగా ఉండడం కోసం యాప్‌లు ప్రత్యేకంగా 'చైల్డ్ మోడ్'ను ప్రవేశపెడితే బాగుంటుంది. బాలలకు సంబంధించిన లైంగిక వేధింపుల కంటెంట్‌ను సోషల్ మీడియా యాప్‌ల నుంచి తొలగించడానికి కేంద్రం చర్యలు తీసుకోవాలి' అని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## భారత్‌కు స్వేచ్ఛ

**(4వ పేజీ తరువాయి)**

రష్యా చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛ భారత్‌కు లభించింది. ఇజ్రాయిల్ సాయాన్ని సౌదీ తీసుకోవాలి: హౌతీల దాడులతో ఇజ్రాయిల్ సాయాన్ని సౌదీ అరేబియా స్వీకరించాలని ట్రంప్ సూచించారు. ఇజ్రాయిల్‌తో పాటు అరబ్ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరిచేందుకు కుదిరిన ఒప్పందాల శ్రేణి అబ్రహం అకార్డ్స్ (2020) కార్యాచరణలో సౌదీ చేరే అవకాశం ఉందన్నారు. తమ సహాయం అడగని పశ్చిమాసియా దేశాలు దాదాపుగా లేవని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా చెప్పుకున్నారు. సౌదీపై హౌతీల దాడుల్లో తమ ప్రమేయం లేదని, రియాద్‌తో హౌతీల సంధ్య కోసం సహకరించేందుకు సిద్ధమని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ ఒక ప్రకటన చేశారు.

**డెమోక్రాట్లు గెలిస్తే మళ్లీ మాంద్యమే:** మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిస్తే 1929 తరహా మాంద్యం తప్పబోదని ట్రంప్ ఓ వీడియోను పోస్టు పెట్టారు. చట్టసభల్లో రిపబ్లికన్లు మెజారిటీ సాధిస్తే ప్రతి వయోజనుడికి ఐదు వేల డాలర్లు ఇస్తామని ప్రకటించారు.

**రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగించాలి:**
రష్యాఉక్రెయిన్ యుద్ధానికి తెరబడాల్సిందేనని ట్రంప్ అన్నారు. ఆ ఉద్దేశం రెండు దేశాల అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, వొదొమిర్ జెలెన్‌స్కీకు ఉన్నట్లు తెలిపారు. యుద్ధానికి సంబంధించిన సమగ్ర సమాచారం తన వద్ద ఉన్నదని, అవసరమైనప్పుడు బయటపెడతానని చెప్పారు. ప్రస్తుతానికి యుద్ధం ముగియడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు వెల్లడించారు. జెలెన్‌స్కీ సముఖంగా లేకపోవడంతోనే యుద్ధం ఇంకా కొనసాగుతోందని, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు ఆయన సమర్థుడు కాదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌కు కొత్త అధ్యక్షుడి అవసరం ఎంతైనా ఉందన్నారు.

**నియమించిన ఐదు రోజుల్లోనే ప్రెస్ సెక్రటరీ తొలగింపు**

నియమించిన ఐదు రోజుల్లో శ్వేతసౌధంలో ప్రెస్ సెక్రటరీ కేటీ జకారియాను ట్రంప్ సర్కారు తొలగించింది. జకారియా పనితీరుపై విమర్శలు రావడమే కాకుండా ఆమె విద్యార్హతపై ప్రశ్నలు వచ్చాయి. దీంతో ఆమెపై వేటు పడింది. ఆమె ఈనెల 12న శ్వేతసౌధ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. జకారియా ఓ మీడియా సమావేశంలో మాట్లాడారు. విలేకరుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి తడబడ్డారు. దీంతో సమావేశం 15 నిమిషాల్లో ముగిసింది. ఫలితంగా జకారియా పనితీరుపై విమర్శలు వచ్చాయి. ఆమె న్యాయవాదిగా పనిచేశానని చెప్పడం కూడా విమర్శలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో పదవిలో కొనసాగాలా? లేదా అనేది జకారియానే నిర్ణయించుకోవాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఇలా జరిగిన కొన్ని గంటలకే ఆమెను పదవి నుంచి తొలగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## కిడ్నాప్ ముఠా గుట్టురట్టు

### 10 మంది నిందితులు అరెస్ట్



**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ:** వ్యాపారిని కిడ్నాప్ చేసి రూ. 1.30 కోట్ల పరిహారం వసూలు చేసిన తీవ్ర సంచలనాత్మక కేసులో 10 మంది సభ్యుల ముఠాను చిక్కడపల్లి పోలీసులు, సికింద్రాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.1,07 కోట్లు, 118.26 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 వాహనాలు (3 కార్లు, 2 ద్విచక్రవాహనాలు), 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుల్లో పలువురికి గతంలో కిడ్నాప్, దోపిడీ, చీటింగ్ వంటి తీవ్రమైన నేర చరిత్ర ఉంది. సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి, టాస్క్‌ఫోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్, అడిషనల్ డిసిపి జె.నరసయ్య, చిక్కడ్పల్లి ఎసిపి జి.రణవీర్‌రెడ్డి పర్యవేక్షణలో చిక్కడ్పల్లి సీఐ ఎల్.మధుబాబు, టాస్క్‌ఫోర్స్ సిఐ రాజశేఖర్, కాచిగూడ డిఐ రాఘవేంద్ర, చిక్కడ్‌పల్లి డిఎస్ఐ కరీం, వారి సిబ్బంది ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు కోత్వాల్ సజ్జనార్ అభినందించి పురస్కారాలు ప్రకటించారు.













## వీడిన దోపిడీ కేసు మిస్టరీ



**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ :** సంచలనం సృష్టించిన రూ.25 లక్షల దోపిడీ కేసును నాంపల్లి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నేరానికి సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా, వారి వద్ద నుంచి రూ. 11,50,000 నగదు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సంచలనాత్మక దోపిడీ కేసును స్వల్ప వ్యవధిలోనే ఛేదించి, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడమే కాకుండా రూ.11.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్న నాంపల్లి సిఐ, ఎస్ఐ, క్రైమ్ టీమ్ సిబ్బందిని ఖైరతాబాద్ జోన్ డీసిపి ప్రత్యేకంగా అభినందించారు.

































# ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
















































## చెడుపై మంచి ఎప్పుడూ గెలుస్తుంది: సిజెఐ సూర్యకాంత్



**బెంగళూరు:** నివర్సిటీ పవిత్రతను దెబ్బతీ సేందుకు, విద్యార్థుల భవిష్యత్తుపై నీళ్లు చల్లేందుకు బయటి శక్తులు తెరవెనుక ప్రయత్నాలు చేశాయని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఎంత మంది అడ్డుకోవాలని చూసినా చివరకు చెడుపై మంచి గెలుస్తుందని, నిజాయతీ పరులదే అంతిమ విజయమని వ్యాఖ్యానించారు. శనివారం జరిగిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా నివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐ) 34వ స్నాతకోత్సవంలో జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ కొత్తగా పట్టాలు అందుకుంటున్న యువ న్యాయవాదులు కేవలం చట్టాలను చదవడమే కాకుండా, విభిన్న అభిప్రాయాలను గౌరవించే తత్త్వాన్ని, మేధో స్వతంత్రతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అవతలి వారి వాదన వినకుండా తొందరపడి ఎలాంటి నిర్ణయాలకు రావద్దని హితవు పలికారు. ఈ ఏడాది ఆగస్టులో జరగాల్సిన ఎన్ఎల్ఎస్ఐ స్నాతకోత్సవం నిర్వహణపై తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. ముఖ్య అతిథిగా జస్టిస్ సూర్యకాంత్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మానన్ కుమార్ మిశ్రాను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్ఎల్ఎస్ఐ విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, పూర్వ విద్యార్థులు బహిరంగ లేఖ విడుదల చేశారు. గతంలో హైదరాబాద్‌లోని నల్సార్ నివర్సిటీ విద్యార్థులు తమ క్యాంపస్‌ను సందర్శించనున్న సిజెఐ పర్యటనను వ్యతిరేకించారు. దీనిపై స్పందించిన బిసిఐ... నల్సార్‌కు చెందిన 2026 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు ఎలాంటి న్యాయవాద వత్తి నమోదు (ఎన్‌రోల్‌మెంట్) చేసుకోకుండా నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ఆ ఉత్తర్వులను బిసిఐ వెనక్కి తీసుకుంది. విద్యార్థుల భావప్రకటన స్వేచ్ఛను అణచివేసేలా బీసీఐ వ్యవహరించిన తీరును, దానికి నాయకత్వం వహించిన బిసిఐ చైర్మన్‌ను ఎన్ఎల్ఎస్ఐ విద్యార్థులు తప్పుబట్టారు. అలాంటి వ్యక్తులను నివర్సిటీ స్నాత కోత్సవానికి ఆహ్వానించి విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయడం తమను అవమానించడమేనని వాదించారు.

విద్యార్థుల నుంచి వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత, నిరసనల కారణంగా ఆగస్టు చివరి వారంలో జరగాల్సిన ఈ స్నాతకోత్సవం అప్పట్లో రద్దయింది. విద్యార్థులకు డిగ్రీలను నేరుగా హాజరుకాకుండా అందజేస్తామని నివర్సిటీ తెలిపింది. అయితే అన్ని అడ్డంకులను దాటుకుని తాజాగా ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

### మమ్మల్ని బెదిరించగలరు...

## మా గొంతు నొక్కేయలేరు

**నిరసనకారులకు లైంగిక వేధింపులపై ఆగ్రహం**
**ఢిల్లీ పోలీస్ కేంద్ర కార్యాలయానికి కదం తొక్కిన మహిళలు**




**న్యూఢిల్లీ:** 'మమ్మల్ని బెదిరించగలరుగానీ మా గొంతు నొక్కేయలేరు' అంటూ ఢిల్లీ పోలీసుల తీరుపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఢిల్లీలో చేపట్టిన ఆందోళనల్లో పాల్గొన్న మహిళలు, ట్రాన్స్‌జెండర్లను పోలీసులు లైంగికంగా వేధించారని, అలాంటి సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ఢిల్లీ పోలీసుల కేంద్ర కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. మహిళా సంఘాలైన ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐపీడబ్ల్యూఏ, ఏఐఎంఎస్ఎస్, అలీఫా, ఏఐసీసీడబ్ల్యూడబ్ల్యూతో పాటు ప్రగతిశీల్ మహిళా సంఘటన్, పురోగమి మహిళా సంఘటన్ అధ్వర్యంలో ఈ మార్చ్ జరిగింది. అన్ని రకాల వేధింపులు, అణచివేతల నుంచి మహిళలు స్వేచ్ఛ/స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తున్నారు' అన్న బ్యానర్లను నిరసనకారులు ప్రదర్శించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్లపై పోలీసుల హింస, అణచివేతను తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. స్థానిక గురుద్వారా బంగ్లా సాహిబ్ నుంచి మహిళల ప్రదర్శన ప్రారంభమైంది. ఢిల్లీ పోలీసుల కేంద్ర కార్యాలయానికి చేరుకున్న మహిళలు... అక్కడ అదనపు డిసిపి జగదీప్ సింగ్‌ను కలిశారు. తమ వినతిపత్రం అందజేశారు. మహిళా నిరసనకారులతో అనుచితంగా ప్రవర్తించిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులు జరిగాయన్నది ఆరోపణ మాత్రమే కాదని ఇందుకు వీడియోఫొటో సాక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. జులై 20 నుంచి అక్టోబరు 2 వరకు పరిణామాల వీడియోలు, ఫొటోలతో పాటు ప్రత్యక్ష సాక్షులు, బాధితుల వాంగ్మూలాలు ఉన్నట్లు వెల్లడించారు. ఓ యువ మహిళా జర్నలిస్టును ఏసిపి స్థాయి అధికారి అసభ్యంగా తాకగా, ఆమె ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే, నిర్బంధించడమే కాకుండా ఆమెతో పాటు ఇతరులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారని మహిళా నేతలు మండిపడ్డారు.

## 'రామరాజ్యం' ఆదర్శం ఏమైంది?

**లద్దాఖ్ ప్రజలకు బిజెపి దగా: వాంగ్‌చుక్**



**న్యూఢిల్లీ:** 'మనం ఎలాంటి రామరాజ్యం గురించి మాట్లాడుకుంటున్నాం?' అని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రశ్నించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు, లద్దాఖ్ నాయకులకు మధ్య జరిగిన చర్చలు ఎటువంటి పురోగతి లేకుండా ముగిసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లద్దాఖ్ ప్రజలకు ఇచ్చిన హామీ నుంచి కేంద్రం వెనక్కి తగ్గిందని ఆరోపించారు. లద్దాఖ్ ప్రజలు తీవ్ర విచారం, ఆశ్చర్యం, ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్న వాంగ్‌చుక్, 'రామరాజ్యం' అనే ఆదర్శం ఏమైందని ప్రశ్నించారు. 'ప్రాణం పోయినా సరే, ఇచ్చిన మాట తప్పకూడదు' అనేదే కదా రామరాజ్యంలోని ప్రధాన సూత్రం! అని అన్నారు. 'నిన్న మేము దిగ్భ్రాంతికి గురయ్యాము. మా మధ్య చిన్నపాటి భేదాభిప్రాయాలు ఉండవచ్చని అనుకున్నాం. కానీ అవి చాలా పెద్దవిగా ఉన్నాయి. వారు (కేంద్రం) మళ్లీ మాట తప్పారు' అని వాంగ్‌చుక్ శనివారం ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. 'అసెంబ్లీ చాలా పరిమిత అధికారాలతో ఉంటుందని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా దాని పరిధిలోకి రారని వారు చెప్పారు. అంతేకాదు, ఆర్టికల్ 371 కింద కల్పిస్తామన్న హామీల నుంచి కూడా వారు వెనక్కి తగ్గారు' అని అన్నారు. ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న వాంగ్‌చుక్, గతంలో జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద ఆరు నెలల పాటు జైలు శిక్ష కూడా అనుభవించారు. ఆరవ షెడ్యూల్‌కు బదులుగా... ఆర్టికల్ 371 కింద ప్రత్యేక రక్షణలు కల్పిస్తామన్న కేంద్రం ప్రతిపాదనకు తాము అంగీకరించామని ఆయన తెలిపారు. 'ఆ చర్చల్లో భాగంగా లద్దాక్‌కు ప్రత్యేక శాసన సభను కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అందిస్తామని, ఈ శాసన సభ పరిధిలోకి ప్రధాన కార్యదర్శితో సహా మొత్తం అధికార యంత్రాంగం వస్తుందని హామీ ఇచ్చారు. అలాగే ఆరవ షెడ్యూల్‌కు బదులుగా ఆర్టికల్ 371 కింద రక్షణలు కల్పిస్తామని చెప్పారు. అందువల్ల మేము మే నెలలో జరిగిన ఆ చర్చల తర్వాత, నిన్నటి సమావేశం మాకు చాలా ముఖ్యమైనది' అని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. చర్చలు విఫలమవడంపై మాట్లాడుతూ 'మనం అసలు ఎలాంటి రామరాజ్యం గురించి మాట్లాడుకుంటున్నాం? 'ప్రాణం పోయినా మాట తప్పకూడదు' అనే ఆదర్శం ఏమైంది? శత్రు దేశాలతో పోరాడేటప్పుడు ప్రతి యుద్ధంలోనూ మేము ముందుండి పోరాడాం. కానీ మన దేశ ప్రభుత్వమే మనల్ని ఇలా చూస్తుంటే, ఇక మనం ఏం చెప్పాలి? మనం ఎక్కడికి వెళ్లాలి?' అని ఆయన ప్రశ్నించారు. కేంద్రానికి, లద్దాఖ్ ప్రతినిధులకు మధ్య జరిగిన చర్చలు ఎటువంటి చెప్పుకోదగ్గ పురోగతి లేకుండా ముగిశాయి. లద్దాఖ్ నాయకులు మాట్లాడుతూ రెండు పక్షాల వైఖరుల మధ్య 'పెద్ద వ్యత్యాసాలు' ఉన్నాయని, ముఖ్యంగా ప్రతిపాదిత ఎన్నికయిన శాసన సభకు ఉండాల్సిన అధికారాల విషయంలోనే ప్రధాన వివాదం నెలకొందని పేర్కొన్నారు. లద్దాఖ్‌పై చైనా చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఖండించారని చెప్పిన వాంగ్‌చుక్, ఆ తర్వాత కొన్ని గంటల్లోనే జరిగిన పరిణామం ఆశ్చర్యకరమని అన్నారు. 'నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను. మళ్లీ చెబుతున్నాను. లద్దాక్ గురించి మాట్లాడే హక్కు చైనాకు లేదు. నిజం చెప్పాలంటే, వారి మాటలకు మా దృష్టిలో ఎలాంటి విలువ లేదు. మా పొరుగు దేశం టిబెట్... చైనా కాదు. అసలు వారు టిబెట్‌ను ఎప్పుడు ఖాళీ చేసి, అక్కడ నివసించే మా టిబెటన్ సోదర సోదరీమణులకు అప్పగిస్తారు? ఈ అంశంపై లద్దాఖ్‌కు చెందిన 'లేహ్ అత్యున్నత మండలి' నాయకులందరూ ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, చైనా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. లద్దాఖ్ ప్రజలు ఎల్లప్పుడూ భారతదేశంలోనే సంతోషంగా ఉన్నారు. ఇక ముందూ అలాగే ఉంటారు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు, మేము ఎప్పుడూ ఇదే చెబుతూ వచ్చాం' అని అన్నారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామం మాత్రం ఆశ్చర్యకరమని వాంగ్‌చుక్ తెలిపారు. 2019లో లద్దాఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చినప్పుడు ప్రజాస్వామ్యాన్ని కల్పిస్తామని, ఆరవ షెడ్యూల్ కింద రక్షణ కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ గుర్తు చేశారు. 'ఈ హామీతోనే బిజెపి రెండు ఎన్నికల్లో విజయం సాధించింది. కానీ రెండేళ్లు గడిచిన తర్వాత ఆ హామీ నుంచి పూర్తిగా వెనక్కి తగ్గారు. శాంతియుత నిరసనలు, ఉపవాస దీక్షలు, పాదయాత్రల ద్వారా వారికి ఆ హామీలను గుర్తు చేసే ప్రయత్నం చేసినప్పుడు... సెప్టెంబరు 24 న వారు విచక్షణారహితంగా కాల్పులు జరిపి, మా ప్రజలను పొట్టనబెట్టుకున్నారు. నాలాంటి వారిని జాతీయ భద్రతా చట్టం కింద జైలుకు పంపారు' అని ఆయన విమర్శించారు.

## సిజెపి ఉద్యమ అణచివేతపై నిలదీయండి

**రుబియోకు అమెరికా కాంగ్రెస్ ఎంపీల లేఖ**

**వాషింగ్టన్:** భారతదేశంలో కాక్రోచ్ జనతాపార్టీ(సిజెపి) ఢిల్లీ, ఇతర ప్రాంతాలలో చేస్తున్న నిరసన ప్రదర్శనలపై కేంద్ర ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడాన్ని ప్రశ్నించాలని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియోను కొందరు కాంగ్రెస్ ఎంపీలు కోరారు. మానవ హక్కుల ఉల్లంఘన, అణచివేతపై సమగ్ర, నిష్పాక్షిక విచారణకు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా నిర్బంధానికి గురైనవారిని విడుదల చేసేలా ప్రోత్సహించాలని కోరారు. అమెరికాలో ప్రదర్శకులపై భారత దౌత్యకార్యాలయాకలు నిఘా పెట్టాయా? భయపెట్టాయా? అనే విషయంపైన, వచ్చిన ఈ ఆరోపణలపైన దర్యాప్తు చేయాలని కోరారు. ఈ మేరకు వారు రుబియోకు శనివారం ఒక లేఖ రాశారు. వచ్చే వారం రుబియో భారతదేశంలో పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా ఈ అణచివేత చర్యలపై భారత్‌లో ఉన్న అమెరికా ప్రతినిధులు, రాయబారులతో చర్చించాలని, ఢిల్లీ, ఇతర ప్రాంతాల వీధుల్లో కాన్సులేట్ ఫొటోగ్రాఫర్లను మోహరించాలని కూడా వారు రుబియోను కోరారు. రుబియో ముంబయి నగరానికి చేరుకుని భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చల్లో, ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారు.

డెమోక్రటిక్‌పార్టీకి చెందిన కాంగ్రెస్ ఎంపీలు ప్రమీలా జయపాల్, ఒమర్, జిమ్ మెక్‌గవర్న్, రషీదా త్లాయిబ్, ఎలియనోర్ హోమ్స్ నార్టన్, జీసస్ గార్సియాలు ఉమ్మడిగా రుబియోకు ఒక లేఖ రాస్తూ, కాక్రోచ్ జనతాపార్టీకి వ్యతిరేకంగా ప్రభుత్వం నిఘా పెట్టడాన్ని, వారిని అణచివేయడాన్ని ప్రశ్నించాలని, అమెరికా కాన్సులేట్ ఫొటోగ్రాఫర్లను రంగంలోకి దించాలని కోరారు. "భారతదేశంలో మితిమీరిన బలప్రయోగం, అణచివేత, నిర్బంధాలను వ్యతిరేకిస్తున్నాం, తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం" అని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఇంతకుముందు భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ ఉద్యమంచినప్పుడు, ఇప్పుడు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఉద్యమ సమయంలో మితిమీరినస్థాయిలో ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడిందని వారు ఆ లేఖలో రాశారు. భారతదేశంలో 13 కోట్లమంది ఓటర్లను ఓటర్ల జాబితాల నుండి తొలగించడం పట్ల ప్రమీలా జయపాల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాక్రోచ్ జనతాపార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. "మన రెండు దేశాల ప్రజలకు పరస్పర ఆందోళన కలిగించే సమస్యలను మీ పర్యటన సందర్భంగా ప్రస్తావించండి" అని కోరారు. ఐతే మార్కో రుబియోకు ఈ విధంగా లేఖ రాయడాన్ని వైట్‌హౌస్ మాజీ సలహాదారు అజయ్ జైన్ భూటోరియా తీవ్రంగా తప్పుపట్టారు. "భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం, దానికి స్వతంత్ర న్యాయస్థానం, స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ ఉన్నాయి, పత్రికాస్వేచ్ఛ ఉంది, దాన్ని తప్పుపట్టడం తగదు, ఈ విషయంలో తలదూర్చి నీతులు చెప్పడం, ఇలా చేయడంవల్ల అమెరికా–భారత్ కీలక భాగస్వామ్యం దెబ్బతింటుంది, మీరు అమెరికా సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. భూటోరియా గతంలో అధ్యక్షుడు జోబైడెన్‌కు సలహాదారుగా పనిచేశారు.

## కాలువలో పడిన మినీబస్సు

**8 మంది మృతి, 15 మందికి గాయాలు**
**రాజస్థాన్ కోటా జిల్లాలో ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై ఘటన**



**కోటా :** రాజస్థాన్ కోటా జిల్లాలో ఢిల్లీ – ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 23 మంది ప్రయాణికులతో వెళ్తున్న మినీబస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి 15 అడుగుల లోతైన కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాకు చెందిన ఎనిమిది మంది మృతి చెందగా, 15 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రుల్లో 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. పొరుగు రాష్ట్రంలోని కోటా జిల్లాలో, సిమ్లియా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్స్‌ప్రెస్‌వేపై పోల్ నంబర్ 384 సమీపంలో ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. మృతులు బేతుల్ జిల్లా కేంద్రానికి సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముల్తాయ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటబిరోలి గ్రామానికి చెందిన వారని బేతుల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వీరేంద్ర జైన్ పిటిఐకి తెలిపారు. లోతైన కాలువలో పేరుకుపోయిన పూడిక, నీరు సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నప్పటికీ, అత్యవసర సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న వాహనాన్ని బయటకు తీయడానికి, లోపల చిక్కుకున్న ప్రయాణికులను రక్షించడానికి క్రేన్‌లను రంగంలోకి దించారు. బాధితులు ఒకరికొకరు బంధువులని, రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో ఉన్న ఖాటు శ్యామ్ ఆలయాన్ని సందర్శించేందుకు శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భోపాల్ నుండి బయలుదేరారని పోలీసులు తెలిపారు. కోటా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుజిత్ శంకర్ ప్రకారం ఈ బృందం నాలుగు రోజుల పర్యటన కోసం రాజస్థాన్‌కు వచ్చి, ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని, వారిని న్యూ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, బిఎంఎస్ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన ప్రయాణికులలో ఒకరైన అన్నిక, తాను తన మామయ్యలు, అత్తయ్యలు, ఇతర బంధువులతో కూడిన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్నానని చెప్పింది. వారు శుక్రవారం సాయంత్రం 7 గంటలకు భోపాల్ నుండి బయలుదేరి, ఖాటు శ్యామ్‌జీ ఆలయంలో దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఆమె తెలిపింది. వాహనంలో సుమారు 23 మంది ప్రయాణికులు ఉన్నారని, ప్రమాదం జరిగినప్పుడు వారిలో చాలా మంది నిద్రపోతున్నారని, డ్రైవర్ కునుకు తీసి ఉంటాడని అన్నిక పేర్కొంది. కాగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు అందించడంతో పాటు, ఈ కష్ట సమయంలో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన అత్యంత విషాదకరమైనదిగా, హృదయ విదారకమైనదిగా అభివర్ణించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, ఈ నష్టాన్ని భరించే శక్తిని వారి కుటుంబాలకు ప్రసాదించాలని యాదవ్ బాబా మహాకాల్‌ను ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## గద్దె దించడం ప్రతిపక్షం కర్తవ్యం

**'ప్రభుత్వ మార్పు' వ్యాఖ్యను సమర్థించుకున్న కాంగ్రెస్**



**న్యూఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థి కార్యకర్త నేహా బోరా, సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన రాజకీయ వివాదం నడుమ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం శనివారం ప్రజాస్వామ్యంలో 'ప్రభుత్వ మార్పు' అనే వ్యాఖ్యలు చేయడాన్ని సమర్థించారు. 'ఎక్స్' లో చేసిన ఈ పోస్ట్‌లో... ఈ వ్యాఖ్యలపై బిజెపి స్పందనను చిదంబరం ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని 'వ్యతిరేకించడం, బట్టబయలు చేయడం, గద్దె దించడం' ప్రతిపక్ష కర్తవ్యం అని ఆయన అన్నారు. 'ప్రభుత్వ మార్పు' అనే వ్యాఖ్యలపై బిజెపి ఎందుకు కృత్రిమ ఆగ్రహంతో ఊగిపోతోంది? ప్రజాస్వామ్యంలో 'పాలన మార్పు' అనేది సహజమైన ప్రక్రియ. ప్రతిపక్షం బాధ్యత ప్రభుత్వాన్ని 'వ్యతిరేకించడం, బట్టబయలు చేయడం, గద్దె దించడం'. అంటే : రాజకీయాల్లో వ్యతిరేకించడం, పార్లమెంటులో లోపాలను ఎండగట్టడం, ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని గద్దె దించడం అని అర్థం' అని చిదంబరం పేర్కొన్నారు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనను భూషణ్ 'ప్రభుత్వ మార్పు కోసం పోరాటం'గా అభివర్ణించగా, బోరా బంగ్లాదేశ్‌లోని జెన్‌జీ ఉద్యమాన్ని ప్రస్తావించడంతో ఈ వివాదం చెలరేగింది.

## ఆసుపత్రిలో చేరిన అద్వానీ

**నిలకడగానే ఆరోగ్యం : వైద్యులు వెల్లడి**



**న్యూఢిల్లీ :** ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బిజెపి అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్‌కె అద్వానీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అద్వానీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది. 98 ఏళ్ల వయసున్న అద్వానీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. అద్వానీ ఆరోగ్య పరిస్థితి పరిస్థితి గురించి తెలుసుకున్న పలువురు రాజకీయ నేతలు, ఆయన అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు. ఎల్‌కె అద్వానీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అద్వానీ. దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బిజెపి) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బిజెపిని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.

## జనగణన మరో ఎస్ఐఆర్: కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** బిజెపి ఆర్ఎస్ఎస్ కలిసి మరో సంస్థను నాశనం చేస్తున్నాయని కాంగ్రెస్ విమర్శించింది. ఎస్ఐఆర్ మాదిరిగానే జనగణననూ తారుమారు చేస్తారని హెచ్చరించింది. ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలు నాశమైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. జనగణన2027 కోసం ఎన్యుమరేటర్ల అర్హత పరిధిని విస్తరించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రాజకీయ అజెండాను అమలు చేస్తోందని విమర్శించింది. ఆర్ఎస్ఎస్ శిక్షణ శిబిరానికి, జనాభా మార్పులపై ఏర్పాటు చేసిన ఒక ప్యానెల్‌కు దీనికి సంబంధం ఉందని ఆరోపించింది. ఈ పరిణామాల క్రమంలో జనగణన ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం వ్యాఖ్యానించారు. ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ ప్రైవేటు విద్యాసంస్థల టీచర్లను జనాభా లెక్కల అధికారులుగా నియమించేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇందుకోసం జనగణన నిబంధనలు సవరించింది. దీంతో తాజా ప్రక్రియ జరగబోయే తీరుపై అనుమానాలు వ్యక్తమయ్యాయని జైరాం రమేశ్ ఎక్స్ మాధ్యమంగా వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం జనగణన కోసం అర్హులైన ఎన్యుమరేటర్ల జాబితాను విస్తరించడంలో కుట్ర దాగివుందని ఆరోపించారు. తాజా పరిణామాలతో పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కల ప్రక్రియ విశ్వసనీయతను దెబ్బతింటుందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ ఏడాది జులై 10, 11, 12 తేదీల్లో కర్నాటక, బెళగావిలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శిక్షణ శిబిరంతో జనగణన నోటిఫికేషన్‌కు ముడిపెట్టారు. ఈ శిబిరంలో జనగణన 2027పై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. మే 26న కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన జనాభా మార్పులపై ఉన్నత స్థాయి కమిటీని జైరాం రమేశ్ ప్రస్తావించారు. ఈనెల 14న దేశవిదేశాల సంస్థల నుంచి అభిప్రాయాలను కమిటీ కోరినట్లు తెలిపారు. ఉన్నత స్థాయి కమిటీ సభ్యులకు ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉన్న నేపథ్యంలో సంబంధిత సమాచారం మూలం ఏమిటో తెలిసిందని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. తాజా విస్తరణను వేలాది మంది ఆర్ఎస్ఎస్/బిజెపి కార్యకర్తలకు 'రోజ్‌గార్ గ్యారెంటీ యోజన' (ఉపాధి హామీ పథకం)గా జైరాం రమేశ్ అభివర్ణించారు. దీని వల్ల జనగణన ప్రక్రియ మరింతగా దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.

## సిఇసి, ఎస్ఐఆర్‌పై దేశవ్యాప్త పోరు ఆగదు

**ప్రకాశ్ రాజ్ పునరుద్ఘాటన**

**తిరువనంతపురం:** సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు, ఓటర్ల జాబితాల ప్రక్షాళన (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలునిరసనలు కొనసాగుతాయని ప్రముఖ నటుడు, హక్కుల కార్యకర్త ప్రకాశ్ రాజ్ పునరుద్ఘాటించారు. అణచివేసేందుకు ప్రయత్నించినా పోరాటం ఆగదని స్పష్టంచేశారు. కేరళం, తిరువనంతపురంలో మనవీయం వీధిలో సిఇసి, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో పాల్గొన్న ప్రకాశ్ రాజ్ అక్కడ విలేకరులతో మాట్లాడారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ యువత ఉద్యమ బాటలో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. 'మాలో గాంధీ రక్తముంది. అంబేద్కర్ రక్తముంది. భగత్ సింగ్ రక్తముంది. మా పోరాటం కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమాన్ని సాగిస్తాం. మీరు తప్పని నిరూపిస్తాం. నిరంకుశత్వంతో పబ్బం గడుపుకోలేరని రుజువు చేస్తాం' అని అన్నారు. 'మేము ప్రశ్నిస్తుంటే సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఎందుకు ఆపుతున్నారు? మమ్మల్ని ఆపుతుండటం, అక్రమంగా నిర్బంధిస్తుండటంతో ఎక్కడో ఏదో తప్పు జరుగుతోందని అర్థమవుతోంది' అని వ్యాఖ్యానించారు. 'దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు వీధుల్లోకి వస్తారు. ఈ దేశంలో నిరసనలకు ఎవరి అనుమతి అవసరం? నిరసనకారులు ఉగ్రవాదులా? యువత శాంతియుతంగా ఆందోళనలు చేపట్టడం నేరమా? మా ప్రశ్నకుల మీ దగ్గర సమాధానాలు లేవు కాబట్టి మేము చేస్తున్నది నేరమైపోతుందా? 'పోలీసులు, సైనికులు కూడా మనుషులే. దేశ పౌరులే... ఏదో ఒక రోజు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వద్దకు వెళ్లి... ఇక మా వల్ల కాదు. మీకు మేము నౌకర్లము కాదని వాళ్లు తేల్చి చెప్పేస్తారు' అని ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించారు. నిరసనకారులపై చర్యలు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా విమర్శిస్తాయన్నారు. యువతకు రైతులు మద్దతు ప్రకటించడంతో జంతర్ మంతర్‌కు మించిన పోరాటం జరగబోతోంది... వేచి చూడండి అంటూ ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే, నిరసన కార్యక్రమం మొదలు కాకముందే పోలీసులు జోక్యం చేసుకొని, మైక్రోఫోన్ వినియోగానికి నిర్వాహకులకు అనుమతి తీసుకోలేదన్నారు. దీంతో అక్కడ స్వల్ప ఘర్షణ జరిగింది. అనంతరం పోలీసులు అనుమతి లభించింది.

## రసాయన యూనిట్‌లో భారీ పేలుడు..

### ఐదుగురు మృతి

**గుజరాత్ రాష్ట్రం భరూచ్ జిల్లాలో దుర్ఘటన**



**భరూచ్ :** గుజరాత్ రాష్ట్రం భరూచ్ జిల్లాలోని ఒక కెమికల్ తయారీ యూనిట్‌లో ఘోర దుర్ఘటన జరిగింది. కెమికల్ తయారీ యూనిట్‌లో శుక్రవారం రాత్రి భారీ పేలుడు సంభవించడంతో ఐదుగురు కార్మికులు మృతిచెందగా, మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. శనివారం సంబంధిత అధికారులు ఈ విషయాన్ని తెలియజేశారు. వాగ్రా తాలూకాలోని సాయ్‌ఖా జిఐడిసి ఏరియాలో ఉన్న సిన్‌జీల్ ఫార్మాకెమ్‌లో శుక్రవారం రాత్రి 10గంటలకు హైడ్రోజనేషన్ ప్రక్రియ జరుగుతుండగా పేలుడు సంభవించిందని చెప్పారు. దీంతో విషపూరితమైన మిథైలీన్ డైక్లోరైడ్ (ఎండిసి) వాయువు లీకైందని వారు తెలిపారు. ఏడాది క్రితం సిన్‌జీల్‌లో ఏర్పాటు చేసిన సిన్‌జీల్ ఫార్మాకెమ్ ఫార్మా ఇంటర్మీడియరీలను తయారు చేస్తున్నదని భరూచ్ సబ్–డివిజనల్ మెజిస్ట్రేట్ మనీషా మనాని చెప్పారు. హైడ్రోజన్ ప్రక్రియ సమయంలో జరిగిందని అనుమానిస్తున్న ఈ పేలుడు ఎంతో శక్తివంతంగా సంభవించిందని, అది రియాక్టర్ ట్యాంక్‌ను చీల్చేసి, యంత్రభాగాలను ప్రాంగణం అంతటా చెల్లాచెదురుగా పడేసిందని మనీషా చెప్పారు. ఈ పేలుడులో ఐదుగురు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అక్షయరాజ్ మక్వానా 'పిటిఐ'కి తెలిపారు. మృతులు జయదీప్ మహేష్ భాయ్ పటేల్, భావిక్ దిలీప్‌కుమార్ వాసవగా గుర్తించారు. వారిద్దరూ అమోద్‌కు చెందినవారు. కాగా. గిర్ సోమనాథ్ జిల్లాలోని తలాలాకు చెందిన వృంద్ తలావియా, ఉత్తరప్రదేశ్ స్థానికులు అనికేత్ హరిలాల్ గౌతమ్, అర్జున్ కుమార్ రామ్‌సింగ్ గౌతమ్ ఉన్నారని చెప్పారు. గాయపడిన కార్మికులు, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన పవన్‌కుమార్ రాంసింగ్ గౌతమ్, మౌసమ్‌కుమార్ రామ్‌సేవక్ యాదవ్, శివ్ దయాళ్ రామావతార్ యాదవ్, ప్రతీక్ ప్రవీణ్ ప్రజాపతి, ప్రియాంశు బహదూర్‌లాల్ చికిత్స పొందుతున్నారని చెప్పారు. హైడ్రోజనేషన్ ప్రక్రియ సమయంలో జరిగిన పేలుడు కారణంగా మిథిలీన్ డైక్లోరైడ్ (ఎండిసి) వాయువు లీకేజీ అయిందని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ హెల్త్ (డిఐఎస్‌హెచ్) అధికారి ఒకరు చెప్పారు. ఈ పేలుడు వార్త తెలిసిన వెంటనే గుజరాత్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిఐఎస్‌హెచ్ , పోలీసు అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. పేలుడుకు గల కారణంపై దర్యాప్తు జరుగుతోంది.

# ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు











































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com



ప్రజాపక్షం
8th ANNIVERSARY
22nd October, 2026




ప్రజాపక్షం
8th ANNIVERSARY
22nd October, 2026





భూపాలపల్లి జిల్లా మరియు పట్టణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు,అధికారులకు, నాయకులకు, ప్రజాపక్షం
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మరియు దసరా శుభాకాంక్షలు
ఏ. సదయ్య కేటీకే -1
ఎండి. కరీముల్లా కేటీకే 5 సీ-2
వి. రాజేందర్ కేటీకే -5
పి. శ్రీనివాస్ కేటీకే -6
ఎల్. శంకర్ కేటీకే కే ఎల్ పి - 8
ఎస్. కృష్ణారెడ్డి కేటీకే 5 సీ- 3
డి. శ్రీనివాస్ ఏరియా స్టోర్ వర్క్ షాప్
ఎస్. రమేష్ ఏరియా హాస్పిటల్
ఎస్. సాంబయ్య ఎస్ & పి
డి. పోశయ్య కోల్ షాప్పింగ్
SCWU/ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ భూపాలపల్లి ఏరియా




ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బండి స్వామి
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
బొబ్బిలి రాజు ఉపసర్పంచ్, తాడిచర్ల
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
పెద్దతూండ్ల గ్రామ ప్రజలకు నాయకులకు, అధికారులకు పార్టీ కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు
బండారి నర్సింగా రావు సర్పంచ్, పెద్దతూండ్ల
ప్రజాపక్షం 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
బండ శ్రీకాంత్
ప్రజాపక్షం SRI SAIVANI VIDYANIKETHAN
మల్హర్ మండల బంధుమిత్రులకు, ప్రజలకు ప్రజాపక్షం జాతీయ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జల్లారపు ప్రసాద్ నవ్య శ్రీ డిజిటల్స్ ప్రజాపక్షం విలేకరి
సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు
8th ANNIVERSARY




భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు,
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మరియు దసరా శుభాకాంక్షలు
గండ్ర సత్యనారాయణ రావు గారు భూపాలపల్లి ఎమ్మెల్యే
దాట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భూపాలపల్లి




ప్రజా పక్షం
దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు,
మరియు సిబ్బందికి అలాగే
గన్నేరువరం మండలం ప్రజలకు,
నాయకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
బతుకమ్మ, దసరా మరియు దీపావళి
శుభాకాంక్షలు
బొడ్డు సునీల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గన్నేరువరం
కొమ్మెర రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
చింతల శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నేరువరం




భూపాలపల్లి జిల్లా మరియు పట్టణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు,అధికారులకు, నాయకులకు, ప్రజాపక్షం
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మరియు దసరా శుభాకాంక్షలు
M. రమేష్ బ్రాంచ్ సెక్రెటరీ
M. రాంచందర్ వైస్ ప్రెసిడెంట్
G. సుధాకర్ రెడ్డి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ
G. శ్రీనివాస్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ
Md. ఆసిఫ్ పాషా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ
N. చంద్రమౌళి కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్
T. రామ్‌చందర్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్
M. రవి కుమార్ పిట్ సెక్రెటరీ ఇంచార్జ్
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ - (AITUC) భూపాలపల్లి




ప్రతినిత్యం ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న
"ప్రజాపక్షం" దినపత్రిక కు
8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
వీరం సాయి కుమార్ సర్పంచ్, పొలాట




జిల్లా అధికారులకు,నాయకులకు, ప్రజాపక్షం పాఠకులకు, ప్రకటనకర్తలకు, విలేకరులకు, సిబ్బందికి, యాజమాన్యానికి
ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మరియు దసరా శుభాకాంక్షలు
Mr. ANISHETTY BHANUCHANDAR M.A., B.ED. CORRESPONDENT
SHINE HIGH SCHOOL 2.0 CAMPUS
8 Gandhi Nagar, Bhupalpally.




ప్రజాపక్షం
ప్రజల గొంతుకగా పనిచేస్తూ..
ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా అక్షరమై వెలుగొందుతున్న
ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నర్వ మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
కవిత
మల్లేశ్వరి
సంతోషం
అమృత
చెన్నప్ప నర్వ APM
వెంకటయ్య CC
రాము
మహిళా మండల సమాఖ్య - నర్వ మండలం, నారాయణపేట జిల్లా.




ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి
"ప్రజాపక్షం" దినపత్రిక 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కృష్ణ & మాగనూర్ మండలాల
గ్రామ ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
దసరా & దీపావళి శుభాకాంక్షలు
నగరం రమేష్
BSP పార్టీ మాగనూర్ మండల అధ్యక్షుడు

# జర్నలిస్టుల నివాస స్థలాల సమస్య పరిష్కరించాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్రంలో జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను త్వరగా పరిష్కరించి అర్హులకు స్థలాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రి తుమ్మల ఉమ్మడి జిల్లాతో పాటు ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎల్‌నినో కారణంగా ఏర్పడిన పరిస్థితులను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల భూమిని కాపాడడంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల వ్యయాన్ని తగ్గించేందుకు పైపులతో నీరు అందించేందుకు పనులు ప్రారంభించాలని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటిని నిల్వ చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. జిల్లాకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల నివేదికతో పాటు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల జాబితాను అందజేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీకి సంబంధించి వీలైన ప్రతి చోట పైపుల నిర్మాణం చేయాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ తోటల్లో విద్యుత్ లైన్ల ద్వారా అగ్ని ప్రమాదాలు జరగకుండా కవర్డ్ కండక్టర్లుగా మార్చేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానాన్ని రూపొందించాలని కోరారు. దుమ్ముగూడెం వద్ద ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రూ. 30 లక్షల ఖర్చుతో ఇసుక బస్తాల ద్వారా నీటిని నిల్వ చేయవచ్చునన్నారు. పైపులైన్ల ద్వారా నీటిని అందించడం ద్వారా భూమి ఆదా అవుతుందని 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు రూ.2148.74 కోట్లు మిగులుతాయని ఆయన అంచనా వేసి ముఖ్యమంత్రికి వివరించారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి, వైరా, ఖమ్మం నియోజకవర్గాల్లో స్థిరీకరణతో పాటు 6,74,387 ఎకరాలకు నీటిని అందించవచ్చునని ఆయన తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి, వేంసూరు, అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు సాగునీరు, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవచ్చునని మంత్రి తుమ్మల ముఖ్యమంత్రికి తెలియజేశారు. జూలూరుపాడు వద్ద టన్నెల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మంలో నిర్మిస్తున్న వెలుగుమట్ల మోడల్ కాలనీ ప్రారంభానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల ఆహ్వానించారు.

## రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

### రాష్ట్ర రైతు సంఘం నాయకుడు చిన్న వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంరూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని 16మండలాల్లో సగటు వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో పంట నష్టపరిహారం అందని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, రైతు బీమా ప్రీమియం చెల్లించి పథకాన్ని కొనసాగించాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు వరి, మొక్కజొన్న పంటలకు రూ.30వేల చొప్పున, పత్తి, మిర్చి పంటలకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేయాలని, సీతారామ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా రైతుల న్యాయమైన పలు డిమాండ్ల కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బానోత్ రాంకోటి, వెన్నం భాస్కర్, రామకృష్ణ, రమేష్, రామస్వామి, ప్రభుదాస్, వెంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి పరిహారం చెల్లించాలి

### వినియోగదారుల ఫోరం తీర్పు

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** బీమా పథకం పాలసీలో అనారోగ్య బాధితునికి వైద్య ఖర్చులు చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ జె.శామ్యూల్, సభ్యులు వి.లలిత, ఎ.మాధవిలతలు తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన తోట రామాంజనేయులు కెర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఆరోగ్య బీమా పథకం పాలసీని 2024లో తీసుకున్నారు. క్రమం తప్పకుండా రెన్యువల్ చేస్తూ వస్తున్నారు. ఇన్సూరెన్స్ సంస్థ రూ.5లక్షల వరకు అనారోగ్య పరిస్థితుల్లో నగదు చెల్లించేవిధంగా పాలసీ తీసుకోవడం జరిగింది. రామాంజనేయులు కుమార్తె దార్మిక అనారోగ్యం పాలు కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయాన్ని వెంటనే సంస్థకు వివరించారు. బిల్లుల మొత్తాన్ని ఇన్సూరెన్స్ కంపెనీకి అందజేయగా వారు క్లెయింను నిరాకరించడంతో రామాంజనేయులు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను న్యాయవాదులు వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొల్లికొండ శరత్‌బాబులను ఆశ్రయించారు. ఈ కేసును పరిశీలించి రూ.39,537 లను ఏడు శాతం వడ్డీతో చెల్లించాలని మనో వేదనకు గురి చేసినందుకు రూ.10వేలు, ఖర్చుల నిమిత్తం మరో పది వేలు చెల్లించాలని 45 రోజుల్లో చెల్లింపులు పూర్తి చేయాలని కమిషన్ తీర్పునిచ్చింది.

## వైద్యం అందక పెన్షనర్ల ఇబ్బందులు

### ఎస్‌జిపిఎటి నేత పరిశ పుల్లయ్య



**ప్రజాపక్షం/ ఖమ్మం :** హెల్త్ కార్డులు రాక, వైద్యం అందక పింఛన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య తెలిపారు. ఐదు నెలలుగా పింఛన్‌దారులు ఉద్యోగుల వేతనాల నుండి హెల్త్‌స్కీంకు సంబంధించిన ప్రీమియంను ప్రతి నెల తీసుకుంటున్న ప్రభుత్వం హెల్త్ కార్డులను అందజేయడంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తుందని పుల్లయ్య ఆరోపించారు. హెల్త్ కార్డుల్లో సవరణ, మార్పులు, తొలగింపుల ఆప్షన్ ఇస్తే వేలాది మంది పింఛన్‌దారులకు హెల్త్ కార్డులు వస్తాయని ఆ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆయన తెలిపారు. పెన్షనర్లు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మేరీఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, కె. శ్యాంసుందర్, అంజలి పాల్గొన్నారు.

## వేణుగోపాల్ కుటుంబానికి సిపిఐ నేతల పరామర్శ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకులు, నమస్తే తెలంగాణ బ్యూరో చీఫ్ మాటేటి వేణుగోపాల్ కుటుంబాన్ని శనివారం సిపిఐ నేతలు పరామర్శించారు. ఇటీవల వేణుగోపాల్ తండ్రి మాటేటి శ్రీరాంరావు మరణించిన విషయం విధితమే. శ్రీరాంరావు చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శ్రీరాంరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళుర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నాయకులు తోట రామాంజనేయులు, గాదె లక్ష్మి నారాయణ ఉన్నారు.

## కాయాకల్ప్‌లో వందశాతం విజయం: కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో కాయాకల్ప్ కార్యక్రమంలో పాల్గొన్న ఐదు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులు అవార్డు సాధించి వందశాతం విజయాన్ని నమోదు చేయడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం ఐడిఒసి కార్యాలయంలో అవార్డులు సాధించిన ఆస్పత్రుల బృందాలను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ పాత భవనాలు మారుమూల గిరిజన గ్రామాల్లో ఎదురయ్యే అనేక సవాళ్లను అధిగమిస్తూ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆస్పత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పేద గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.రవిబాబు, సంబంధిత ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సమష్టి కృషి

### ఎంపి రామసహాయం, ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి , ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువతకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పట్టణాలు, గ్రామాలు, వార్డుల పరిధిలో ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని యాతాలకుంటలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అక్కడి నుండి నేరుగా సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ వద్దకు చేరుకొని పనులను పరిశీలించారు. సీతారామ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, ఎప్పటి వరకు పూర్తవుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ రిహానా కమల్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వార్డు కౌన్సిలర్లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాళ్ల రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్ల దొంగల ముఠా అరెస్టు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను విఎం బంజర్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సత్తుపల్లి రూరల్ సిఐ సర్వయ్య, సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్‌కె. షాకీర్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం... విఎం బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వ్యవసాయ పొలాల్లో వరుసగా మోటార్లు, వైర్లు దొంగతనానికి గురవుతుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దొంగతనాలతో సంబంధం ఉన్న నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ. 2.80 లక్షల విలువైన 7 వి ద్యుత్ మోటార్లు, 200 మీటర్ల కేబుల్ వైర్, ఒక మోటార్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొ త్తం ముఠా ఏడుగురు కాగా నలుగురిని గుర్తించి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ, ఎస్ఐ తెలిపారు. విద్యుత్ మోటార్ల దొంగతనాల గుట్టును రట్టు ను చేధించి నిందితులను అదుపులోకి తీసుకున్నందుకు ఖమ్మం సిపి, కల్లూరు ఎసిపి విఎం బంజర్ పోలీస్ సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ పరికరాల దొంగతనాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ షకీర్ హెచ్చరించారు. రైతులు తమ పొలాల వద్ద ఉన్న పరికరాలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలు లేదా పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాల్సిందే

### బాండ్ల పరిశీలనకు పది కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాల్సిందేనని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించి బాండ్ల పరిశీలనకు పది కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అగ్రి గోల్డ్ బాధితుల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ జరిగింది. గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశ్య పద్మ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన 12 ఏళ్లుగా పోరాడుతున్నామని అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బాండ్ల పరిశీలనకు కేంద్రాల సంఖ్యను పెంచాలని ప్రస్తుతం కేవలం మూడు కేంద్రాలు మాత్రమే ఉన్నాయని ఆ సంఖ్యను పదికి పెంచి త్వరితగతిన బాండ్ల పరిశీలనను పూర్తి చేయాలని పద్మ కోరారు. అగ్రిగోల్డ్ బాధితులు ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధం కావాలని సమస్య పరిష్కారం అయ్యేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. న్యాయస్థానం పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములకు వేలం నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. చిన్న చిన్న కమతాలుగా భూమిని విడగొట్టి వేలం వేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే పక్క రాష్ట్రంలో అమలవుతున్నందున ఇక్కడ కూడా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక :** అగ్రిగోల్డ్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా యర్రా బాబు, కార్యదర్శిగా గుడిమెట్ల రజిత, సహాయ కార్యదర్శులుగా చింతల రమేష్, బోడ్డు నరేందర్, పివిఎస్‌వి రాజు, ఉపాధ్యక్షులుగా పుష్ప, లక్ష్మి, సునీత, కోశాధికారిగా లక్ష్మి నారాయణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, మైలవరపు లక్ష్మి, విరజ, మధుసూదన్ రావు, దుర్గారావు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద రోడ్డు ప్రమాదం



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొలేరో వాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే దేవరపల్లి నుంచి భువనగిరి వైపు బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో సోమవరం గ్రామ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే ఎగ్జిట్ వెనుక నుంచి వచ్చిన లారీ బొలెరోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బొలేరో వాహనం పల్టీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న మల్లేష్, ఉపేందర్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వైరా ఎస్ఐ రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్‌ఎస్‌ఎన్ ఒబి కార్మికుల బకాయిలు చెల్లించాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జెఎసి డిమాండ్



**ప్రజాపక్షం/చుంచుపలి:** కోయగూడెం ఎల్ఎస్‌ఎన్ ఒబిలో విధులు నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికులకు రావాల్సిన సుమారు రూ.4.50 కోట్ల వేతనాలు, ఇపిఎఫ్, బోనస్ బకాయిలను వెంటనే చెల్లించేలా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రాశుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జెఎసి నాయకులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర నాయకుడు వంగ వెంకట్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ షావలి పాల్గొని మాట్లాడారు. కోయగూడెం ఎల్‌ఎస్‌ఎన్ ఒబిలో పనిచేసిన కార్మికులకు రావాల్సిన బకాయిల విషయంలో సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికులకు రావాల్సిన బకాయిలు అందకపోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఎస్‌ఎన్ కంపెనీ యాజమాన్యం మొండి వైఖరిని విడనాడి కార్మికులకు న్యాయంగా అందాల్సిన సొమ్మును తక్షణమే విడుదల చేయాలని స్పష్టం చేశారు. దసరా పండుగలోగా బకాయిలు చెల్లించకపోతే కార్మిక కుటుంబాలతో కలిసి సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు పికెటింగ్ నిర్వహించి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని జెఎసి నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎఐటియుసి నాయకులు దేవరకొండ శంకర్, జి.వీరస్వామి, కిష్టోఫర్, ఐఎఫ్‌టియు నాయకుడు ఎన్.సంజీవ్, సిఐటియు నాయకులు నబీ, భూక్య రమేష్, టియుసిఐ నాయకులు పాయం వెంకన్న, పెద్దబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరినగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

### మినీ ఫంక్షన్ హాల్, సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేష గిరి నగర్‌లో హనుమాన్ టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులను పినపాక ఎమ్మెల్యే, ఎస్‌టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో మొత్తం రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనుల్లో రూ.10 లక్షలతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను, రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు అందుబాటులోకి రావడంతో శేషగిరి నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి మద్దతు ఇస్తారా?...పోటీ చేస్తారా?

**ఎమ్మెల్సీ ఎన్నికపై తేల్చని కమలం**
**ప్రచారంలో జనసేన ...**
**కాంగ్రెస్ అభ్యర్థిగా సర్వోత్తంరెడ్డి**
**ఇంకా తేల్చని బిఆర్ఎస్**
**పోటీ ఆలోచనలో వామపక్షాలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పట్టభద్రుల శాసన మండలి సభ్యుని ఎన్నికకు సంబంధించి రాజకీయ వేడి మొదలైంది. ఖమ్మం– నల్గొండ– వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గంలో ఓటర్ల చేర్పింపు ప్రక్రియను రాజకీయ పార్టీలు వేగవంతం చేశాయి. అర్హత కలిగిన వారు స్వచ్ఛందంగా ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటుండగా రాజకీయ పార్టీలు ఓటు నమోదుకు సంబంధించి చేర్పింపు ప్రక్రియను ప్రత్యేకంగా చేపట్టాయి. పట్టభద్రులను గుర్తించి వారిని చేర్పించేందుకు గ్రామ, మండల స్థాయి నుంచి ఒక ప్రత్యేక కార్యాచరణ చేపట్టాయి. ఓట్ల చేర్పింపు కార్యక్రమం ఇలా కొనసాగుతుండగా అందరి కంటే ముందుగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించింది. అభ్యర్థి ప్రకటన తర్వాత జనసేన అధ్యక్షుడు, ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార రథాన్ని కూడా ప్రారంభించారు. జనసేన అభ్యర్థిగా మాజీ ప్రభుత్వ అధికారి గడల శ్రీనివాసరావు పోటీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, టిడిపి, బిజెపిలు మిత్ర పక్షాలుగా కొనసాగుతున్నాయి. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో సైతం అక్కడ పొత్తుతోనే రంగంలోకి దిగాయి. కానీ తెలంగాణలో బిజెపి జనసేనకు మద్దతునిస్తుందా లేక ఖమ్మం– వరంగల్ –నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బిజెపి మిత్రత్వాన్ని కాదని పోటీ చేస్తుందా అన్నది తేలాల్సి ఉంది. గతంలో జరిగిన ప్రతి ఎన్నికలోనూ ఈ నియోక వర్గం నుంచి బిజెపి పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించింది. హైదరాబాద్– రంగారెడ్డి– మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పేరు వినపడుతున్న నేపథ్యంలో ఖమ్మం– వరంగల్– నల్గొండ స్థానం నుంచి అభ్యర్థిని పోటీ పెడతారా? లేదా? అన్నది పార్టీ నిర్ణయించ లేదు. జనసేన అభ్యర్థి మాత్రం బిజెపి తమకు మద్దతునిస్తుందన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ ఈ నియోజకవర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేసింది. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిని తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఇప్పటికే ఒక దఫా జిల్లాకు చెందిన కాంగ్రెస్ మంత్రులు సన్నాహక సమావేశాన్ని సైతం నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపు కార్యక్రమంలో ఉన్నప్పటికీ అభ్యర్థిని మాత్రం ప్రకటించ లేదు. గతంలో పోటీ చేసిన ఏనుగుల రాకేష్‌రెడ్డి మరో సారి బరిలోకి దిగే అవకాశం ఉంది. రాకేష్‌రెడ్డి ఇప్పటికే తొలి దశ ప్రచారాన్ని పూర్తి చేశారు. బిఆర్ఎస్ నాయకులు నియోజక వర్గ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఓట్ల చేర్పింపుపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నియోజకవర్గంలో వామపక్షాలు గణనీయమైన ఓట్లు కలిగి ఉన్నాయి. గతంలో ఇక్కడి నుంచి సిపిఎం, సిపిఐ కూడా పోటీ చేశాయి. గత ఎన్నికల్లో మాత్రం కలిసి పోటీ చేశాయి. ఈ దఫా ఇప్పటికీ పోటీపై నిర్ణయం చేయనప్పటికీ పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు వినికిడి. శాసనసభ ఎన్నికలకు రెండేళ్ల ముందు జరుగుతున్న ఈ ఎన్నికల్లో దాదాపు సగానికి ఎక్కువ జిల్లాల పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న సాధారణ ఎన్నికలపై ఖచ్చితంగా ప్రభావం చూపుతుందన్న ఆలోచనలో రాజకీయ పార్టీలు అభ్యర్థులను బరిలోకి రంగంలోకి దించుతున్నాయి. స్థానిక నాయకత్వం సైతం ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల చేర్పింపు సమావేశాల విషయంలో ఖచ్చితమైన కార్యాచరణతో పని చేస్తున్నాయి. బిజెపి పోటీ లేదా మద్దతు వ్యవహారం ఈ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## రైతే రాజు..చెరువులకు మాత్రం అక్రమణదారే రాజు!



**ప్రజాపక్షం/నెక్కొండ:** దేశానికి రైతే రాజు అంటారు. కానీ చెరువులు, కుంటల శిఖం భూముల అక్రమణల విషయంలో మాత్రం ఆ రాజుకే రాజ్యాధికారం లేనట్టుంది! పంటలకు నీరందించాల్సిన చెరువుల భూములనే కొందరు ఆక్రమించి సాగులోకి తెస్తుంటే, చివరికి సాగునీటి కోసం రైతులే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. తనకు తానే గొయ్యి తవ్వుకున్నట్లుగా రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన వారే నీటి వనరులను కబళిస్తే నష్టం మళ్లీ రైతులకే! వర్షాలు కురిసినా, చెరువుల్లో నీరు నిలిచే విస్తీర్ణం తగ్గితే భవిష్యత్తులో సాగునీటి భరోసా ఎలా! చెరువులు, కుంటల శిఖం భూముల హద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాల్సిన ప్రభుత్వం ఏం చేస్తోంది? రైతు సంక్షేమం మాటల్లోనేనా..చేతల్లోనూ కనిపించాలా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నీటి వనరులను కాపాడితేనే రైతుకు భరోసా..లేదంటే రైతే రాజు అనే నినాదం మిగిలి, సాగునీటి కష్టాలు మాత్రం రైతు నెత్తినే పడతాయి!

## ఆయుష్ పోస్టుల భర్తీ ప్రకటన తాత్కాలిక రద్దు



**ప్రజాపక్షం/ములుగు:** జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలో పోస్టుల భర్తీకి ఈ నెల 16న జారీ చేసిన ప్రకటనను పరిపాలనా కారణాలతో 17న తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎంపిక కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సునీత తెలిపారు. గత ప్రకటనలో నాలుగు ఆయుష్ వైద్యాధికారులు, ఒక ఫార్మసిస్ట్, ఒక యోగా శిక్షకుడు, మూడు బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలు, ఒక సైకోసోషియల్ కౌన్సిలర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 19 నుండి 31 వరకు దరఖాస్తుల స్వీకరణకు ప్రకటించిన షెడ్యూల్ కూడా రద్దుయిందని స్పష్టం చేశారు. పరిపాలనా ప్రక్రియ పూర్తయ్యాక కొత్త ప్రకటన విడుదల చేసి, అర్హతలు, వేతనాలు, దరఖాస్తులు తేదీలు, ఎంపిక విధానం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### టేకుమట్ల ఎస్ఐ జి అమూల్య



**ప్రజాపక్షం/టేకుమట్ల:** బతుకమ్మ, దసరా పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ అమూల్య మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై అమూల్య మాట్లాడుతూ పండగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల్లో డీజేలు, పార్టీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## అమెరికాలో బతుకమ్మ వేడుకలలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రెస్నోలో ఉన్న శ్రీకృష్ణ బృందావనం మందిరం ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసివైస్ ప్రెసిడెంట్, వెటా ఫౌండర్, చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. విదేశాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేసేలా ఇలాంటి వేడుకలను నిర్వహించడం విశేషం. ఈ వేడుకలు తెలుగు ప్రజల మధ్య ఐక్యతను, సాంస్కృతిక అనుబంధాన్ని చాటిచెప్పాయి.

## బతుకమ్మ వేడుకల స్థలాల పరిశీలన



**ప్రజాపక్షం/ఖానాపురం:** బతుకమ్మ పండగ వేడుకలను మహిళలు సురక్షితంగా, అనందోత్సహాల మధ్య జరుపుకునేలా అవసరమైన ఏ ర్పాట్లు చేయాలని ఎం పిడిఓ వి అద్వైత, ఎస్‌హెచ్ఓ రామ్మోహన్ సూచించారు. ఈ మేరకు ఖానాపురం మండలంలోని బుధరావుపేట, ఖానాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలు జరిగే ప్రాంతాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని, మహిళల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అద్వైత, ఎస్‌హెచ్ఓ రామ్మోహన్, ఎంపిఓ సునీల్‌కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.

## గూడూరు సిహెచ్‌సిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో వైద్యులు హెడ్ నర్సులు స్టాఫ్ నర్సులు ఎఎన్ఎంలు ఇతర వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన విధంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉద్దేశంతోనే వేడుకలు నిర్వహించాలనే ఉద్దేశంతోనే నేడు మన గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఈ సంబరాలను ఘనంగా ఏర్పా టు చేశాం రోగులు సేవలో నిరంతరం శ్రమించే వైద్యులు నర్సింగ్ సిబ్బ ంది ఈ వేడుకలు మానసిక ఉల్లాసాన్ని సరికొత్త ఉత్సాహాన్ని అందించా యి.ఈకార్యక్రమంలో ఆసుప్రతి వైద్యులు సిస్టర్లు పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# టిజిఎన్‌పిడిసిఎల్‌కు 14వ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డు

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయి గుర్తింపు



**ప్రజాపక్షం/హనుమకొండ :** విద్యుత్ పంపిణీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ సరఫరా లో మెరుగైన , నాణ్యమైన సేవలు పెంపొందించేందుకు చేపడుతున్న వినూత్న కార్యక్రమాలకు గానుటిజిఎన్‌పిడిసిఎల్‌కు 14వ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డు ఫర్ డిస్కామ్స్ లభించింది.ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20వ ఇండియా ఎనర్జీ సమ్మిట్ 14వ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కామ్స్ కార్యక్రమం అక్టోబర్ 14 తేదీన న్యూఢిల్లీలోని జరిగిన కార్యక్రమంలో సంస్థ తరపున కంపెనీ సెక్రెటరీ కె.వెంకటేశం అందుకున్నారు. శనివారం హన్మకొండ నక్కలగుట్టలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఈ అవార్డును డైరెక్టర్లు వి.మోహన్ రావు , వి .తిరుపతి రెడ్డి, టి . మధుసూదన్, సి.ప్రభాకర్ , కంపెనీ సెక్రెటరీ కె .వెంకటేశం సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ పంపిణీ వ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అలాగే పునరుత్పాదకత స్థాపిత సామర్థ్యం 2024–25 సంవత్సరంలో 1784 మెగావాట్లు ఉండగా 2025–26సంవత్సరంలో 2126 మె గావాట్లకు పెరిగిందన్నారు. సోలార్ రూఫ్ టాప్‌లో 2024–25 సంవత్సరంలో 80.17 మెగావాట్ల నుంచి 2025–26లో 143.92 మెగావాట్లకు పెరిగిందన్నారు. అంటే సుమారు 79.5 శాతం వృద్ధి నమోదైందని, సౌర వి ద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం, రూఫ్‌టాప్ సౌర వ్యవస్థల విస్తరణ, దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో ఐటీ సదుపాయాల వినియోగం తదితర చర్యలు చేపడుతున్నామన్నారు.అలాగే ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు (ఎఫ్పిఐ), డిజిటల్ మానిటరింగ్, డ్రోన్ ఆధారిత తనిఖీలు, జిఐఎస్ మ్యాపింగ్, ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ (ఏఎమ్మార్), వి నియోగదారుల కోసం ఎఐ ఆధారిత చాట్‌బాట్, డిజిట ల్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు వంటి ఆధునిక సాంకేతి క పరిజ్ఞానాలను వినియోగిస్తోందని వివరించారు. వినియోగదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా, ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన, రియల్‌టైమ్ సమాచారం, డిజిటల్ సేవలు అందించేందుకు టిజిఎన్‌పిడిసిఎల్ నిర ంతరం కృషి చేస్తోందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, అంతరాయాల వ్యవధిని తగ్గించ డం, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం, వినియోగదారు ల సంతృప్తిని మెరుగుపరచడం లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు.టిజిఎన్‌పిడిసిఎల్ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో 14వ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డు ఫర్ డిస్కామ్స్ ద్వారా గుర్తింపు లభించడం సంస్థ అధికారులకు, ఇంజినీర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి గర్వకారణమని అధికారులు తెలిపారు.ఈ అవార్డు సంస్థలోని అన్ని విభాగాల అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది సమష్టి కృషికి లభించిన గుర్తింపుగా సిఎండి పేర్కొన్నారు.

## భూగర్భ జలాల రక్షణకు చర్యలు

### అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం



**ప్రజాపక్షం/జనగామ:** భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు చేపట్టడంతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని రైతులకు వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులకు ఆదేశించా రు. విత్తనాలు, ఎరువుల విక్రయాలు చట్ట నిబంధనల ప్రకారం జరిగేలా నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దటి, 2026–27 యాసంగి సాగుపై జిల్లా అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో వర్షాపాతం లోటు తీవ్రంగా ఉందన్నారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న గ్రామాల్లో వరి సాగును తగ్గించి తక్కువ నీటితో దిగుబడయ్యే పప్పు ధన్యాలు, నూనెగింజలు, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించాలన్నారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, భూగర్భ జలాల పరిరక్షణ వాల్టా చట్టం నిబంధనలను అమలు చేయాలని, సమస్యాత్మక గ్రామాల్లో కొత్త వ్యవసాయ బోర్ల ఏర్పాటును చట్ట ప్రకారం నియంత్రించాలన్నారు. పంటల సాగుపై శాస్త్రీయ అవగాహన కల్పించి నేల స్వభావం, నీటి లభ్యత, వా తావరణ పరిస్థితులను అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇ వ్వాలన్నారు. ఎర్ర నేలలు, ఇసుకతో కూడిన లోమ్ నేల్లో వేరుశనగ, పొద్దుతిరుగుడు, రబీ జొన్న నువ్వులు, వంటి పంటల ను నల్లరేగడిలో శనగ, కుసుమ, రబీ జొన్ని, కొత్త మీర వంటి పంటల్ని ప్రోత్సహించాలన్నారు. విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రచారం చ ర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిపికి ప్రత్యామ్నాయ ంగా ఎస్ఎస్‌పి వినియోగం చేలా చూడాలన్నారు. ఈ సమీక్ష లో డిఓ అంబికాసోని, ఎడిఎలు అపర్ణ, వసంత, సుగుణ, ఎం ఎఒలు,ఎఇఒలతోపాటుసంబంధితఅధికారులు పాల్గొన్నారు.

## వేగవంతంగా భూపాలపల్లి అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి అంబేద్కర్ కూడలి అభివృద్ధి నమూనాను పరిశీలించి, పట్టణంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులపై అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. పట్టణంలో రోడ్ల విస్తరణకు రూ.70 కోట్లు, అమృత్ పథకం కింద మౌలిక వసతుల అభివృద్ధికి రూ.23 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ కూడలి నుంచి బస్టాండ్ వరకు, సింగరేణి గ్రౌండ్ మీదుగా కృష్ణ కాలనీ వరకు, ఒసి2 మార్గంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని సూచించారు. భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. అంబేద్కర్ కూడలిని ఫౌంటెన్, ఆధునిక హంగులతో అభివృద్ధి చేయడంతోపాటు,ఆర్‌టిసి సమీపంలోని జంక్షన్‌కు గద్దర్ పేరు పెట్టే ప్రతిపాదనను పరిశీలించారు. ఇతర ప్రధాన కూడళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రోడ్ల విస్తరణతో ఇబ్బందులు ఎదుర్కొనే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించి, పది రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కమిషనర్ ఉదయ్ కుమార్,వివిధశాఖలఅధికారులుపాల్గొన్నా రు.

## వరల్డ్ ట్రామా డే బైక్ రైడ్

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 150 బైక్‌లతో ర్యాలీ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ, అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్య చికిత్స ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్, మోటోభారత్ వరంగల్ సంయుక్తంగా వరల్డ్ ట్రామా డే సందర్భంగా బైక్ రైడ్ నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో సుమారు 150 బైక్‌లు పాల్గొని, రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రాణనష్టాన్ని తగ్గించాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు మాట్లాడుతూ ట్రామా (ప్రమాదాల కారణంగా సంభవించే తీవ్రమైన గాయాలు) గురించి అవగాహన కలిగి ఉండటం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ దినేష్, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యులు డాక్టర్ వరుణ్, ఆర్థోపెడిక్స్ వైద్యులు డాక్టర్ దయాసాగర్ రెడ్డి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు పాల్గొని ప్రసంగించారు. మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా మాట్లాడుతూ, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వైద్య సంస్థలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.సుమారు 150 బైక్‌ల భాగస్వామ్యం రోడ్డు భద్రతపై బైకింగ్ కమ్యూనిటీకి ఉన్న నిబద్ధతను చాటిచెప్పింది.ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం, అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్య సహాయం అందించడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే ప్రాణనష్టాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిస్తూ కార్యక్రమం ముగిసింది.

## విద్యుత్ మౌలిక వసతులకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా నెక్కొం డ మండలంలోని వెంకటాపురం, పెద్దకోరుపోలు, దీక్షకుంట గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే దొ ంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. దీక్షకుంటలో గౌడ కమ్యూనిటీ హాల్, పెద్దకోరుపోలులో మహిళా భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నెక్కొండ చెరువు వద్ద బతుకమ్మ వేడుకల కోసం నిర్మించిన సిసి ప్లాట్‌ఫాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీ క్షకుంటలో సుమారు పది లక్షలతో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వేముల రాజ్ కుమార్, ఎంపిడిఓ యాసం లావణ్య, సిఐ ఫణిందర్, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, ఎలక్ట్రిసిటీ తిరుపతి, కన్‌స్ట్రక్షన్ డిఇ హర్ష, ఎడిఇ శ్రీధర్, ఎఇలు చిరంజీవి ధర్మే ంద్ర, సబ్ ఇంజనీర్లు, లైన్‌మెన్ మహమ్మద్ భాష, కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిక్క అశోక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుసుమచ్చన్న కేశవులు, ఓబిసి జిల్లా అధ్యక్షుడు రాచకొండ రఘు, రెడ్లవాడ, సూరిపల్లి పిఎసిఎస్ చైర్మన్‌లు ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రముఖ న్యా యవాది తిరుమల్ చౌహాన్, నెక్కొండ పిఎసిఎస్ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ చల్లా రఘోత్తం రెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ సెల్ నాయకులు షబ్బీర్ అలీ, కొణిజేటి బిక్షపతి, కృష్ణారావు, చల్ల కిషన్‌రెడ్డి, కొండల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దె ముత్తారం తండాలో కార్డన్‌సర్చ్

### 18 వాహనాలకు ఇ చలాన్లు...
### 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం...ముగ్గురిపై కేసులు



**ప్రజాపక్షం/చిట్యాల:** అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా చిట్యాల మండలం గిద్దెముత్తారం తండాలో పోలీసులు శనివారం కార్డన్ సర్చ్ నిర్వహించారు. సిఐ వై సతీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ పో చంపల్లి సతీష్, రెండవ ఎస్ఐ ఓంపాల్‌తో పాటు 27 మంది సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 18 వాహనాలకు ఈ చలాన్లు విధించారు. అక్రమంగా నిల్వ ఉంచిన 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న బానోతు వీరన్న, అజ్మీరా సునీత, నూనావత్ సమ్మయ్యపై కేసులు నమోదు చేశారు. అనంతరం గ్రామస్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిఐ వై సతీష్ మాట్లాడారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినా డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## బిసి హక్కుల సాధన సమితి జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ వరంగల్:** బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా రెండవ మహాసభలు అక్టోబర్ 16న విజయవంతంగా ముగిశాయి మహాసభలో ఎంపిక చేసిన 65 మందితో జిల్లా కమిటిని ఎన్నిక చేసినట్లు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్ రాములు ప్రకటించారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా చెలుకల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గజవెల్లి అనుప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది కుమారస్వామి, కోశాధికారిగా చిట్యాల సువర్ణ, ఉపాధ్యక్షులుగా బైరి తిరుపతి, రావుల అనిల్ కుమార్, ఆరెల్లి ప్రభాకర్, కడియాల మనోహర్, దేశబోయిన ఉపేందర్, చిన్నల రాజబాబు, బండ్లోజు నరసింహచారి, నల్ల తీగల కుమార్, మునిగాల సత్యనారాయణ, చిట్యాల వెంకటేశ్వర్లు, మచ్చ సోమ నారాయణ, గొల్లపెల్లి రమేష్, ఏనుగు శైలజ, పరికరాల రమేష్, అల్లాడి నర్సయ్య, కింది ప్రభాకర్, బొమ్మర వీరాస్వామి, సల్లూరి నరేందర్, పాము మనోహర్, ఎండి జాఫర్, మచ్చ రమేష్, గొల్లపల్లి సదా, శ్రీను, పుల్లూరి కుమారస్వామి, చిప్ప శ్రీనివాస్, డీలర్ సోమయ్య, చెల్లోజు వెంకన్న, కిష్టాపూర్ సాంబయ్య, కోల్ సంపత్, పస్నూరి శ్రీను, జున్ను మణెమ్మ, సహాయకార్యదర్శులుగా చీకటి ప్రకాష్, బొట్ల శ్రీనివాస్, మచ్చ కుమారస్వామి, పుల్ల ఎల్ల గౌడ్, పేరువారం రవీందర్, మొలుగూరి పున్నమయ్య, తోట నర్సింగం, రాంబాబు, జున్న రాజు, జున్న సాంబయ్య, కుల్లా రాకేష్, పెద్దగోని సంపత్, మల్యాల దేవేందర్, ఆకోజు సాంబయ్య, తంగళ్ళపల్లి విజయలక్ష్మి , ఆరెల్లి కళ్యాణి, సుతారి శ్రీధర్, వీరమల్ల రాములు, గొల్లపల్లి యాదగిరి, పెద్దోజు వీరబ్రహ్మం, బుర్ర రాంమూర్తి, పెద్దూరి నాగరాజు, ఎద్దు రమేష్, బక్కం రాజు, సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ రమేష్, అధికార ప్రతినిధులుగా మెరుగు రంజిత్ గౌడ్, ఆరె రాజు, నలమాస సారయ్య, కార్యవర్గ సభ్యులుగా శాస్త్ర బోయిన యాకయ్య, గోదారి రాములు, గడ్డం నరసింహారావు, కొంరమల్లు పేరాల యాకయ్య, మౌటం కుమారస్వామి, చిన్నాల లక్ష్మి, నారాయణ, సంతోష్ గౌడ్, కడియాల క్రాంతి కుమార్, రజని, ఉదయశ్రీ, శైలజ, చిందం స్వరూప, పుల్లా కల్పన, గజ్జి రాజేశ్వరి, దేశ బోయిన స్వాతి, ఇటుకాలపల్లి విజేత, మొర్రి రాజేందర్, పర్వతగిరి, ప్రేమ్ కుమార్, మోడం రమేష్, మేర్గు రాజు, ఎండి షాపొద్దీన్, ఎండి యాకూబ్ పాషా, నానబోయిన మొగిలి, బా శెట్టి రంజిత్, పెరుమామిళ్ల రమేష్, చలమల్ల శివశంకర్, బాతు వెంకన్న, ఆకుల సోమయ్య, ఎండి అన్వర్, గజ్జల సోమ నర్సయ్య, ఇట్టబోయిన సోమయ్య, మండల యాకయ్య, మామిండ్ల చెన్నమల్లులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పేదలకు ప్రజాప్రభుత్వం అండ

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు వర్ధన్నపేట క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన 34 లక్షల 03 వేల 944 రూపాయల విలువైన చెక్కుల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడు తూ.. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వా రా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్ర భుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమా నికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దేశంలో ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబో యే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో త గిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే పరిస్థితుల్లో రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,వైస్ చైర్మన్ శిబారాణి రాజేందర్, ప ట్టణ అధ్యక్షుడుఈగ దామోదర్,మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, మా జీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, యూత్ కా ంగ్రెస్ అధ్యక్షుడు భాను ప్రసాద్, కౌన్సిలర్లు, పాక్స్ చైర్మన్లు,సర్పంచ్‌లు, ప ట్టణ,మండలాలముఖ్యనాయకులు,కార్యకర్తలు,అధికారులుపాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఆకుతోట అన్వేష్

### ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఆకుతోట అన్వేష్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నియమించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఈసార్, సుమన్‌రెడ్డిలకు అన్వేష్ కృతజ్ఞతలు తెలిపారు.

“ఇండియన్ సినిమాలో యాక్షన్ హీరో అంటే ఇకపై విజయ్ దేవరకొండ గురించే చెప్పుకుంటారని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అన్నారు విజయ్, రశ్మిక జంటగా నటించిన రణబాలి సినిమాను ఆయన వీక్షించారు. ఈ సినిమా చూసిన అనంతరం తన అనుభూతిని సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు.”

రీల్



# 'రియాలిటీ' ఫస్ట్ లుక్ రిలీజ్

'క', 'కెరాంప్' చిత్రాల విజయాల తర్వాత హీరో కిరణ్ అబ్బవరం తాజాగా 'రియాలిటీ' అనే సినిమాతో అలరించనున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు కూడా కిరణ్ అబ్బవరం స్వయంగా చేపట్టడంతో పాటు హీరోగా నటిస్తున్నారు. జాయ్ ఫిలమ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్ నటిస్తున్న దేవికా భట్‌ను 'ఆలోచన'గా పరిచయం చేస్తూ మేకర్స్ బ్యూటీఫుల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో దేవికా భట్ అందంగా, సహజమైన చిరునవ్వు తో ఆకట్టుకుంటున్నారు. హీరోతో ఆమె పంచుకుంటున్న ఆత్మీయమైన క్షణాలు, ఇద్దరి మధ్య కనిపిస్తున్న అనుబంధం పోస్టర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. విశ్వాస్ డేనియల్ డీవోపీ, సుధీర్ మాచర్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా, సంతోష్ నాయుడు ఎడిటర్‌గా, రాజేష్ కామర్సు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.'రియాలిటీ' క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది.

# 'ఐ హేట్ మ్యారేజ్' టీజర్ విడుదల

సుగి విజయ్, జుప్పీ భద్ర (తొలి పరిచయం) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఐ హేట్ మ్యారేజ్' ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో పరమేశ్ రేణుకుంట్ల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన 'అప్పుడే పెళ్లా' అనే లిరికల్ వీడియోకు అనూహ్యమైన స్పందన వచ్చింది. సోషల్ మీడియాలో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. కాగా తాజాగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి జెంజి తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నం ఈ చిత్రం.జీవితంలో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఈ చిత్రంలో కనిపించనుంది. ప్రతి యువత ఈ సినిమాలో క్యారెక్టర్స్‌తో కనెక్ట్ అవుతారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే ఫ్రెష్ కంటెంట్ మా చిత్రంలో వుంది' అన్నారు. హారిక రాజేందర్, సాహితి కృష్ణ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్, రవివర్మ అడ్డూరి,ప్రభావతి, ఆశ్రిత వేముగంటి, లోహిత్ కుమార్,బేబి తమోఘ్న, రాధ రాయసం, లక్ష్మి , జాకీర్, విజయ్ కుమార్, దాసరి పద్మ రేఖ, శ్రీదేవి ఆర్రోజు, మెయిల్ రమేష్, అరుణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ నటి ఇందు, తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.



# 'జైలర్ 2'తో డిస్ట్రిబ్యూటర్లకు కమీషన్ వస్తుంది

నిర్మాత సూర్యదేవర నాగవంశీ-పంపిణీదారు శశి



సూపర్ స్టార్ రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో రూపొందిన 'జైలర్' చిత్రం 2023లో విడుదలై ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'జైలర్ 2' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ఇప్పుడు థియేటర్లలో దూసుకుపోతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంపిణీ హక్కులను సొంతం చేసుకున్న నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ , ఈ చిత్రాన్ని నైజాంలో విడుదల చేసిన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మైత్రి శశి కలసి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'మేము నిర్మించిన సినిమా అయినా, పంపిణీ చేసిన సినిమా అయినా డిస్ట్రిబ్యూటర్లకు కమీషన్ వస్తే చాలా సంతోషంగా ఉంటుంది. రజనీకాంత్‌ని, నెల్సన్ ని, అనిరుధ్ ని నమ్మి రిస్క్ చేశాము. దానికి ప్రతిఫలం దక్కుతుండటం చాలా సంతోషంగా ఉంది.'జైలర్ 2' రాబోయే రోజుల్లో మరిన్ని భారీ వసూళ్లు సాధించాలని కోరుకుంటున్నాను. అన్నారు.మైత్రి శశి మాట్లాడుతూ 'జైలర్ 2 భారీ వసూళ్లు సాధిస్తుందని ఆశిస్తున్నాము. ప్రతి ఒక్కరూ సినిమా చూసి చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. అనిరుధ్ సంగీతం గొప్పగా ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా నైజాం రైట్స్‌ను మా మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌కి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# 'ఇడుప్రకాయితం'తో బ్రేక్ వస్తుంది

'ప్రజాపక్షం' ఇంటర్వ్యూలో
సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి



తెలుగు సినిమా రంగంలో దివంగత చక్రి తరువాత ఆ స్థాయికి వచ్చిన తెలంగాణ సంగీత దర్శకడు ఎవరు లేరనే చెప్పాలి. ఇప్పుడిప్పుడే కొంతమంది ఎదుగుతున్నారు. భీమ్స్ తరువాత తెలంగాణ నుంచి సంగీత దర్శకుడిగా ఎదుగుతున్న మరో మ్యూజిక్ ఆణిముత్యం సురేష్ బొబ్బిలి. చక్రి శిష్యుడిగా సురేష్ బొబ్బిలి సినిమా రంగంలో ఎదుగుతున్నాడు. అయితే ఒక మంచి సక్సెస్ ప్రతి కళాకారుడి జీవితాన్ని మార్చేస్తుంది అంటారు. అలాంటి సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న సంగీత దర్శకుల్లో బొబ్బిలి సురేష్ ఒకరు. రానా నటించిన 'విరాటపర్వం' చిత్రానికి సంగీతం అందించి మంచి పేరు తెచ్చుకున్న సురేష్ బొబ్బిలి తాజాగా స్వరపరచిన 'ఇడుపుకాయితం' సినిమా నుంచి శ్రీలత అనే పాట బాగా వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా సురేష్ బొబ్బిలితో 'ప్రజాపక్షం' ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది.

**ప్రశ్న: సురేష్ ...మీ నేపథ్యం చెప్పండి ?**

సురేష్: అన్న....నాది మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, గౌరారం గ్రామం. శంభయ్య, కాంతమ్మ దంపతుల నా తల్లిదండ్రులు. జూన్ 12న నేను పుట్టిన. మా నాన్న స్టేజి ఆర్టిస్టు, అమ్మ పాటలు బాగా పాడేది. అలా నాకు పాటతో చిన్నప్పటి నుంచే అనుబంధం ఏర్పడింది. నేను మ్యూజిక్ డైరెక్టర్ చక్రి ట్రూప్‌లో ఉండేవాడిని. పాటలతో నా ప్రయాణం అలా మొదలైంది. వరంగల్ మ్యూజిక్ కాలేజ్‌లో సంగీతం నేర్చుకున్నా. సౌండ్ ఇంజినీర్‌గా మారాను. ఆ అనుభవంతో మ్యూజిక్ కంపోజర్‌గా ఎదిగాను.

**ప్రశ్న : సంగీతంపై ఇంట్రెస్ట్ ఎలా పుట్టింది ?**

సురేష్ : చిన్నప్పటి నుంచే నేను పాటలు పాడుతా. కొన్ని సినిమాలకు కూడా పడిన. తెలంగాణ జానపదాలు అంటే చాలా ఇష్టం. సినిమారంగంలో రావాలని కొన్ని రోజులు ఒక రికార్డింగ్ స్టూడియోలో బాయ్ గా పని చేసిన. అక్కడ అన్ని నేర్చుకున్న. సంగీత దర్శకుడిగా బతుకమ్మ పాటలు చేసిన. మీ అందరికి తెలుసు నేను స్వరపరిచిన 'పచ్చ పచ్చని పల్లె' పాటకు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి స్వరపరిచిన 'జనని' పాటకు ప్రశంసలు అందుకున్నాను.

**ప్రశ్న : సంగీత దర్శకుడిగా తొలి ప్రయాణం ఎలా జరిగింది. ?**

సురేష్ : తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు 2017లో వచ్చిన 'మా అబ్బాయి' అనే చిత్రం ద్వారా చిత్రసీమలోకి అడుగు పెట్టాను. ఆ తరువాత వేణు ఊడుగుల దర్శకత్వంలో, సాయి పల్లవి, రానా దగ్గుపాటి నటిస్తూ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫిలిమ్స్, సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించిన 'విరాటపర్వం' నాకు మంచి పేరు తెచ్చి పెట్టింది. వేణు అడుగుల నాకు అన్న లాంటోడు. అందుకే ఆయన సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఈ సినిమా మ్యూజిక్ విని రానా, సురేష్ బాబు కూడా మెచ్చుకున్నారు.

**ప్రశ్న: సురేష్ శ్రీలత పాటు ఎలా పుట్టింది? వస్తున్న రెస్పాన్స్ ఎలా ఉంది?**

సురేష్: శ్రీలత..' పాట మా ఫ్యామిలీ మెంబర్స్‌కు బాగా నచ్చింది. వాళ్లు ఫోన్స్ చేసి పాట బాగుందని చెబుతున్నారు. ఇండస్ట్రీ నుంచి కూడా మా సాంగ్‌కు రెస్పాన్స్ బాగుంది. పాట కంపోజిషన్, సౌండింగ్, లిరిక్స్ , ఇద్దరు సింగర్స్ పాడిన విధానం తమను ఆకట్టుకుందని చెబుతున్నారు. ఈ పాటలో నేను నటించాను. ఈ ఆలోచన బన్నీ వాస్ ది. మీరు ఇన్ని సాంగ్స్ కు మ్యూజిక్ చేశారు. మీరు ఎవరో ప్రేక్షకులకు తెలియాలి కదా అని ఈ సాంగ్ లో నేను కూడా నటించేలా చేశారు. నేను ప్రజలకు తెలియాలి అనే ఆలోచన నాలో కూడా ఉండేది. అందుకే ఒక ప్రైవేట్ సాంగ్ నేనే పర్ ఫార్మ్ చేస్తూ చేయాలని కూడా అనుకున్నాను. పాటలో నటించడం కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ పాటలో నటించడాన్ని ఎంజాయ్ చేశాను. ఈ పాట కోసం డిస్కషన్స్ జరుగుతున్నప్పుడే సినిమాలోని కథలో భాగమవుతూ, ప్రమోషన్ కు కూడా ఉపయోగపడేలా ఉండాలని అనుకున్నాం. పాటలో క్యాచీ లిరిక్స్ కూడా కుదిరాయి. ప్రజలు ఈ పాటను ఓన్ చేసుకునేలా ఉండాలని డిజైన్ చేసి ముందే రిలీజ్ చేశాం. ట్యూన్ పాడుతుంటే లిరిక్ రాశాడు గీత రచయిత అలరాజు. ఈ పాటకు ట్యూన్, లిరిక్స్ ఒకే రోజులో ఫైనల్ అయ్యాయి. పాట అందరికీ రీచ్ అవ్వాలనే కంప్లీట్‌గా తెలంగాణ ఫోక్ స్టైల్‌లో కంపోజ్ చేయలేదు. చరణం మెలొడియస్ గా ఉండేలా ట్యూన్ డిజైన్ చేశాను.

**ప్రశ్న: మ్యూజిక్‌కు స్కోప్ ఉన్న చిత్రమా ఇది?**

సురేష్: అవును .. ఈ చిత్రంలో ఆరు పాటలతో పాటు కొన్ని బిట్ సాంగ్స్ ఉంటాయి. ఆల్బమ్ మొత్తం బాగా వచ్చింది. నాకు పర్సనల్ గా పాటలన్నీ సంతృప్తినిచ్చాయి. ప్రతి సినిమాకు సంతోషిస్తాం కానీ అందులో సందర్భానికి వచ్చే పాటలు కొన్నే ఉంటాయి. ఈ చిత్రంలో ప్రతి పాట సందర్భానికి తగినట్లు ఉంటుంది. నెకట్స్ రిలీజ్ చేయబోయే సాంగ్ కూడా అదిరిపోతుంది. మ్యూజిక్ కు ఎక్కువ స్కోప్ ఉన్న చిత్రమిది. పెళ్లి ఎపిసోడ్ పాట, కొత్త జంట విలేజ్ కు వెళ్లివచ్చేప్పుడు పాట..ఇలా కథలోని సందర్భాలకు మంచి సాంగ్స్ కుదిరాయి. ఇది పూర్తిగా తెలంగాణ నేపథ్య సినిమానే అయితే మ్యూజికల్ గా అందరికీ రీచ్ అయ్యేలా పాటల్లో కమర్షియల్ టచ్ ఇచ్చాం.

**ప్రశ్న: ఈ పాట ఎవరు రాశారు ?**

సురేష్ : లిరిక్ రైటర్ అలరాజు అన్న డైరెక్టర్ వంశీరెడ్డి అన్నకు ఫ్రెండ నాకు కూడా అలరాజు అన్న తెలుసు. ఆయన సాహిత్యం ఎలా ఉంటుందో ఐడియా ఉంది. ఈ పాటలో తెలంగాణ వారికి వాడుకలో ఉన్న, సుపరిచితమైన కొన్ని పదాలతో పాట రాశాడు. అవి పాటకు అందాన్ని తీసుకురావడమే కాదు త్వరగా అందరికీ రీచ్ అయ్యేలా చేశాయి. ఫ్యామిలీ మెంబర్స్ కూడా పాటకు కనెక్ట్ అయ్యారు. పాట బాగుందని కాల్ చేసిన చెబుతున్నారు. మోహన భోగరాజు, శంకర్ బాబు పాడారు.

**ప్రశ్న: సినిమా రంగంలో తెలంగాణ వారి ప్రాధాన్యత పెరుగుతున్నట్టు ఉంది?**

సురేష్: మన సినిమాల్లో తెలంగాణ బాణీ పెరగడం చూస్తుంటే సంతోషంగా ఉంది. నేను గతంలో కొన్ని ఛానెల్స్ కోసం తెలంగాణ నేపథ్య సాంగ్స్ కంపోజ్ చేశాను. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాటలు రూపొందించాను. తెలుగు సినిమాలో తెలంగాణ పాటలతో పాటు తెలంగాణ కళాకారులకు సాంకేతిక నిపుణులకు ప్రాధాన్యత పెరిగింది.

**ప్రశ్న: ప్రస్తుతం మీరు చేస్తున్న సినిమాలు ఏంటి?**

సురేష్: క్రేజీ కల్యాణం( ఇటీవల రిలీజయింది), దేత్తడి, తెల్లకాగితం, షణార్థి వంటి చిత్రాలను మ్యూజిక్ చేస్తున్నా. వీటితో మరికొన్ని సినిమాలకు సంప్రదింపులు జరుగుతున్నాయి.

క్రీడ

# ముంబై ఇండియన్స్.. హెడ్ కోచ్ రాజీనామా!

ఐపిఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో కీలక మార్పు చోటు చేసుకుంది. సుదీర్ఘ కాలం జట్టుకు సేవలందించిన హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే తన పదవికి రాజీనామా చేశాడు. ఈ విషయాన్ని ముంబై ఫ్రాంచైజీ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి మహేళ జయవర్ధనే తప్పుకున్నాడని పేర్కొంది.

ఐపిఎల్ 2017 నుంచి 2022 వరకు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించిన మహేళ జయవర్ధనే.. తర్వాతి రెండేళ్లు ముంబై గ్లోబల్ హెడ్‌గా సేవలందించాడు. తిరిగి ఐపిఎల్ 2025 సీజన్‌లో ముంబై హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన.. ఐపిఎల్ 2027 మినీ వేలానికి ముందు ఆకస్మాత్తుగా తప్పుకున్నాడు. ఐపిఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఆశించిన ఫలితాలను సాధించకపోవడంతో మేనేజ్‌మెంటే అతన్ని తప్పించినట్లు తెలుస్తోంది.

**జీవితానికి సరిపోయే జ్ఞాపకాలు..**

ముంబై హెడ్ కోచ్‌గా పనిచేసిన రోజులు జీవితాంతం గుర్తుకు ఉంటాయని ఈ సందర్భంగా మహేళ జయవర్ధనే తెలిపాడు. '10 ఏళ్లకు పైగా ముంబై ఇండియన్స్‌లో సాగిన ప్రయాణం నా జీవితంలో చాలా ప్రత్యేకమైనది. ప్లేయర్లు, కోచింగ్ టీమ్, అండగా నిలిచి ముంబై కుటుంబం, ముఖ్యంగా అభిమానుల ప్రేమాభిమానాలు.. ఈ అనుభవాన్ని జీవితాంతం గుర్తుండిపోయేలా చేశాయి. మేమంతా కలిసి ఎన్నో మధురమైన క్షణాలను పంచుకున్నాం. అనేక సవాళ్లను ఎదుర్కొని గర్వపడే స్థాయికి జట్టును చేర్చాం. ఇన్నేళ్లుగా నాపై ఎంతో నమ్మకం ఉంచి, మద్దతు తెలిపిన టీమ్



ఓనర్ నీతా అంబానీ, ఆకాష్ అంబానీలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మేం సాధించిన విజయాల పట్ల ఎంతో గర్వంగా ఉంది. ఈ ఫ్రాంచైజీకి నా గుండెల్లో ప్రత్యేకమైన స్థానం ఉందని చెబుతూ.. వీడ్కోలు తీసుకుంటున్నాను. రాబోయే రోజుల్లో ఈ జట్టు మరిన్నీ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.'అని మహేళ జయవర్ధనే పేర్కొన్నాడు.

**మూడు టైటిళ్లు అందించిన జయవర్ధనే**

ఐపిఎల్ 2025 సీజన్‌కు ముందు మార్క్ బౌచర్ స్థానంలో జయవర్ధనే హెడ్ కోచ్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టాడు. 2022–2024 మధ్య ముంబై గ్లోబల్ హెడ్‌గా ఎంఐ ఎమిరేట్స్, ఎంఐ న్యూయార్క్, ఎంఐ కేప్‌టౌన్ జట్లను పర్యవేక్షించాడు. జయవర్ధనే హయాంలో ముంబై ఇండియన్స్ మూడు టైటిళ్లు గెలిచింది. కానీ రెండోసారి మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ఐపిఎల్ 2025లో క్వాలిఫయర్2 చేరిన ముంబై.. ఐపిఎల్ 2026 సీజన్‌లో 9వ స్థానంలో నిలిచింది.

మహేళ జయవర్ధనే సేవలను ముంబై ఫ్రాంచైజీ ఓనర్ నీతా అంబానీ ప్రత్యేకంగా కొనియాడారు. ముంబై కుటుంబంలో ఆయన ఎప్పటికీ భాగమేనని స్పష్టం చేశారు. మహేళతో కలిసి చేసిన ప్రయాణాన్ని మరిచిపోమని, ఆయన భవిష్యత్తు మరింత బాగుండాలని ఆకాంక్షించారు. జయవర్ధనే రాజీనామాతో ముంబైకి కొత్త కోచ్‌ను నియమించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిటెన్షన్ ప్రక్రియకు నవంబర్ 15నే గడువు కాగా.. ఆలోపు కొత్త కోచ్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ముంబై ఇండియన్స్ చివరిసారిగా ఐపిఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచింది.

# ఆమె వల్లే ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచాం

స్మృతి మంధాన

దీప్తి శర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ స్మృతి మంధాన తెలిపింది. అరంగేట్ర ప్లేయర్ నికీ ప్రసాద్ కూడా అద్భుతంగా ఆడిందని కొనియాడింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 4 వికెట్ల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

ఈ గెలుపుతో స్మృతి మంధాన తన కెప్టెన్సీ ప్రయాణాన్ని ఘనంగా మొదలుపెట్టింది. ఇటీవలే టీమిండియా పూర్తి స్థాయి కెప్టెన్‌గా మంధాన ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన స్మృతి మంధాన కెప్టెన్‌గా డ్రెస్సింగ్ రూమ్‌లో తాను చెప్పిన రెండు ముఖ్యమైన విషయాలు ఏంటని చెప్పేందుకు నిరాకరించింది. నందిని శర్మ అద్భుతంగా బౌలింగ్ చేసిందని కొనియాడింది.



**ప్రణాళికలకు తగ్గట్లు ఆడలేదు..**

'మా ప్రణాళికలకు తగ్గట్లు ఆడలేదు. కానీ విజయం సాధించాం. ఈ రోజు మా ప్లేయర్లలో కొంత మంది ప్రదర్శన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. నందిని శర్మ అద్భుతంగా బౌలింగ్ చేసింది. తన తొలి మ్యాచ్‌లోనే నికీ ప్రసాద్ అదరగొట్టింది. దీప్తి శర్మ తనకు అలవాటైన రీతిలోనే ఆడింది. ఆమె నిజంగా ఓ దిగ్గజం. ఈ మ్యాచ్ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. కానీ ఒక జట్టుగా మేం సరిదిద్దుకోవాల్సిన లోపాలు, నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి. కెప్టెన్‌గా డ్రెస్సింగ్ రూమ్‌లో నేను చెప్పాల్సిన విషయాలు చెప్పాను. వాటిపై పనిచేయడం మొదలు పెట్టాక త్వరలోనే మీకు ఫలితాలు కనిపిస్తాయి. ఆ విషయాలు ఏంటని ఇప్పుడు చెప్పలేను. కానీ వాటిపై మేం బాగా చర్చించాం. ఈ మ్యాచ్‌లో మా సానుకూల అంశాలు ఏంటంటే.. మైదానంలో ఫీల్డింగ్ ఇంటెన్సిటీ చాలా బాగుంది. ముఖ్యంగా వికెట్ల కోసం మా ఫీల్డర్లు డైవ్స్ కూడా చేశారు.

**జింబాబ్వే బాగా ఆడింది..**

ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా వారి బ్యాటర్లు చక్కని షాట్స్ ఆడారు. ఎప్పుడూ ఆడని కొత్త టీమ్‌తో మ్యాచ్ అంటే కాస్త కష్టంగానే ఉంటుంది. ఎందుకంటే వాళ్లు ఎలా ఆడతారో అంచనా వేయలేం. కానీ మ్యాచ్ చివర్లో మా బౌలర్లు పుంజుకొని పిచ్‌కు తగ్గట్లు బౌలింగ్ చేయడం కలిసొచ్చింది. మ్యాచ్‌కి ముందే మేం వాళ్ల గురించి ప్రణాళికలు రచించాం. కానీ వీడియోల్లో, మైదానంలోని వారి ఆట చాలా తేడాగా ఉంది. దీప్తి శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. బౌలర్లను ఏ మాత్రం సెటిల్ అవ్వనివ్వలేదు. చాలా ధైర్యంగా బ్యాటింగ్ చేసింది. ఆమె బ్యాటింగ్ చూసాక నా ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అయ్యింది.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది.

# షమీకి ప్రాధాన్యతనివ్వడం లేదు

మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి సెలెక్టర్లు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విషయం మరోసారి స్పష్టమైందని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. అయితే అతనికి ఇంకా టీమిండియా డోర్లు మూసుకుపోలేదని చెప్పాడు. న్యూజిలాండ పర్యటనకు ఎంపిక చేసిన భారత టెస్ట్, వన్డే జట్లలో మహమ్మద్ షమీకి అవకాశం దక్కలేదు. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చివరిసారిగా ఆడిన షమీ మళ్లీ భారత జట్టు తరఫున బరిలోకి దిగలేదు. గాయం నుంచి కోలుకొని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా సెలెక్టర్లు పట్టించుకోవడం లేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడిన అశ్విన్.. అవకాశం కోసం షమీ వేచి చూడాల్సిందేనని అభిప్రాయపడ్డాడు. 'మహమ్మద్ షమీ ఫిట్‌గా ఉండి రాణించినంత కాలం అతనికి డోర్లు తెరిచే ఉంటాయని నేను భావిస్తున్నా. అయితే న్యూజిలాండ్ పర్యటనకు ఎంపికైన ఆటగాళ్లు కూడా బాగా రాణించారు. ప్రసిధ్ కృష్ణ, ఆకాష్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. కాబట్టి న్యూజిలాండ పర్యటనకు ఎంపికైన వారంతా అర్హులే. మహమ్మద్ షమీ తన అవకాశం కోసం వేచి చూడాలి. అతనికి ఇంకా డోర్లు తెరిచే ఉంటాయని నేను భావిస్తున్నా. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం మహమ్మద్ షమీకి సెలెక్టర్లు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విషయం తెలుస్తోంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌గా చామిందా వాస్



**న్యూఢిల్లీ:** శ్రీలంక మాజీ బౌలర్ చామిందా వాస్ మళ్లీ రంగంలోకి దిగుతున్నారు. ఈ సారి బౌలింగ్ కోచ్ రూపం దరించనున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. రాబోయే ఐపిఎల్ సీజన్ కోసం డిసి జట్టు పూర్తిగా ప్రిపేరవుతోంది. శ్రీలంక జాతీయ జట్టులో అత్యుత్తమ కెరీర్ కలిగిన బౌలర్‌గా వాస్‌కు పేరున్నది. 111 టెస్టుల్లో 355, వన్డేల్లో 400 వికెట్లు తీశాడతను. గత రెండు సీజన్‌ల నుంచి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మునాఫ్ పటేల్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. అయితే మునాఫ్ స్థానంలో వాస్ రానున్నాడు. వరల్డ్ కప్ విన్నర్, శ్రీలంక బెస్ట్ బౌలర్.. వెల్కమ్ టు టైగర్ టెరిటరీ అని డిసి తన ఎక్స్‌లో పోస్టు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రధాన కోచ్‌గా సౌరవ్ గంగూలీ, బ్యాటింగ్, అసిస్టెంట్ కోచ్‌గా యువరాజ్ సింగ్ కూడా బాధ్యతలు నిర్వర్తించనున్న విషయం తెలిసిందే. డీసీ జట్టు ఇప్పటి వరకు ఐపిఎల్ టైటిల్ గెలవలేదు, 2020 సీజన్‌లో మాత్రం ఆ జట్టు ఫైన్ చేరింది. జిఎంఆర్ గ్రూపు, జెఎస్‌డబ్ల్యూ గ్రూపు ఆ జట్టు ఓనర్లుగా ఉన్నారు.

# భారత్-వెస్టిండీస్ ఆఖరి టీ20 రద్దు



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్–వెస్టిండీస్ ఆఖరి టీ20 వర్షం కారణంగా రద్దయ్యింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం జరగాల్సిన ఈ మ్యాచ్ 7.4 ఓవర్ల ఆటతోనే తుడిచిపెట్టుకుపోయింది. వర్షం కాస్త గ్యాప్ ఇవ్వడంతో అంపైర్లు ఈ మ్యాచ్‌ను 9 ఓవర్లకు కుదించారు. కానీ వర్షం మరోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ వర్షం అంతరాయం కలిగించే సమయానికి 7.4 ఓవర్లలో 5 వికెట్లకు 118 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్(10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. శ్రేయస్ అయ్యర్(14 బంతుల్లో 2 ఫోర్లతో 22), నమన్ ధీర్(6 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 24 నాటౌట్) దూకుడుగా ఆడారు. వెస్టిండీస్ బౌలర్లలో కీమో పాల్, షమార్ స్ప్రింగర్ రెండేసి వికెట్లు తీయగా.. షమార్ జోసెఫ్ ఒక వికెట్ పడగొట్టాడు.

**ఇషాన్ కిషన్ ఊచకోత..**

భారత్ ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మ భారీ సిక్సర్‌తో మొదలుపెట్టాడు. కానీ అదే జోరులో అతను క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ వరుసగా 6, 2, 4, 6, 4, 1 బాది ఒకే ఓవర్‌లో 24 పరుగులు పిండుకున్నాడు. అనంతరం మరో బౌండరీ బాదిన ఇషాన్ కిషన్ అదే జోరులో షమార్ జోసెఫ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ ఔటైనా సంజూ శాంసన్ 4, 6 బాదడంతో భారత్ 3 ఓవర్లలోనే 2 వికెట్లకు 56 పరుగులు చేసింది.

సంజూ ఔటవ్వగా.. శ్రేయస్ అయ్యర్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. వరుసగా రెండు బౌండరీలు బాదిన అతను కీమో పాల్ బౌలింగ్‌లో క్యాచ్ ఔటయ్యాడు. ఆ తర్వాత నమన్ ధీర్ తన బ్యాట్‌ను ఝులిపించాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తిలక్ వర్మ(7) ఔటవ్వగానే.. వర్షం అంతరాయం కలిగించింది. వర్షం తగ్గే సూచనలు కనిపించకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు. సిరీస్ డిసైడర్ అయిన ఈ మ్యాచ్ రద్దవ్వడంతో ఐదు టీ20ల సిరీస్‌ను ఇరు జట్లు పంచుకున్నాయి. మ్యాచ్ రద్దవ్వడం వెస్టిండీస్‌కు కలిసొచ్చింది. 9 ఓవర్ల మ్యాచ్ పూర్తిగా జరిగి ఉంటే భారత్ గెలిచేది.